01-09Pg1exHMNWJQE.qxdo/*p:01-09Pg1exHMNWJQE.qxd 1/1/02 8:51 AM Page 1

ఆదివారం
గత వారం ప్రజలు మెచ్చిన

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem


1-9-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 211 పేజీలు: 12 వెల: 6.50

**భారత్ క్వాడ్ సదస్సుకు ట్రంప్ డుమ్మా!**

**భారత్‌పై ఆంక్షలు విధించండి: అమెరికా**

5

# ఇక 'గ్రీన్ హైడ్రోజన్' విప్లవం




## 2030 నాటికి ఎపిని గ్రీన్‌హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తాం

కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గేలా ప్రణాళిక

విశాఖ, కృష్ణపట్నం, కాకినాడ, తిరుపతిలో రూ. 2.50 లక్షల కోట్ల ప్రాజెక్టులు

రాష్ట్రంలో 160 గిగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో గ్రీన్ హైడ్రోజన్ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శిగా నిలుస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రత్యామ్నయం ఇంధన రంగంలో ఏపీ ముందుకు దూసుకుని వెళ్ళడంతో పాటుగా అద్భుత ఫలితాలను సాధిస్తుందని తెలిపారు.సీఎం చంద్రబాబు తెలిపిన వివరాలను అనుసరించి తీర ప్రాంతంలో డీసాలినేషన్ టెక్నాలజీతో సముద్ర జలాన్ని తాగునీటిగా మార్చితే పెద్దఎత్తున హైడ్రోజన్ ఉత్పత్తి చేయవచ్చు. సమీపంలోని పోర్టుల ద్వారా దాన్ని విదేశాలకు ఎగుమతి చేయవచ్చు. రాష్ట్రంలోని పోర్టులు, తీర ప్రాంతం, నీటి వనరులు, పునరుత్పాదక శక్తి ఇలా ఎన్నో అవకాశాలు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా నిలబెట్టనున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారన్నారు. ఇప్పటికే పునాది పడిన ఈ ప్రాజెక్టులు విజయవంతమైతే, ఆంధ్రప్రదేశ్ జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్లో ముందంజలో ఉండటమే కాకుండా, అంతర్జాతీయ ఎగుమతి కేంద్రంగా కూడా ఎదుగుతుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు కార్యాలయం నుంచి ఒక సమాచార పత్రం విడుదలయింది.ముఖ్యంగా ఉక్కు, సిమెంట్, విద్యుత్ రంగాలకు ఇది శాశ్వత ప్రత్యామ్నాయం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ ప్రయాణం కేవలం ఎనర్జీరంగాన్ని మాత్రమే కాకుండా రాష్ట్రఆర్థిక భవిష్యత్తును మలుపుతిప్పేశక్తిగా మారబోతోంది హైడ్రోజన్ ఉత్పత్తి సులభమే అయినా,ఎలెక్ట్రోలైజర్ల ఖర్చు ఎక్కువ. వీటిలో ప్లాటినం, టైటానియం వంటి అరుదైన లోహాలు ఉపయోగించడం వల్ల కిలోకు రూ.400 వరకూ అవుతోంది. ప్రభుత్వాలు దీన్ని రూ.150-200కి తగ్గించాలన్న లక్ష్యంతో పెద్దఎత్తున పెట్టుబడులను >>2

# పోటీదారులం కాదు భాగస్వాములం


తియాంజిన్‌లో జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ

ద్వైపాక్షిక భేటీ తర్వాత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

తియాంజిన్‌లో ఉభయనేతల శిఖరాగ్ర భేటీ

**సరిహద్దుల్లో శాంతియుత వాతావరణంపై సంతృప్తి**

**బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్‌ను ఆహ్వానించిన ప్రధాని మోడీ**

**బీజింగ్, ఆగస్టు 31:** భారత్, చైనాలు పరస్పరం పోటీదారులు కావని, అభివృద్ధిలో భాగస్వాములని ప్రధానిమోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు పునరుద్ఘాటించారు.నేతలు పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాదాలుగా మారకూడదని వారు బలమైన ఏకాభిప్రాయానికి వచ్చారు. గత ఏడాది (2024) రష్యాలోని కజన్‌లో జరిగిన సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలలో సాధించిన పురోగతిని మోదీ, జిన్‌పింగ్ >>2

# తాడిపత్రిలో రణరంగం


ఆదివారం తాడిపత్రిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ దృశ్యం

**వినాయక నిమజ్జనంలో టిడిపి వర్గాల మధ్య ఘర్షణ**

**పరస్పరం దాడులు, పోలీసు జోక్యంతో సద్దుమణిగిన రగడ**


అల్లరిమూకలను చెదరగొడుతున్న పోలీసులు

**తాడిపత్రి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల అనుచరుల పరస్పర దాడులతో తాడిపత్రిలో వినాయక నిమజ్జనం ఆదివారం వివాదాస్పదంగా మారింది.అరుపులు కేకలు, కర్రలు, రాళ్లతో ఒక్కసారిగా తాడిపత్రి పట్టణంలోని ప్రధాన రహదారి రణరంగాన్ని తలపించింది. తెదేపా నాయకులు జేసీ ప్రభాకర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్‌ల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా నిమజ్జనం సందర్భంగా అగ్గిరాజుకుంది. నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయిలో ఇద్దరు నాయకుల మధ్య రేకెత్తిన మాటల యుద్ధం కాస్తా రాళ్ల దాడిగా మారింది. తాడిపత్రి పట్టణ వ్యాప్తంగా ఆదివారం నిర్వహించ తలపెట్టిన వినాయక నిమజ్జనం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాలనేది జేసీ ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలోని నిర్వాహకుల ఆలోచన. ఆ ఆలోచన ప్రకారమే అన్ని విగ్రహాలు శోభాయాత్రలో పాల్గొంటూ ముందుకు సాగాయి. సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాకర్ల రంగనాథ్ ఆధ్వర్యంలో వస్తున్న వినాయక విగ్రహ తరలింపు వాహనానికి ఎదురెళ్లిన జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్ని వాహనాలతో పాటు రావాల్సిందని, త్వరగా కదలాలని రంగనాథ్‌కు సూచించడం, అది చెప్పడానికి మీరెవరంటూ రంగనాథ్ వాదించడంతో మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. జై జేసీ అంటే...జై కాకర్ల అంటూ ఇరు వర్గాల అనుచరులు చేసిన అరుపులు, కేకలతో ఒక్కసారిగా పరిస్థితి చేయిదాటి పోయింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇద్దరు నాయకులకు సర్దిచెప్పడంతో తాత్కాలికంగా గొడవ సద్దుమణిగింది. కాకర్ల రంగనాథ్ వాహనం రామచంద్ర లాడ్జి వద్దకు రాగానే ఎదురుగా జేసీ అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మరోసారి ఘర్షణకు దిగారు. జేసీ వర్గీయులు రాళ్లదాడికి దిగడంతో మరోసారి పోలీసులు రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. రామచంద్ర లాడ్జి వద్ద పరిస్థితి రణరంగాన్ని తలపించడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పి, ఇరువర్గాల అనుచరులను చెదరగొట్టి ఘర్షణ వాతావారణాన్ని అదుపులోకి తీసుకొని వచ్చారు. కాకర్ల రంగనాథ్ వాహనాలు దెబ్బతినడం, పోలీసులే >>2



# 18 నుంచి అసెంబ్లీ

**14, 15న తిరుపతిలో మహిళా పార్లమెంటేరియన్ల సమావేశం**

**విజయవాడ, ఆగస్టు31, ప్రభాతవార్త ప్రతినిధి:** వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబరు 18 నుంచి ప్రారంభం కానున్నాయని ఏపీ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆ మేరకు స్పీకరు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలయింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై అసెంబ్లీ సమావేశాల్లో విశేష చర్చ జరిగే అవకాశముంది. రాష్ట్రంలోని ముఖ్యమైన అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా అసెంబ్లీలో ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రత్యేకంగా చర్చించే యోచన >>2

# సమృద్ధిగా జలవిద్యుత్

**ఈ నెలలో గరిష్ట ఉత్పత్తికి అవకాశం**


**నేటి నుండి ఇపిఎంఎస్ పైలట్ ప్రాజెక్టు**

**విద్యుత్ సరఫరా మెరుగుదలకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు: సిఎస్ విజయానంద్**



**విజయవాడ, ఆగస్టు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సెప్టెంబర్ నెలలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం కారణంగా లభిస్తున్న జల విద్యుత్ ఉత్పత్తిని గరిష్టంగా వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విద్యుత్ సంస్థలకు ఆదేశించారు. ఆదివారం సీఎస్ క్యాంప్ కార్యాలయం నుండి ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, ఏపిట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చెకూరి, ఏపిట్రాన్స్‌కో డైరెక్టర్లు ఎ.కె.వి. భాస్కర్, జె.వి. రావు, ఎన్.వి. రమణమూర్తి, ఏపీజెన్‌కో డైరెక్టర్లు ఎం. సుజయ్ కుమార్, పి.అశోక్ కుమార్ రెడ్డి, సిఈ రాజేంద్ర ప్రసాద్ తదితరులతో సిఎస్ వర్చువల్‌గా సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతానికి రోజుకు సుమారు 22 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి అవుతున్న జలవిద్యుత్ ఉత్పత్తిని పూర్తి స్థాయిలో వినియోగిస్తే రోజువారీగా 26 మిలియన్ యూనిట్లు వరకు చేరుకోవచ్చున్నారు.దీని వలన మార్కెట్ కొనుగోళ్లపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు, నాణ్యమైన విద్యుత్ అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.
వ్యవసాయం, పరిశ్రమ, గృహాలకు రాబోయే పండుగల సీజన్ లో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గిస్తూ జలవిద్యుత్ ఉత్పత్తిని గరిష్టంగా పెంచాలన్నారు. బ్యాంకింగ్ ద్వారా నిల్వ ఉంచిన విద్యుత్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంకోసం విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా ను మరింత సమర్ధవంతంగా పర్యవేక్షించడంతో పాటు వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా అందించేందుకు వ్యవసాయ, సాగునీటి విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ రంగంలో సామర్థం పెంచాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్‌స్టేషన్లు ఎల్లప్పుడూ సజావుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు మరమత్తులు, అవసరమైన పరికరాలను ఏర్పాటుచేసుకోవాలని ఆయన సూచించారు.
ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈపీఎంఎస్) యాప్ అనే దేశీయంగా అభివృద్ధి చేయబడిన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా శ్రీకారం చుడుతున్నామన్నారు.తద్వారా తక్కువ ధరలతో విద్యుత్ కొనుగోళ్ల వ్యయాన్ని తగ్గించవచ్చని, విజయవంతమైతే ఈ యాప్ ను విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ సరఫరా స్థితిని >>2

# ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు



**విజయవాడ, ఆగస్టు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఈ విద్యాసంవత్సరంలో ఫిబ్రవరిలోనే నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు మార్చి నెలలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతుండగా, ఈసారి సీబీఎస్ఈతో పాటు ఫిబ్రవరిలోనే నిర్వహించాలని నిర్ణయించింది. ఏప్రిల్‌లో తరగతులను నిర్వహించేందుకు ముందుగానే పరీక్షలన్నీ పూర్తవుతాయి. అందుకు అనుగుణంగానే పరీక్షల విధానంలోనూ పలు మార్పులు జరిగాయి. మొదట సైన్స్ విద్యార్థులకు గ్రూపు సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభమవుతాయి. రోజుకు ఒక్క సబ్జెక్టు పరీక్షే ఉంటుంది. గతంలో ఎంపీసీ అభ్యర్థులకు ఏదైనా సబ్జెక్టు పరీక్ష ఉన్నప్పుడు అదేరోజు బైపీసీ, ఆర్ట్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు ఇప్పుడు ఎంపీసీ అభ్యర్థులకు గణితం పరీక్ష ఉంటే ఆ రోజు ఆ సబ్జెక్టు ఒక్కటే ఉంటుంది. ఎంబైపీసీ గ్రూపును తీసుకురావడంతో ఎంపీసీ విద్యార్థులూ జీవశాస్త్రం చదివే >>2



# మంత్రి లోకేష్‌కు మరో అరుదైన గౌరవం

**ఆస్ట్రేలియా ప్రభుత్వ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం కావాలని ప్రత్యేక ఆహ్వానం**

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు శ్రీకారం చుట్టిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు మరోఅరుదైన గౌరవం దక్కింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్‌ప్రోగ్రామ్‌లో పాల్గొ నాల్సిందిగా మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ఆహ్వానం పంపింది. ఈ మేరకు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం..ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యం >>2



# రాష్ట్రంలో మరో అల్పపీడనం

**తగ్గుతున్న కృష్ణ, గోదావరి ఉధృతి**

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో సెప్టెంబరు 2 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాలకు సమీపంలో వాయువ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి సగటున 1.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. ఈ ఆవర్తనం ప్రభావంతోనే అల్పపీడనం ఏర్పడనుందని, దీని ఫలితంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు >>2

# గణపతి నిమజ్జన వేళ అపశ్రుతి

**ట్రాక్టర్ ఢీకొని నలుగురి మృతి**

**నరసాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సినీ పాట లకు నృత్యాలు చేస్తున్న ఆ నలుగురికి మృ త్యువు ట్రాక్టర్ రూపంలో వచ్చి కబళిస్తుందని తెలియదు. ఒక్కసారిగా మీద పడ్డ ట్రాక్టర్ కింద నాలుగు నిండు ప్రాణాలు నుజ్జాయి పోయాయి. మరో ఇద్దరు గాయపడటంతో వారిని నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకువెళ్లారు. ఆదివారం రాత్రి 8 9 గంటల మధ్య సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మరో 10 నిమిషాల్లో వినాయకుని నిమజ్జనం చేస్తామనగా ఈ ఘటన జరగడంతో గ్రామం ఉలిక్కిపడింది. తూర్పు తాళ్ళు సెంటర్లో ఎంతో ఉల్లాసంగా సాగుతున్న ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకు రావడంతో గురుజి మురళి తిరుమల సూర్యనారాయణ ఇవన నరసింహస్వామి కడియం దినేష్ అనే విద్యార్థి అక్కడికక్కడే చనిపోయారు. >>2



# మైసూరు తరహాలో 'విజయవాడ ఉత్సవ్'

**కొత్త హంగులతో దసరా వేడుకలకు రంగం సిద్ధం**



**11 రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు**

**అంగరంగవైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

**విజయవాడ, ఆగస్టు31, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో దసరా వేడుకలను మైసూర్ తరహాలో నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. విజయవాడ ఉత్సవ్ పేరుతో హెలీకాప్టర్ రైడ్, గ్యాస్ ఎయిర్ బెలూన్స్, ఎగ్జిబిషన్, జలక్రీడలు, సినీ, సాంస్కృతిక ప్రదర్శనలు 11 రోజుల పాటు రోజూ ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అందుబాటులోకి తీసుకుని రానున్నారు. తొలిసారిగా ఈ ఏడాది దసరా సంబరాలు విజయవాడ ఉత్సవ్ పేరుతో జరుగుతాయి. విజయవాడకు వచ్చే ప్రతి ఒక్కరూ కనీసం రెండు రోజులుండి, ఈ ఉత్సవాలను తిలకించి వెళ్లేలా వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. నగరంలోని నదీ పరివాహకం సహా అన్ని ప్రాంతాల్లోనూ సినీ, సాంస్కృతిక కళా ప్రదర్శనలు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, జల క్రీడలు, హెలీకాప్టర్‌రైడ్, దుకాణ సముదాయాల స్టాళ్లు, మిరుమిట్లు గొలిపే డ్రోన్ల ప్రదర్శనలు కనువిందు చేయనున్నాయి. దసరా అనగానే విజయవాడకు కచ్చితంగా వెళ్లాలనేలా వేడుకలు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకూ చూడనంత గొప్ప విద్యుత్తు >>2

**ప్రపంచ స్కేట్ పసిఫిక్ కప్‌లో బెజవాడ బాలికకు ఏడు బంగారు పతకాలు**

2

01-09pg2exHMNWJQE.qxd:01-09pg2exHMNWJQE.qxd 1/1/02 7:57 AM Page 1





చైనాలోని టియాంజిన్‌లో నేపాల్ ప్రధాని కెపి ఒలితో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

## నేటి నుంచి పులివెందులలో జగన్ పర్యటన

**జయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** సెప్టెంబర్ 1,2,3 తేదీల్లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పులివెందులలో పర్యటించనున్నారు. 2వ తేదీన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో జగన్ పాల్గొంటారు.సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు భాకరాపేటలోని క్యాంప్ కార్యాలయానికి వైఎస్ జగన్ చేరుకుంటారు. మంగళవారం ఉదయం 7.15 గంటలకు ఇడుపులపాయకు చేరుకుని వైఎస్ఆర్ ఘాట్ వద్ద తన తండ్రికి జగన్ నివాళులర్పించనున్నారు.

## 5 లోగా 'ఆడుదాం ఆంధ్ర' అవినీతిపై చర్యలు

### -శాప్ చైర్మన్ రవినాయుడు

**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో అవినీతికి పాల్పడిన వారిపై సెప్టెంబరు 5 లోపు చర్యలుంటాయని శాప్ చైర్మన్ రవినాయుడు వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందినట్లు పేర్కొన్నారు. దోషులు ఎవరైన సరే ప్రభుత్వం ఉపేక్షించదని, లింగ భేదం లేకుండా చర్యలుంటాయని స్పష్టం చేశారు. విజయవాడ లోని శాప్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ఒక ఆటకు రెండు,మూడు సంఘాలు ఉండటంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. శాప్ నియమావళి మేరకు నెల రోజుల్లోగా ఒక క్రీడకు సంఘంగా ఏర్పడి ముందుకు రావాలి. డీఎస్సీకి సంబంధించి స్పోర్ట్స్ కోటాలో ఒక పోస్టుకు ముగ్గురు చొప్పున జాబితాను తయారు చేసి విద్యాశాఖకు సమర్పించాం. తుది జాబితాను త్వరలో ప్రకటిస్తారు. దీనిపైనా అభ్యంతరాలు స్వీకరించే అవకాశం ఉంది. వీటికి ధరఖాస్తు చేసిన వారిలో 870 మంది నకిలీ ధృవపత్రాలు పెట్టినట్టు గుర్తించాం'అని పేర్కొన్నారు శాప్ పాలకమండలి సభ్యుడు ఎస్.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో రణరంగం

>> రంగనాథ్ వాహనాన్ని నిమజ్జనం వరకు తరలించడం జరిగింది. అనంతరం పోలీసులు ఇరు వర్గాలకు చెందిన నాయకులను వారి ఇళ్లవద్దకు సాగనంపి పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు. ప్రశాంతంగా..ఉత్సాహంగా జరగాల్సిన నిమజ్జన సమయంలో ప్రధాన రహదారిపై రాళ్లదాడి చోటు చేసుకోవడంతో జనం భయభ్రాంతులకు గురయ్యారు. కాకర్ల రంగనాథ్ వర్గానికి చెందిన ముగ్గురికి తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలించారు. అధికార తెదేపాకు చెందిన ఇద్దరు బలమైన నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం, పరస్పరం రాళ్లు రువ్వుకోవడం నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇకపై చట్టాన్ని ఎవరు అతిక్రమించినా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సంఘటనల నేపథ్యంలో కాకర్ల రంగనాథ్ ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంఘటనపై అధిష్టానం నుంచి తమకు ఫోన్ వచ్చినట్లు, సమాచారమంతా చేరవేసినట్లు కాకర్ల రంగనాథ్ విలేకరులతో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మరో అల్పపీడనం

>> నుంచి భారీవర్షాలు పడతాయని, తీర ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు మరింత జాగ్రత్తగా ఉండాలనిహెచ్చరికలు జారీ చేసింది. ఇక విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది.ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ సాధారణ నుంచి మోస్తరు వర్షాలు కురిసాయి.ధవలేశ్వరం ఆనకట్ట వద్ద గోదావరి వరద ఉధృతి స్థిరంగా ఉంది.ఉమ్మడి గోదావరి జిల్లాలోను వర్షాలు పడ్డాయి.ఉత్తరాంధ్ర,రాయలసీమ ప్రాంతాల్లోవానలు పడ్డాయని సమాచారం.ఈ వర్షాలుమరోనాలుగురోజులు ఉంటాయని అంచనా వేస్తున్నారు.ఇంచుమించు ఆగస్టు నెలంతా కురిసిన వరుస వానలు కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు భారీగా పంట నష్టం సంభవించింది.

## ప్రపంచ స్కేట్ పసిఫిక్ కప్‌లో బెజవాడ బాలికకు 7 బంగారు పతకాలు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్ట్రేలియాలోని మోంట్ వారెన్,క్వీన్స్‌ల్యాండ్ లో ఆగస్టు 28వ తేదీన నుండి 31వ తేదీ వరకు జరిగిన 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో విజయవాడకు చెందిన భారతీయ స్కేటింగ్ క్రీడాకారిణి కుమారి పి.చైత్ర దీపిక అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తూ స్కేటింగ్లో జైత్రయాత్ర కొనసాగిస్తోంది. 2025 వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ (వరల్డ్ స్కేట్ ఓషేనియా) పోటీల్లో భారత జట్టు కు పలు విభాగాలులో ప్రాతినిత్యం వహించి, పెయిర్ స్కేటింగ్ విభాగం లో బంగారు పతకం, ఇన్‌లైన్ విభాగం లో బంగారు పతకం, కపుల్ డాన్స్ విభాగం లో బంగారు పతకాలు, మరియు వి.హృతిక్ విభాగం లో బంగారు పతకం, పెయిర్ స్కేటింగ్ విభాగం లో బంగారు పతకం, డ్యూ డాన్స్ విభాగం లో బంగారు పతకాలు మరియు సోలో డాన్స్ లో సిల్వర్ పతకం సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొచ్చారు. ఏడు పతకాలు సాధించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. దీపక్ ఎల్లాప్రగడ తాయ్ ప్రెసిడెంట్,ఆస్ట్రేలియా తెలుగు సంఘం చైత్ర క్రీడా ప్రయాణంలో తమ మద్దతును అందించగలిగినందుకు గర్వంగా భావించింది. ఆమె సాధించిన అద్భుత విజయాన్ని హర్షభరితంగా అభినందించింది.ఆమెకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు దుర్గేష్ కందుల,రాంప్రసాద్‌రెడ్డి మండిపల్లి, వంగలపూడి అనిత,శాప్ చైర్మన్ రవినాయుడు, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ శైలజా రాయపాటి అభినందనలు తెలిపారు.




వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్‌లో బెజవాడ అమ్మాయి చైత్ర దీపిక

## 18 నుంచి అసెంబ్లీ

>> ఉన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం పూర్తయిన సందర్భంగా.. పాలనపై సమగ్రంగా చర్చ జరగనుంది. 14, 15 తేదీల్లో తిరుపతిలో మహిళా పార్లమెంటేరియన్ సమావేశం జరగనుందని, దేశంలోని అన్ని రాష్ట్రాల మహిళా శాసన సభ్యులు సహా సుమారు 300 మంది హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇతర విషయాలపైనా మాట్లాడారు. మహిళా పార్లమెంటేరియన్ సమావేశాన్ని 14న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. 15న ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, జస్టిస్ అబ్దుల్ నజీర్ హాజరవుతారని చెప్పారు. ఇక 10 రోజులపాటు ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సెప్టెంబర్ 4న జరిగే కేబినెట్ భేటీలో అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ విషయాన్నీ గత నెలలలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

## సమృద్ధిగా జలవిద్యుత్

>> ఎప్పటికపుడు సమీక్షిస్తున్నారని వినియోగదారులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ అందించండమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఏపీఎస్ఎల్డీసి డిమాండ్ అంచనా ప్రకారం సెప్టెంబర్ మొదటి వారంలో రోజువారీ విద్యుత్ అవసరం 210 నుండి 225 మిలియన్ యూనిట్ల వరకు, పీక్ డిమాండ్ సుమారు 10,200 నుండి 10,500 మెగావాట్ల వరకు ఉండనుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ అవసరాలను తీర్చడానికి ఏపీజెన్‌కోకు చెందిన జలవిద్యుత్ , థర్మల్ విద్యుత్ కేంద్రాలు రోజుకు 100 మిలియన్ యూనిట్లకు పైగా, కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలు 3540 మిలియన్ యూనిట్ల వరకు, పునరుత్పాదక వనరులు వాతావరణ పరిస్థితులను బట్టి 2530 మిలియన్ యూనిట్ల వరకు ఉత్పత్తి చేస్తాయని ఆయన వివరించారు. దీనికి అదనంగా, ఆగస్టు నెలలో నిల్వ (బ్యాంకు) చేసిన 326 మిలియన్ యూనిట్ల నిల్వను అవసరాల కోసం వినియోగించుకోవచ్చని, మార్కెట్ నుండి విద్యుత్ కొనుగోళ్లు అవసరమైనంత మేరకు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఆగష్టు ముగిసే నాటికి జలవిద్యుత్ ఉత్పత్తి 2000 మిలియన్ యూనిట్లు దాటిందన్నారు. ఇది గత దశాబ్ద కాలానికి పైగా ఉత్పత్తి చేసిన అత్యధిక స్థాయి రికార్డుగా నమోదైందని ఏ పీ జెన్కో అధికారులు ఈ సందర్భంగా సిఎస్ కు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

01-09-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
నవమి రా.2.41
జ్యేష్ఠ రా.7.51
వర్జ్యం : ఉ.9.05-10.48
దు.మ.12.33-మ.1.23,
2) 3.03-3.53
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంతాలలో ఉన్న మీ వారికి సహాయసహకారాలు అందిస్తారు. వస్తులాభం

**వృషభం:** శ్రమకు తగిన ఫలితాలు ఎక్కువగా చేతికి అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

**కర్కాటకం:** చెప్పుకోదగిన మార్పు ఆలోచనా ధోరణిలో ఏర్పడుతుంది. వాహనయోగం.

**సింహం:** ఎదుటి వారిని బాగా అంచనా వేయగలుగుతారు. తద్వారా లాభపడతారు.

**కన్య :** జీవిత భాగస్వామితో రాజీ ధోరణి అవలంభించడం మేలు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ఆర్థిక విషయ వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. వివాహ యత్నాలు.

**ధనుస్సు:** సన్నిహితాల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. సోదరుల కలయిక.

**మకరం:** ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి.

**కుంభం:** మిత్రులు నుండి శుభవార్తలు అందుకుంటారు. ఇంటర్వ్యూలు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**మీనం :** ఊహించని అవకాశాలు అప్రయత్నంగా లభిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోటీదారులం కాదు భాగస్వాములం

>> ఈ సందర్భంగా సమీక్షించారు. ఇరు దేశాల మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగడం ఆర్థిక వృద్ధికి, ప్రపంచంలో బహుళ ధ్రువ వ్యవస్థకు ఎంతో ముఖ్యమని వారు అభిప్రాయపడ్డారు. భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా ఇరువురునేతల వ్యాఖ్యలు కనిపించాయి. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సు సందర్భంగా చైనాలోని తియాంజిన్‌లో ఆదివారం భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య నెలకొన్న పలు కీలక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.ముఖ్యంగా, ద్వైపాక్షిక సంబంధాలు నిరంతరం అభివృద్ధి చెందాలంటే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత అత్యంత కీలకమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత ఏడాది సరిహద్దుల నుంచి ఇరు దేశాల సైన్యాలు విజయవంతంగా వైదొలగడం, అప్పటి నుంచి శాంతియుత వాతావరణం కొనసాగుతుండటంపై నేతలిద్దరూ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దు వివాదానికి సంబంధించి ఇరు దేశాల ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, రాజకీయ కోణంలో న్యాయమైన, సహేతుకమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంపొందించుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా, నిలిచిపోయిన ప్రత్యక్ష విమాన సర్వీసులను పునరుద్ధరించడం, వీసా విధానాలను సులభతరం చేయడం వంటి చర్యలు చేపట్టాలని అంగీకరించారు. ఇటీవల కైలాస మానససరోవర యాత్ర, పర్యాటక వీసాలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆర్థిక, వాణిజ్య సంబంధాలపై కూడా లోతైన చర్చ జరిగింది. ప్రపంచ వాణిజ్యాన్ని స్థిరీకరించడంలో భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు పోషించగల కీలక పాత్రను ఇరువురు నేతలు గుర్తించారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, పెట్టుబడులను విస్తరించుకోవడంతో పాటు, వాణిజ్య లోటును తగ్గించే దిశగా రాజకీయ, వ్యూహాత్మక మార్గనిర్దేశంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేశారు. భారత్, చైనా రెండూ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని అనుసరిస్తాయి. మన సంబంధాలను మూడో దేశం కోణంలోంచి చూడకూడదని అన్నారు. ఉగ్రవాదం, న్యాయమైన వాణిజ్యం వంటి ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లపై బహుళపక్ష వేదికల మీద ఉమ్మడి వైఖరిని అవలంబించాల్సిన ఆవశ్యకత ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కై కీతో కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, రాజకీయ, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై వారు చర్చించారు. మోదీజిన్‌పింగ్ మధ్య కుదిరిన ఏకాభిప్రాయానికి అనుగుణంగా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడానికి చైనా సిద్ధంగా ఉందని కై కీ తెలిపారు. ఎస్‌సీవో సదస్సు నిర్వహణలో చైనా అధ్యక్షతకు ప్రధాని మోదీ మద్దతు తెలిపారు. అదేవిధంగా, 2026లో భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రధాని ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి జిన్‌పింగ్ ధన్యవాదాలు తెలుపుతూ, భారత్ అధ్యక్షతన జరిగే బ్రిక్స్ సదస్సుకు చైనా పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.



ఆదివారం పంజాబ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

## 'విజయవాడ ఉత్సవ్'

>> దీపాలంకరణలతో నగరాన్ని ధగధగలాడించనున్నారు. దసరా ఉత్సవాల కోసం విజయవాడకు ఏటా 11 రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు, దేశవిదేశాల నుంచి 12-15 లక్షల మంది వస్తుంటారు. వీరు కనకదుర్గమ్మను దర్శించుకొని వెళ్లడం తప్ప మరే ఆకర్షణ లేదు. అందుకే ఈ ఏడాది నుంచి దసరా ఉత్సవాలతో మిళితం చేస్తూ విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకలు కార్నివాల్ తరహాలో జరుగుతాయి. పున్నమిఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్ల పూడిలో ఎగ్జిబిషన్ మైదానాల్లో అంతర్జాతీయ స్థాయిలో కార్నివాల్ తరహాలో వేడుకల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. అలాగే వినూత్న రీతిలో దుకాణ సముదాయాల స్టాళ్లు, జలక్రీడలు, దాండియా నృత్యాలు, ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు, పిల్లలకు ప్రత్యేకంగా క్రీడాజోన్లు పెడతారు.రోజూ ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ గొల్లపూడిలో 39 ఎకరాల్లో ఎగ్జిబిషన్ మైదానం పెట్టి వినూత్న కార్యక్రమానికి రూపకల్పన చేశారు. 11 రోజులు ఒక్కో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. ఓజీ ప్రీరిలీజ్ ఈవెంట్‌తో కార్యక్రమాలు ఆరంభం కాబోతున్నాయి. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకూ సినీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఈ దసరాలకు హెలీకాప్టర్ రైడ్, గ్యాస్ ఎయిర్ బెలూన్స్‌లో నింగిలోకి వెళ్లే అనుభూతిని కూడా విజయవాడ వాసులు, పర్యాటకులు పొందొచ్చు. ఇవేకాక నగరంలో అన్ని ప్రాంతాల్లోనూ పిల్లలు ఆడుకునేలా క్రీడాపరికరాలు పెట్టనున్నారు. దసరా వస్తోందంటే చాలూ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిస్తోంది. శరన్నవరాత్రుల్లో అమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. తెలుగు ప్రజలంతా "అమ్మలగన్న అమ్మ మము కన్నతల్లి మాతల్లి దుర్గమ్మ" అని నోరారా విజయవాడ కనకదుర్గమ్మను పిలుచుకుంటారు. ఇంద్రకీలాద్రిపై వెలిసిన కనక దుర్గాదేవికి ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

ఇప్పటికే విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు చెప్పారు. ఈసారి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా వేడుకలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖలతో కలిసి సమన్వయంతో పని చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గా దేవి మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది.

## మంత్రి లోకేష్‌కు మరో అరుదైన గౌరవం

>> కావాలని మంత్రి లోకేష్‌ను కోరింది. గత 20 ఏళ్లలో భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని, 2001లో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకూడా SVPలో భాగస్వాములయ్యారని వెల్లడించింది. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది.

తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

## ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు

>> అవకాశం వచ్చింది. అందువల్ల ఒకేరోజు 2 పరీక్షలు రాయడం సాధ్యం కాదు కాబట్టి ఒక రోజు ఒకే పరీక్ష పెట్టనున్నారు. సైన్స్ గ్రూపు సబ్జెక్టులన్నీ పూర్తయ్యాక చివరిలో భాషల పరీక్షలు ఉంటాయి. అనంతరం ఆర్ట్స్ గ్రూపు పరీక్షలు ప్రారంభమవుతాయి. ప్రాక్టికల్ పరీక్షలను జనవరి చివరిలో నిర్వహించాలా? లేదంటే రాతపరీక్షలు పూర్తయ్యాక నిర్వహించాలా? అనేదానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఈ ఏడాది ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రధానంగా అనేక రకాలైన సంస్కరణలను తీసుకొని రావడం గమనార్హం. పూర్తిగా ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను అమలు చేశారు. అదే విధంగా ఎంబైపీసీ, జీవశాస్త్రంతో ఎంపీసీ చదువుకునే వెసులుబాటును సైతం కల్పించారు. ఆర్ట్స్ విద్యార్థులు సైతం కొందరు ఐచ్ఛికంగా సైన్స్ సబ్జెక్టులు ఎంచుకున్నారు. మరికొందరు కొందరు సైన్స్ గ్రూపు విద్యార్థులు రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం ఎంపిక చేసుకున్నారు. ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ దేనికైనా అర్హత సాధించేందుకు ఇలా సబ్జెక్టులను ఎంచుకున్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ప్రశ్నపత్రాల విధానాన్ని కూడా మార్చారు. భౌతిక శాస్త్రం, రసాయన, జీవశాస్త్రం సబ్జెక్టులను 85 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. మిగతా మార్కులు రెండో ఏడాదిలో ప్రాక్టికల్స్‌కు ఉంటాయి. అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలను కొత్తగా తీసుకొచ్చారు. ఇకపై జీవశాస్త్రంలో వృక్షశాస్త్రం 43 మార్కులకు, జంతుశాస్త్రం 42 మార్కులకు ఉండనుంది. పరీక్షా విధానంలో పలు సంస్కరణలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది.అందులో భాగంగా ఇంటర్ పరీక్షలను సంస్కరణలను తీసుకుని వచ్చింది.దాంతో ఇంటర్ పరీక్షల్లో ఇకపై రోజుకు ఒక్క సబ్జెక్టుకే పరీక్షలు జరగనున్నాయి. మొదట సైన్స్ గ్రూపులకు, ఆ తర్వాత ఆర్ట్స్ గ్రూపులకు పరీక్షలు నిర్వహించేలా ఇంటర్ విద్యామండలి మార్పులు చేసింది.

## గణపతి నిమజ్జన వేళ అపశ్రుతి

>> బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పరామర్శించారు. డీఎస్పీ శ్రీ వేద ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సంఘటనలతో తీరప్రాంత గ్రామమైన తూర్పు తాళ్ళు తీవ్ర విషాదంలో నిండిపోయింది.

**కలెక్టర్ చదలవాడ నాగరాణి దిగ్భ్రాంతి**

ప్రమాద సంఘటనపై కలెక్టర్ నాగరాణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు కలెక్టర్ హుటాహుటిని భీమవరంనుండి బయలుదేరారు. ట్రాక్టర్ డ్రైవర్ మంచినీళ్లు తాగేందుకుదిగడంతో ఓపిల్లవాడు ట్రాక్టర్‌స్టార్ట్ చేయగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకునే అవసరమైన చర్యలకు ఆదేశాలు ఇచ్చారు.

## 'గ్రీన్ హైడ్రోజన్' విప్లవం

>> ప్రోత్సహిస్తున్నాయి. అదే విధంగా హైడ్రోజన్ నిల్వ చేయడం, రవాణా చేయడం చాలా కష్టం. అత్యంత భద్రతా ప్రమాణాలు అవసర ఉంది.సుమారు 974 కి.మీ. సుదీర్ఘ తీరప్రాతం, కీలకమైన కృష్ణపట్నం, కాకినాడ వంటి పోర్టులు, అలాగే గోదావరి, కృష్ణా వంటి నదుల జల వనరులు ఆంధ్రప్రదేశ్ సొంతం. ఇవే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ ఎదగడానికి అనుకూలతలుగా మారుతున్నాయి. ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వివిధ ప్రాజెక్టుల రూపంలో విశాఖపట్నం, కృష్ణపట్నం, కాకినాడ, తిరుపతిలోకి వచ్చాయి. ఇవి పూర్తి స్థాయిలో రూపుదిద్దుకుంటే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే మార్చేస్తాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.నీరు (బీ వీ)లోని హైడ్రోజన్, ఆక్సిజన్ మూలకాలను వేరు చేసి హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రక్రియకు సైతం పవన, సౌర విద్యుత్తును ఉపయోగిస్తారు. దీన్ని సౌర, పవన విద్యుత్ ద్వారా ఎలెక్ట్రోలైజర్లలో వేరు చేస్తే, కర్బన్ ఉద్గారాలు లేకుండా ఉత్పత్తి జరుగుతుంది. ఈ విధంగా హైడ్రోజన్, ఆక్సిజన్ వేరు చేస్తారు. ఇదే గ్రీన్ హైడ్రోజన్. దీనిని విద్యుత్, రవాణా, వ్యవసాయం, ఉక్కు, సిమెంట్ రంగాలలో ఉపయోగించవచ్చు. ఇవన్నీ భారీ కర్బన్ ఉద్గారాలను విడుదల చేసే రంగాలు కావడంతో, గ్రీన్ హైడ్రోజన్ మంచి ప్రత్యామ్నాయం కానుంది. మరోవైపు హైడ్రోజన్‌ని వేరుచేసినప్పుడు వాతావరణంలోకి ఆక్సిజన్ చేరడం వల్ల దాని శాతం పెరుగుతుంది. ఓజోన్ పొర వృద్ధి చెందడానికి, భూగోళం వేడెక్కకుండా కాపాడేందుకు అవకాశం ఏర్పడుతుంది.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమరావతిలో ఏర్పాటు చేసే గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు.. ఏపీలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు స్పష్టం చేసారు.భూ తాపం నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ప్రపంచ దేశాలు హరిత ఇంధనం వైపు అడుగులు వేస్తున్నాయి. అందుకు తగినట్లే సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టు, ఉత్పత్తుల ఎగుమతులకు పోర్టులు, గ్రీన్ హైడ్రోజన్ తయారీకి అవసరమైన నీరు పుష్కలం వంటి అనుకూల వాతావరణం రాష్ట్రంలో ఉంది. అందుకే కేంద్రం నిర్దేశించుకున్న 500గిగావాట్లలో ఏపీలో 160 గిగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేలా పాలసీని రూపొందించారు. వచ్చే ఐదేళ్లలో 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. విశాఖపట్నం జిల్లా పూడిమడకలో: ఎన్టీపీసీ (విగిశిది) రూ.1.85 లక్షల కోట్లు పెట్టుబడితో భారీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను నిర్మిస్తోంది. గత ఏడాదినవంబరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీని పునాది రాయి వేశారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద: యూకేకు చెందిన యామ్నా కంపెనీ సంవత్సరానికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి యూనిట్‌ను రూ.16,000 కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేస్తోంది. కాకినాడలో ఏఎం గ్రీన్ అమోనియా ఇండియా సంస్థసంవత్సరానికి ఒక మిలియన్ టన్నుల అమోనియా యూనిట్‌తో పాటు 2 గిగావాట్ల ఎలెక్ట్రోలైజర్ ప్రాజెక్టును రూ.12,000 కోట్లు పెట్టుబడితో నిర్మిస్తోంది. పోలాండ్‌కి చెందిన హైఇన్ఫ్రా కంపెనీ రూ.35,000 కోట్ల పెట్టుబడితో 150 కిలో టన్నుల హైడ్రోజన్, 600 కిలో టన్నుల గ్రీన్ అమోనియా యూనిట్‌ను నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా 10,000 మందికి ఉపాధి లభించనుంది.

**ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ తయారీకి భౌగోళిక అనుకూలతలు**

హైడ్రోజన్‌ను దేశీయ అవసరాలతో పాటు విదేశాలకు సైతం ఎగుమతి చేయాలనే లక్ష్యంతో పునరుత్పాదక ఇంధన వనరుల్ని 500 గిగావాట్లకు పెంచేలా కేంద్రం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. అందులో 20 హైడ్రోజన్ ఏపీలో ఉత్పత్తి చేయాలని సంకల్పించినట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. దీనికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయడానికి అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్2025 నిర్వహించామన్నారు.. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. సదస్సులోనే 51,000 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు జరిగాయి. దీంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీకి కీలక అడుగులు పడినట్లైందని నిపుణులు అభిప్రాయమని సీఎం తెలిపారు.గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ సంబంధించి అమరావతి డిక్లరేషన్ ను ఇప్పటికే విడుదల చేసామన్నారు. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు కార్యాచరణ ప్రకటించారు. గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను నెలకొల్పాలని డిక్లరేషన్‌లో తెలిపారు. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయనున్నారు. కిలో హైడ్రోజన్ గ్యాస్‌రూ. 460 నుంచి రూ. 160 తగ్గించేలా కార్యాచరణ రూపొందించనున్నారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయనున్నారు. అంతేగాక, గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని డిక్లరేషన్‌లో నిర్ణయించారు. ఇందుకోసం గ్రీన్‌హైడ్రోజన్ దిశగా 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించాలని డిక్లరేషన్‌లో ప్రకటించారు.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కిలోకు 4 డాలర్ల వరకు ఖర్చవుతోంది. దీన్ని 1.5 డాలర్లకు తగ్గించే దిశగా పరిశోధనలు జరుగుతున్నాయి. 2030 నాటికి 5 మిలియన్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్రం భావిస్తోంది. ఐతే, ఇంధన తయారీలో విడుదలయ్యే కర్బన ఉద్గారాలు తగ్గించటం కీలకం. ఈ క్రమంలో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ తగ్గేఅవకాశం ఉందని ఇంధన రంగ నిపుణులు చెబుతున్నారు. ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ తయారీకి భౌగోళిక అనుకూలతలు ఉన్నాయి. గాలి, నీరు, సౌరశక్తితో పాటు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. సౌర, పవన,జల విద్యుత్‌ను పునరుత్పాదక ఇంధన వనరులు ఉపయోగించి గ్రీన్ హైడ్రోజన్ తయారు చేస్తారు. విద్యుత్ విశ్లేషణ ప్రక్రియ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడగొట్టటం ఇందులో కీలకం. ఈ ప్రక్రియలో తయారైన హైడ్రోజన్‌ని గ్రీన్ హైడ్రోజన్‌గా పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా దీన్నే క్లీన్ హైడ్రోజన్‌గా అత్యంత శుద్ధమైందిగా అభివర్ణిస్తారు. శిలాజ ఇంధనాలకు గ్రీన్ హైడ్రోజన్‌ని ప్రత్యామ్నాయంగా నిపుణులు చెబుతున్నారు.దీనికి ఖర్చు ఎక్కువయ్యే అవకాశం ఉన్నప్పటికీ పరిశోధనలుజరిగి ఉత్పత్తి పెరిగితే వ్యయం తగ్గొచ్చని నిపుణులు వెల్లడించినట్లు సీఎం వివరించారు.

1-9Pg3exHMNWJQE.qxd:1-9Pg3exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1





# రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ పదవీ కాలం యేడాది పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 31,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు చైర్మన్, సిఈఓగా పనిచేస్తున్న సతీస్ కుమార్ పదవికాలాన్ని మరో ఏడాది కాలం పాటు పొడిగిస్తూ కేంద్ర నియామకాల క్యాబినేట్ కమిటీ కార్యదర్శి మనిషా సక్సేనా ఆదేశాల జారీ చేశారు. ఐఆర్ఎస్ఎంఇ క్యాడర్‌కు చెందిన సతీష్ కుమార్ 1986–88బ్యాచ్ అధికారి. 1988లో వారణాసి లోని డీజిల్ లోకోమోటివ్ వర్క్స్(డిఎల్‌డబ్ల్యూ) లో ఎఎంఇగా తనసర్వీసు ప్రారంభించిన ఆయన అంచెలంచెలుగా తన ప్రతిభా సామ ర్థ్యాలను కనబరిచి 2022లో నార్త్ సెంట్రల్ రైల్వే అలహాబాద్ జోన్ జనరల్ మేనేజర్‌గా పనిచేసిన ఆయన 2024సెప్టెంబరు 1 నుంచి రైల్వే బోర్డు చైర్మన్/సిఇఓగా నియమించింది. సతీష్ కుమార్ ఆగస్టు 31నపదవి విరమణ చేయాల్సి ఉండగా, ఆయన సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం సతీష్ కుమార్‌ను రైల్వే బోర్డుచైర్మన్‌గా 1-9-2025నుంచి మరో ఏడాది పాటు రైల్వే బోర్డు చైర్మన్,సిఇఓగా కొనసాగించాలని నిర్ణయించి ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది.

## ఎదురుమొండి గొల్లమంద రోడ్డుకు

# త్వరలో శంకుస్థాపన: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** నాగాయలంక మండలం ఎదురుమొండి గొల్లమంద వయా బ్రహ్మయ్యగారి మూల రహదారి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రహదారికి శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంగీ కరించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ నిధులు రూ.13 కోట్ల 88 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఈ రోడ్డు టెండర్ ప్రక్రియ ముగిసినట్లు తెలిపారు. త్వరలో శంకుస్థాపన తేదీ ఖరారు చేస్తారని పేర్కొన్నారు. ఎదురుమొండి గొల్లమంద వయా బ్రహ్మయ్య గారి మూల రోడ్డు కోతకు గురి కావడం, ప్రజలకు రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేయించారని బుద్ధప్రసాద్ తెలిపారు. అవనిగడ్డ నియోజక వర్గంలో అధ్వాన్న స్థితిలో ఉన్న ప్రధాన రహదారుల గురించి, అటవీ శాఖ సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు తగిన ఆదేశాలిచ్చారని తెలిపారు.



# ఆరోగ్య గమ్యానికి సైకిల్ సవారీ: కలెక్టర్ లక్ష్మీశ



పెడల్ ఫర్ ఫిట్నెస్ అండ్ యునిటీ ఇతివృత్తంతో నిర్వహించిన సైకిల్ రైడ్ లో ఎన్టీఆర్‌కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యం, ఆహ్లాదం.. ఆపై పర్యావరణ పరిరక్షణకూ సైక్లింగ్ చేయూతనిస్తుందని, చిన్నారులు, యువత సైకిల్ సవారీని అలవాటుగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవడంతో పాటు కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో పెడల్ ఫర్ ఫిట్నెస్ అండ్ యునిటీ ఇతివృత్తంతో నిర్వహించిన సైకిల్ రైడ్ లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం నుంచి ప్రారంభమైన ఈ రైడ్ బెంజ్ సర్కిల్, రామవరప్పాడు, బీఆర్టీఎస్ రోడ్డు, గాంధీనగర్, మునిసిపల్ ఆఫీస్, ప్రకాశం బ్యారేజ్, కంట్రోల్ రూమ్, స్టేడియం వరకు మొత్తం 21 కి.మీ. మేర సాగింది. దాదాపు 80 మంది సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యతా మార్గంలో క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే సైక్లింగ్ ను హాబీగా మార్చుకొని ముందుకువెళ్లాలని, ఓ మంచి అలవాటు ఎన్నో విజయాలకు సోపానమవుతుందని పేర్కొన్నారు. అందుకే అవగాహన పెంచుకొని సైక్లింగ్ ను అభిరుచిగా మార్చుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. లండన్ ఎడిన్బర్గ్ లండన్ (ఎల్ ఈ ఎల్) సైక్లింగ్ ఈవెంట్ 2025లో పాల్గొన్న నిషికాంత్ ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అమరావతి రన్నర్స్ ప్రెసిడెంట్ ఆర్.రమేష్ రవి, సభ్యులు బసవేశ్వరరావు, జీవీ సత్యనారాయణ, నిషికాంత్ తదితరులతో పాటు సీవైసీవో, డెకథ్లాన్ సైక్లింగ్ క్లబ్స్ సభ్యులు, సిటీ రన్నర్స్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## బాలాజీని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

### త్రిసేనల లార్డ్‌బుద్ధ సర్క్యూట్ యాత్రబృందం



**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని (బాలాజీస్వామిని) దర్శించుకోవడం ఆనందంగా ఉందని త్రిసేనల లార్డ్‌బుద్ధసర్క్యూట్ మోటార్‌సైకిల్ యాత్ర బృందం కన్వీనర్ రాహుల్‌పాటిల్ తెలిపారు. స్వామివారిని దర్శించుకునే భాగ్యం కల్పించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. భారతరక్షణ మంత్రిత్వశాఖకు చెందిన త్రిసేనల అధికారులు, బిమ్‌స్టెక్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు యాత్రద్వారా భగవాన్ బుద్ధుని శాశ్వత సందేశమైన శాంతి, కరుణ, సౌభ్రాతృత్వంను భారతదేశం అంతటా వ్యాపించేటట్లు చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. బుద్ధ సర్క్యూట్ పేరుతో పురాతన సాంస్కృతిక, ఆధ్యాత్మిక మార్గాలను పునఃఅన్వేషించడానికి ఈ మోటార్‌సైకిల్ యాత్ర ఉపకరిస్తుందన్నారు. త్రిపుర రాష్ట్రం నుండి మొదలైన ఈ యాత్ర విజయవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగి తిరుమల బాలాజీస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. తిరుపతి స్థానిక ప్రజలు అందించిన ప్రోత్సాహం, ఆతిథ్యానికి బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.ఈ యాత్ర ఆదివారం తిరుపతి నుండి బయలుదేరి చిత్తూరుమీదుగా కర్నాటకకుచేరుకుంటుందని రాహుల్‌పాటిల్ తెలిపారు.తిరుమల ఆలయ అధికారులు చక్కటి దర్శనం చేయించారని కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం

**తిరుమల,ఆగస్టు31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఆనందం కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులతో అందరికీ అంతా మంచి జరగాలని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ మాజీ ఎస్ఇసి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్, న్యూఢిల్లీలో తమిళనాడు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఎకెఎస్ విజయన్ తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆదివారం ఉదయం ఆలయంలోపలకు చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.


ఇండియన్ బ్యాంక్ / ఇండియన్ బ్యాంక్ — సరస్వతి పార్క్ శాఖ
డోర్ నెం.30-15-175, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2732511

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ కడియాల రాజేశ్వరరావు, తండ్రి : శ్రీ కడియాల నారాయణరావు మరియు శ్రీమతి కడియాల సీతారత్నం, భర్త: కడియాల నారాయణ రావు వారు గాజువాక మండలం, శనివాడ గ్రామం, ఎస్.నెం. 86/3సి వద్ద ఉన్న తమ ఆస్తి యొక్క టైటిల్ డీడ్ (ఎస్ఆర్ఓ- లంకెలపాలెం యొక్క టైటిల్ నెం.2078/2008 యొక్క డాక్యుమెంట్)ను హోమ్‌లోన్ పొందడానికి ఇండియన్ బ్యాంక్, సరస్వతి పార్క్ బ్రాంచ్ (పూర్వపు విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, అలహాబాద్ బ్యాంక్) లో తేది.28.06.2008న దాఖలు చేసినారు. తేది.28.06.2008న లంకెలపాలెం ఎస్ఆర్ఓ నందు రిజిస్టరు అయిన తనఖా డాక్యుమెంట్ 2091/2008తో పాటు సదరు టైటిల్ డీడ్‌లు ఇండియన్ బ్యాంక్, సరస్వతి పార్క్ బ్రాంచ్ (పూర్వపు విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్, అలహాబాద్ బ్యాంక్)లో గల్లంతయినవి. సదరు టైటిల్ డీడ్ మరియు తనఖా డీడ్ కనుగొనబడలేదు, ఆ దస్తావేజులు ఎవరికైనా దొరికితే, దయచేసి ఏడు రోజులలోపు దిగువ పేర్కొన్న చిరునామాకు తెలియజేయగలరు.

సం/- బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, సరస్వతి పార్క్ బ్రాంచ్, విశాఖపట్నం



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.09.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 24-29 Opp. Masid, above Jio Office , Narasannapeta, Village Post Mandalam, Dist. Srikakulam - 532421 AP. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

NARASANNAPETA VIZAG ARVOG BRANCH :
NARA-20009, NARA-86331.
For More Details, Call : Veera Bhararao, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.09.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం NAD Branch #8-23/1 Main Road, Gopalapatnam, Beside Behara hospital, Vishakhapatnam - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

NAD ARVOG BRANCH : NADA-11571.
For More Details, Please Contact :
Veera Bhadrarao, Mobile :8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.09.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #13-1-190, Pappula Kondayya street, First floor, Balaram Complex, Opp. Venkatasai book Stal, Jangareddygudem, Eluru District AP - 534447.వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

JANGAREDDYGUDEM ARVOG : JANG-97108.
For More Details, Please Contact :
Katepalli Mohan Pavan Sai Kishor, Mob. : 9550365550
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)


# ఎన్టీఆర్ జిల్లా పేరులో విజయవాడను చేర్చండి

## బిజెపి నేత లక్ష్మీపతి రాజా

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ జిల్లా పేరును, 'ఎన్టీఆర్ విజయవాడ జిల్లా'గా, మచిలీపట్నం కేంద్రంగాఉన్న కృష్ణాజిల్లా పేరును 'పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా'గా మార్చాలని భారతీయ జనతాపార్టీ నేత కేవీ లక్ష్మీపతి రాజా సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను రాసారు. ఒంగోలు కేంద్రంగా ఉన్న ప్రకాశం జిల్లా పేరును 'శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జిల్లా'గా మార్పు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పేర్ల మార్పు చేర్పుల అంశంలో నియమించిన మంత్రివర్గ ఉప సంఘం దృష్టికి ప్రజా వినతులు స్వీకరించుటకు ఇచ్చిన అవకాశం ఆధారంగా తాను ఈ లేఖను రాస్తున్నట్లు లక్ష్మీపతిరాజా పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య కూడలి నగరమైన విజయవాడ నగరానికి ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, రాజకీయ రంగాలతో పాటుగా విద్యను అందించే విజయవాడ నగరంగా పేరు ఉన్న సంగతి గమనించాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల మార్పులు, జిల్లా పేర్ల మార్పులు, కొత్త జిల్లాల ఏర్పాటు, ఇతర అంశములు పరిగణలోకి తీసుకుని సరిహద్దులు మార్పు అంశాలు ప్రజల ఆశలకు అనుగుణంగా ఏర్పాటు చేయటానికి, ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు ఈ అంశం సమగ్రంగా పరిశీలించి తగు సానుకూల నిర్ణయం తీసుకుంటారని కోరుకుంటున్నాము.

## భక్తాగ్రేసరులలో తిరుమలనంబి ప్రసిద్ధి

**తిరుమల,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని పలురకాలుగా తమ తమ స్థాయిలో కొలిచి తరించిన భక్తాగ్రేసరులలో తిరుమలనంబి ప్రసిద్ధిచెందారని హిందూ ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్ కొనియాడారు. తిరుమలలో ఆది వారం ఉదయం తిరుమలనంబి 1052 అవతారమహోత్సవాలు వేడుకగా జరిగాయి. ఆలయ దక్షిణ మాఢవీధిలోని తిరుమలనంబి ఆలయంలో ఈసందర్భంగా 16మంది పండితులు జీవిత చరిత్రపై ఉపన్యసించారు. భగవద్రామానుజులకు స్వయాన మేనమామ. గురుతుల్యులు, శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరు తిరుమలనంబి. శ్రీవారికి అభిషేకానికి సంబంధించిన పవిత్రజలాలలను తీసుకువచ్చి విశేష సేవచేశారని తెలిపారు.

# రూ. 2,746.52 కోట్ల భరోసా పెన్షన్ నిధులు విడుదల

## స్పౌజ్ పెన్షన్‌ల కోసం అదనంగా రూ.3.15 కోట్లు విడుదల: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద సెప్టెంబర్ ఒకటవ తేదీన 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ. 2,746.52 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ,, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 7,872 మంది స్పౌజ్ పెన్షన్ లబ్దిదారులకు సెప్టెంబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ. 3.15 కోట్లు కూడా విడుదలచేశామని మంత్రి చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ. 32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి రూ. 16,366.80 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం రూ. 10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలియజేశారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడం తోపాటు వారి జియోకోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు వంటి నిరుపేద, నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఒక ముఖ్యమైన సంక్షేమ పథకంగా అమలు చేస్తోందని అన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.



# మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ 1 పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ 1 పోస్ట్ భర్తీ చేసేందుకు గత ఏడాది అక్టోబర్ 16ననోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని అయితే ఇంట ర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సాన సుల్తానా బేగం తెలిపారు. కాంట్రాక్టు/ఔట్సో ర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయస్సు గలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరు తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాం గులకు 10 సంవత్సరాల గరిష్ట వయస్సు సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ఎన్టీఆర్.ఏపీ గవ్నట్ ఇన్ నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్ళను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31429/ఏ, గద్దె పూర్ణచంద్రరావు విధి, మారుతీనగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలన్నారు.

# ప్రజల్ని జాగృతపరిచే సాహిత్యం రావాలి

## ఎక్స్‌రే జాతీయ సాహిత్య పురస్కారాల ప్రధాన సభలో పలువురు వక్తలు



ఎక్స్‌రే కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న ఇంతియాజ్ తదితరులు

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** కవులు సమాజంపట్ల భాధ్యత వహించి చైతన్యవంతమైన, ప్రజల్ని జాగృతపరిచే సాహిత్యం సృజన చేయాలని మెప్మా మాజీ అధికారి, విశ్రాంతఐఎఎస్ ఎఎండి ఇంతి యాజ్ అన్నారు. ఆదివారం జాతీయ స్థాయి కవితల పోటీ విజేతలకు 2024 -ఎక్స్ రే అవార్డుల.. ప్రదాన కార్యక్రమం ..విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్‌లో జరిగింది.ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎ ఎమ్ డి ఇంతియాజ్ ప్రసంగం కొనసాగిస్తూ సామాన్యులకు కూడా అర్థమయ్యే భాషలో కవిత్వం రావాలి అన్నారు. మన పూర్వికులు అద్భుతమైన సాహిత్యాన్ని మనకందించారని, వాటిని అవగాహన చేసుకుని ప్రభావితం కావాలి అన్నారు. కవులు అద్భుత పద ప్రయోగం చేసాము అని ఉత్సాహపడక, తన సాహిత్యం ఎంతమంది చదవగలుగుతున్నారు అని ఆలోచించాలి అన్నారు. వేమన, గురజాడ, గుర్రం జాషువా, మహాకవి శ్రీశ్రీ కవిత్వాన్ని ఇంతియాజ్ విశదపరిచారు. మహిళలు కూడా కవిత్వ రచనలో ముందుండాలని డిప్యూటీ కలెక్టర్ కొమ్మెర్ల కృష్ణవేణి అన్నారు. దైనందిన జీవితంలో సామాన్యుడి కష్టాలను కవిత్వంలో చూపాలని కృష్ణవేణి అన్నారు. ఎక్స్ రే అధ్యక్షులు కొల్లూరి తన అధ్యక్షోపన్యాసంలో గత 44 సంవత్సరాలుగా ఈ కవితల పోటీలు నిర్వహిస్తుందన్నారు. నిజాయతీగా, నిష్కర్షగా న్యాయ నిర్ణేతలచే విజేతలనుఎంపిక చేస్తామన్నారు. కవుల జీవితంలో చిరస్థాయిగా గుర్తుండేలా అవార్డు ప్రదానం, సత్కారం చేస్తామన్నారు. వర్తమాన సమస్యలను ప్రతిభింబిస్తూ చేసే రచనలు చిరకాలం ప్రజల మనస్సుల్లో ఉంటాయని ఎక్స్ రే కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు స్వాగతం పలుకుతూ అన్నారు. ప్రదాన అవార్డు గ్రహీతగా కన్నీటి రణం.. కవిత రచించిన మానుకోట కు చెందిన అక్షరం ప్రభాకర్ కు 12 వేల నగదు, జ్ఞాపిక, శాలువ తో వేదికపై ఉన్న కలెక్టర్ల చే సన్మానం జరిగింది. ఉత్తమ కవులుగా మామిడిశెట్టి శ్రీనివాస రావు(దొడ్డిపట్ల), శ్రీధర్ బాబు(నెల్లూరు), చిత్రాడ కిషోర్ కుమార్(విజయవాడ), జగరాపు శంకరరావు(గజపతి నగరం), శ్రీకంఠస్ఫూర్తి (విజయవాడ), దుప్పటి రమేష్ బాబు( నెల్లూరు), ధవళేశ్వరపు రవికుమార్(విశాఖ పట్నం), డాక్టర్ కోరుప్రోలు హరనాథ్(హైదరాబాదు) లు వెయ్యి రూపాయిలు నగదు, జ్ఞాపిక, శాలువా అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పోటీల్లో విజేతల కవితలతో ప్రచురించి ఎక్స్ రే కవితా సంపుటిని ఇంతియాజ్ ఆవిష్కరించారు. వేదికపై శ్రీశ్రీ సాహిత్యానిధి సింగంపల్లి అశోక్ కుమార్, హెచ్ఆర్పిఎస్ నేషనల్ కమిటీ కంచర్ల ముత్యప్రసాద్, కవి కె వి శ్యాంసుందర్, నందనోదయ ప్రసంగించారు. న్యాయనిర్ణేత, కవి, జర్నలిస్ట్ సర్వజిత్ బహుమతి కవితలను విశ్లేషించారు. విజేతలైన కవులు తమ స్పందన వినిపించారు. సభ ప్రారంభంలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. సంస్థ కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య, కందికొండ రవికిరణ్, పొత్తూరి సీతారామారావు, బి వసంత కుమార్, కొల్లూరి కనకవల్లి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# విజయవాడ ఠాగూర్ లైబ్రరీలో ధ్యాన శిక్షణ

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం ధ్యానం తరగతులు నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో ధ్యానంను భాగం చేసుకో వాలని, ధ్యానం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగు తుందని ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ప్రతీ రోజు కనీసం 5 నిమిషాలు చేయాల న్నారు. ఇకపై గ్రంథాలయంలో నిర్దిష్ట సమ యాల్లో ధ్యాన్య శిక్షణా తరగతులు నిర్వహి స్తామన్నారు.ఈ సందర్భంలోనే ఆర్అండ్‌బీ ఇంజినీర్లు ఎం.హరిబాబు, శశిరేఖ, ప్రోత్సాహంతో 100మంది విద్యార్థులకు శాశ్వత సభ్యత్వం కల్పించినట్లు తెలిపారు. బిషప్ హాజరయ్యా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధా నోపాధ్యాయురాలు నిర్మలమా విద్యార్థులకు పుస్తక పఠనం పెంపొందించుట కొరకు మాకు కొన్ని పుస్తకాలు తమ గ్రంథాలయం నుంచి ఇవ్వ గలరు అని కోరామన్నారు. ఈ విషయం హరి బాబు దంపతులకు తెలియజేయగా లైబ్రరీకి ఎంతో ప్రోత్సాహం ఇస్తున్న దంపతులు వెంటనే వందమంది విద్యార్థులకు తాము శాశ్వత సభ్యత్వం కడతామని ముందుకు వచ్చార న్నారు.

# తిరుపతిలో ప్రశాంతంగా గణేశ విగ్రహాల నిమజ్జనాలు

**తిరుపతి,ఆగస్టు 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు వినాయకసాగర్‌లో వందలాది విగ్రహాలు ప్రశాంతంగా నిమజ్జనం చేశారు. తిరుపతిలోని వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ రామకిశోర్ సిబ్బందితో,వినాయక కమిటీ సభ్యులు ఉదయం నుండి సాగర్‌కెళ్ళే మార్గాల్లో ప్రత్యేక శిబిరాల నుండి ప్రశాంత నిమజ్జనానికి సహకరించారు. ఆయా విగ్రహాల మండపాల కమిటీలకు నిర్వాహకులకు ముందుగానే సూచించిన రూట్‌మ్యాప్,సమయం మేరకు విగ్రహాలను నిమజ్జనానికి భక్తిశ్రద్ధలతో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో తరలించారు. యువత నృత్యాలు చేస్తూ డ్రమ్స్ వాయిస్తూ జై బోలో గణేశ్‌మహారాజ్ కీ జై ..బై గణేశ్ అంటూ క్రమపద్ధతిలో నిమజ్జనం చేశారు.వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గోపీనాథరెడ్డి, భాస్కర్‌నాయుడు, నవీన్‌కు


**ALL INDIA COUNCIL FOR TECHNICAL EDUCATION**
(A Statutory Body of the Government of India)
Nelson Mandela Marg, Vasant Kunj, New Delhi-110070
Ph. No.: 011-29581000, Website:www.aicte.gov.in
Government of India

**AICTE POST GRADUATE (PG) SCHOLARSHIP SCHEME 2025-26**

Online proposals are invited from **AICTE approved Institutions** for the **Post Graduate Scholarship** through DBT to the students admitted in **AICTE approved Institute/programs and within approved intake** of M.E./M.Tech./M.Des. for the 1st year students of the academic year 2025-26 having gained qualifying marks with valid GATE/CEED score.

Detailed advertisement having guidelines/instructions/FAQs and procedure for online registration and eligibility of the student is available at link: **https://pgscholarship.aicte.gov.in/**

All eligible students are informed that the AICTE PG Scholarship Portal will be opened on **1st September, 2025** and they can upload their information on the AICTE PG portal by **15th December, 2025**. Also it is requested to the institutions shall complete the procedure of student documents verification on or before **31st December, 2025** on AICTE PG Scholarship portal.

**Advt. No.**
SAGB (StdC)/AICTE/08(02)/2025
cbc21300/12/0010/2526
**Member Secretary**
**AICTE**

వార్త


ఎక్కువ గమనించడం, ఎక్కువ బాధలను అనుభవించడం, ఎక్కువ అధ్యయనం చేయడం ఇవి అభ్యసనకు మూడు ముఖ్య స్తంభాలు.

-ఎమర్సన్

# మత్తుపై చేతల్లో చూపాలి


మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారితీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని, ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు సెలవిస్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో ఈ మహమ్మారి యేడాదికి యేడాది విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇటీవల కాలంలో పదహారు, పదిహేడేళ్ల పిల్లలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. మరోవైపు నేరాల సంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతున్నారు. అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా డాక్యుమెంట్ల ద్వారా జరిగిన మత్తుమందుల వ్యాపారంలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతానికిపైగా పెరిగిపోయినట్లు చెప్తున్నారు. అందులో చైనా తర్వాత భారత్‌దే అగ్రస్థానం. భారత్‌లో రెండు దశాబ్దాల క్రితం కోటి డెబ్బైలక్షల మంది మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదకొండు కోట్లకుపైగా చేరుకున్నదని అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. మత్తుమందుల వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులపై ఖర్చు పెడుతున్నారనే అంచనాలు వెలువడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. ఇంకొకపక్క గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలో ఖమ్మం, వరంగల్ తదితరజిల్లాల్లో అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు విస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. ఇక విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ అటు ఆంధ్రప్రదేశ్‌కు ఇటు తెలంగాణకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముంద్రపోర్టులో ఇరవైఒక్కవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినప్పుడు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో కొందరిని అదుపులోకి తీసుకొని విచారించారు. మత్తు మందు సరఫరా కోట్ల డాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాదసంస్థలకే చేరుతుందని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీర్ ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరా దారులకు గట్టి సంబంధమే ఉన్నట్లు బయటపడింది. అయితే పట్టుబడుతున్నవి వందోవంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడంవల్ల ప్రపంచ వ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు, ఉగ్రవాదులు మాదకద్రవ్యాల ఉత్పత్తి,రవాణాను వ్యాపారంగా మలుచుకుంటున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకొని మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకుంటున్నారు. భారతదేశంలో ఈతరహా మందులు పెద్దమొత్తంలో ఉత్పత్తి అవుతున్నట్లు సమాచారం. అందుబాటులోకి వస్తున్న ఆధునిక, సాంకేతికపరిజ్ఞానాన్ని ఈ మత్తుమందు వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే 'క్రిప్టో కరెన్సీ' వాడకం సైతంపెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండా పోయింది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా వాడకందార్లు నమ్మకం ఉన్నవ్యాపారులనే సంప్రదించే వారు. మత్తుమందు తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెచ్చి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్న నిఘా విభాగం అధికారులు కన్నువేయడంతో ఎక్కడో ఒకదగ్గర దొరికిపోయేవారు. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. ఇండియాలో మారుమూల ప్రాంతాల్లో కూర్చొని మత్తుమందు వ్యాపారికి ఆర్డర్ ఇవ్వవచ్చు. మత్తు మందు రవాణా, చెల్లింపు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. తాజాగా మట్టిగాజులు, డిక్షనరీలు పార్సిల్లో డ్రగ్ పెట్టి సరఫరా చేస్తున్న విషయం హైదరాబాద్‌లో బయటపడింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పది కొరియర్ సంస్థల ద్వారా యేడాదిలో వందకోట్ల రూపాయలకుపైగా విలువైన డ్రగ్స్‌ను దేశవ్యాప్తంగా తరలించినట్లు వెలుగుచూసింది. హైదరాబాద్‌లోని ప్రముఖప్రతిష్టాకరమైన యూనివర్సిటీ విద్యార్థుల డ్రగ్స్ దందా బట్టబయలు అయింది. సరఫరాలో పాలుపంచుకున్న ముగ్గురు విద్యార్థులతోసహా మరొక ప్రైవేట్ వ్యక్తిని కూడా దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇలా నిత్యం ఎక్కడో ఒక చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు ప్రపంచవ్యాప్తంగా మూడు, నాలుగువేల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల వ్యాపారం జరుగుతున్నది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి అదుపు తప్పుతున్నదేమోననిపిస్తున్నది. పట్టుబడిన కేసు ల్లో కూడా పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, లేక చట్టంలో ఉన్న లొసుగులో ఏమోకానీ జైలు నుంచి బయటకు వచ్చినవారు తిరిగి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ఏదిఏమైనా మానవ జీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది.

మన ఆలోచనలు నాణ్యమైనవైతే మన మానసిక ఆరోగ్యం చక్కగా ఉంటుంది.



షేక్‌స్పియర్

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



ప్లినీ

## ప్రజావాక్కు



### పెద్దలు ఆలోచించాలి

ఉపరాష్ట్రపతిగా మాజీ జడ్జి పోటీయే సరికాదని మాజీ ప్రధానన్యాయమూర్తులు జస్టిస్ పి.సదాశివం, జస్టిస్ రంజన్ గొగోయ్‌తో పాటు 56 మంది విశ్రాంత న్యాయమూర్తులు తీవ్ర అభ్యంతరం వెలుబుచ్చారు. రిటైరైన తరువాతసదాశివం కేరళ గవర్నరయ్యారు. గొగోయ్ రాజ్యసభ మెంబరయ్యారు కదా. అవి మరచిరెడ్డి మీద విరుచుకుపడడం ఎందుకు? మరొక వాస్తవం ఏమంటే 1967లో సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి కోకా సుబ్బారావు గారు తన పదవికి రాజీనామా చేసి భారత దేశ అధ్యక్షునిగా పోటీ చేసారు. 1982 లో సుప్రీంకోర్టు జడ్జి హెచ్.ఆర్. ఖన్నాగారు కూడా దేశ ప్రధమ పౌరుని పదవికి పోటీ చేసారు. అలాగే 1969లోసి.జె.ఐ.గా ఉన్న హిదయతుల్లా గారు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవిని అలంకరించ లేదా? ఇప్పుడు విపక్ష కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ చేయడం సరికాదనడం అనేక కేసులను పర్యవేక్షించి తీర్పులిచ్చిన వారికిది తగునా? విజ్ఞులు ఆలోచించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### చరిత్రాత్మక మలుపు

చైనా, రష్యా,బ్రెజిల్ దేశాలు అమెరికా వాణిజ్య యుద్ధానికి ఎదురు నిలుస్తున్న వేళ, భారత్ కూడా వెనకడుగు వేయకపోవడం విశేషం. ట్రంప్ చూపిస్తున్న వ్యతిరేకత రాజకీయ అహంకారంపైనే ఆధారపడినట్లు భారత్– పాకిస్థాన్‌మధ్య యుద్ధాన్ని తానుఆపినట్టన్న అతని వ్యాఖ్యలను రెండు దేశాలు ఖండించడం నిరూపిస్తోంది. తక్షణ ప్రభావం ప్రతికూలమైనా, దీర్ఘకాలంలో ఈఆంక్షలు భారత్‌ను ఆత్మనిర్భర్ దిశగా నడిపిస్తాయి. స్వదేశీ పరిశ్రమలు, రైతు ఆధారిత ఉత్పత్తులు బలపడతాయి.

- సి. హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అన్ని రాష్ట్రాలకు మిజోరం ఆదర్శం

మిజోరం రాష్ట్రంలో ఉన్న భిక్షాటకులను పూర్తిగా ఆ పని నుండినిరోధించి వారికిప్రత్యేకంగా పునరావాసం కలిగిస్తూ ఏర్పాట్లు చేస్తూ కొత్త చట్టం చేశారు. ఇది మంచిదే. చట్టం వల్ల, దాని అమలు,పునరావాసం బట్టి మార్పులు వస్తాయి. ఏ ఆధారం లేని వ్యక్తులు అలా మారుతున్నారు. అది వారికీ, సమాజానికి చిన్నతనమే. కావున తగిన పునరావాస ఏర్పాట్లుఉంటే, కచ్చితంగా ఈ ఆలోచన గొప్పదే.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### డీఎస్సీ ఎంపిక జాబితా విడుదల చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం డీఎస్సీ 2025 సెలెక్షన్‌కు సంబంధించి ఎంపికయిన అభ్యర్థులకు వ్యక్తిగతంగా ఆన్లైన్లో కాల్ లెటర్లు డౌన్లోడ్ చేసుకునేలా చేసారు. అందరికీ ఒకేసారి అందరికీ కాల్ లెటర్స్ డౌన్లోడ్ చేసుకునే ఏర్పాటు జరగలేదు. కొందరు మెరిట్ మార్క్స్ వచ్చినప్పటికీ కాల్ లెటర్స్ రాక ఆందోళన చెందారు. అభ్యర్థులను గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టారు. అధికారులు సరైన విధానంలో స్పందించడం లేదు. కనీసం వెరిఫికేషన్ జాబితాలు కూడా అందరికీ అందుబాటులోకి ఉంచకపోవడంతో డిఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. డిఎస్సీ నియామకాలకు సంబంధించి ఎంపిక జాబితా ప్రకటించి ఉంటే ఈ పరిస్థితులు ఎదురయ్యేవి కావు. గతంలో డిఎస్సీ ఎంపిక జాబితా ముందుగా విడుదల చేసి తర్వాత సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ జరిగేది. కానీ నియామకాలకు సంబంధించి గతంలో లాగా ఎంపిక జాబితా విడుదల చేయలేదు.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### సరదా వెనుక దాగిన సవాళ్లు

ఆధునిక డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ గేమ్స్ అనేవి కోట్లాది యువతను ఆకర్షిస్తున్న వినోద వేదికలుగా మారాయి. పబ్జ్, ఫైర్, మిన్ క్రాఫ్ట్, వంటి గేమ్స్ కేవలం ఆటలు మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో మల్టీబిలియన్ డాలర్ల పరిశ్రమగా ఎదిగాయి. ఆధునిక గ్రాఫిక్స్, శబ్ద ప్రభావాలు, రివార్డ్స్, లీడర్ బోర్డ్స్ వంటిఅంశాలు యువతను మరింతగా ఆకట్టుకుంటున్నాయి. కానీవినోదం వెనుకదాగిఉన్న మానసిక,శారీరక, సామాజిక ప్రమాదాలను సమాజం సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ గేమ్స్ ప్రారంభంలో వినోదం కోసం ఆడినా, తరువాత అవి వ్యసనంగా మారుతున్నాయి.

- వెంకటరమణ, గిలకత్తుల

### హామీలు పత్రికల ప్రకటనల వరకేనా?

పశ్చిమగోదావరి జిల్లాఅత్తిలి మండల పరిధిలోని 'ఊరదాళ్ళ పాలెం' గ్రామ ప్రధాన రహదారి మీదుగా రహదారుల మరమ్మతులికి రూ.3.50 కోట్లు మంజూరైనట్లు, టెండర్లు పిలిచి రోడ్లు మరమ్మతులు చేపడతామని జిల్లా కలెక్టర్ జూలై 17న పత్రికల ముఖంగా తెలిపారు. కలెక్టర్ హామీ ఇచ్చి నెల పైనే గడిచినా హామీలు పత్రికా ప్రకటనల వరకే గానీ ఆచరణకు నోచుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో గోతుల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గ్రామీణ వ్యవస్థకు ఆధునిక టెక్నాలజీ వరమే

**కాలంతో పాటు వస్తున్న మార్పులతో ఆధునిక టెక్నాలజీ గ్రామీణ జీవన విధానాలపై వ్యవసాయ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల పరికరాల కొనుగోలు, విని యోగం గ్రామీణులకు, గ్రామీణప్రాంత చిన్నకారు సన్నకారు రైతులకు ఆర్థిక భారం కలగకుండా టెక్నాలజీ మరింత సుల భతరంగా అందుబాటులోకి వచ్చేవిధంగా ఉండాలని కోరు కునే రైతాంగం లేకపోలేదు. ఏది ఏమైనా గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక టెక్నాలజీ ప్రభావం గ్రామీణ జీవన ఆర్థిక సామాజిక అంశాలపై ప్రభావితం చూపెడుతున్నప్పటికీ, గ్రామీణ ప్రజల్లో ఆర్థికంగా నిలదొక్కుకొని ఉన్న రైతాంగం మాత్రం ఆధునిక యంత్ర పరికరాలపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నప్పటికీ పేద మధ్యతరగతి గ్రామీణ రైతాంగం కూడా ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

ప్రపంచీకరణ నేపథ్యం జీవన విధానాల్లో వస్తున్న మార్పులు, ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేరుగా గ్రామీణ వ్యవస్థపై ప్రభావితం చూపిస్తున్నాయి. గ్రామీణ జానపద, సంస్కృతి సంప్రదాయాలపై ఆధునిక టెక్నాలజీ తీరు తెన్నెలు క్రమక్రమంగా పెరుగుతూ, గతంతో పోలిస్తే ప్రస్తుతం టెక్నాలజీపై ఆసక్తి చూపుతున్న గ్రామీణ జీవన విధానంలో పెనుమార్పులు కనిపిస్తున్నాయి. సాంకేతికత పరిజ్ఞానం, మానవుని అవసరాలకు కావలసిన పనులను సరళీకృతం చేయడానికి అవసరమైనప్పటికీ, ప్రత్యక్ష భౌతిక మానవ సంబంధాల మధ్య తీవ్ర అగాధాన్ని పెంచుతుందని అనిపిస్తుంది. మితిమీరిన సాంకేతికత తరచుగా మానవ జీవన విధానాలపై ప్రభావితం చూపిస్తుంది అనే వాదనలు బలంగా వినిపిస్తున్నప్పటికీ రాను రాను మానవుడు ప్రతి చిన్న విషయానికి సాంకేతికత మీదనే ఆధారపడే పరిస్థితులు వస్తుండటం, సహజ సిద్ధమైన మానవమేధస్సు స్వయంగా ఆలోచించే ధోరణి కుదించకపోయేపరిస్థితి వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదనే భిన్న వాదనలు సమాజంలో తెరపైకి వస్తున్నాయి. కంప్యూటర్లు సెల్‌ఫోన్లు నూతన సాఫ్ట్‌వేర్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి టెక్నాలజీ ఆధునిక మానవుని అవసరాలకు ఉపయుక్తంగాఉన్నప్పటికీ, భవిష్యత్ తరాల్లో వాటి ఆధిపత్యమే మానవ జీవన విధానాలపై ఒత్తిడి పెంచేవిధంగా ఉంటుందేమో అనే సంశయం అన్నిరంగాల్లో విస్తరించిన టెక్నాలజీ వినియోగం తీరు పరిశీలిస్తే అవగతం కాకమానదు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో మారుమూల గ్రామాలకు సైతం సమాచార వ్యవస్థ దూసుకుపోతుంది. వివిధ మాధ్యమాలు సాంకేతిక పరికరాలు నేటి గ్రామీణ జీవనశైలిని ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామీణ జీవన విధానాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో రచ్చబండల దగ్గర సమావేశాలు, ఆత్మీయ పలకరింపులు కలుపుగోలుతనం లాంటి మానవ సంబంధాలు చాలావరకు క్రమక్రమంగా తొలగిపోతున్నాయా అనే సంశయం నేటి గ్రామీణ జీవన విధానాల్లో గోచరిస్తుంటుంది. దీనికి కారణం ప్రధానంగా విరివిగా ఆధునిక టెక్నాలజీ వినియోగాన్ని గ్రామీణులు అన్నిరంగాల్లో ఉపయోగించుకోవడం వలన గ్రామీణ వ్యవస్థలో మానవ సంబంధాల మధ్య దూరం పెరుగుతుందా అనే సంశయం కలగక మానదు. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామీణులు ఎక్కువగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే కంప్యూటర్లు సెల్‌ఫోన్లు ఇంటర్నెట్ లాంటి సాంకేతికతను వినియోగిస్తుండడంతో ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా అధిక సమయాల్లో వివిధ ఆధునిక సాంకేతిక మధ్యమాలతో అనుబంధాన్ని పెంచుకుంటున్న గ్రామీణులు ఎక్కువగా సెల్ఫోన్ టెక్నాలజీతో దృశ్య శ్రవణ ఆధారిత సంభాషణలకే పరిమితం అవుతున్నారేమో అనిపిస్తుంది. ప్రత్యక్ష మానవ అవసరాల్లో టెక్నాలజీ ఎంతగానో సహకరిస్తున్నప్పటికీ, సహజ సిద్ధమైన మానవ జీవనశైలితో టెక్నాలజీ విడదీయరాని బం



ధంతో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోకి వేగంగా పురోగమిస్తుండడం విశేషం. తరచుగా యంత్ర పరికరాలతో వస్తువులు తయారు కావడం, రెడీమేడ్ వస్తువులు ఆన్‌లైన్ అమ్మకాలు, గ్రామాల్లోకి చొచ్చుకు రావడంతో కులవృత్తుల ఆర్థిక స్థితిగతులు క్రమంగా తగ్గిపోవడం లాంటి పరిస్థితుల్లో దారిద్ర రేఖకు దిగువన ఉన్నటువంటి గ్రామీణ కులవృత్తుల వారు ఎక్కువగా బ్రతుకుతెరువు కొరకు పనులు వెతుక్కుంటూ వేరే ప్రాంతాలకు వలసలుగా బయలుదేరుతున్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీ ప్రభావం కూడా ప్రసరిస్తూనేఉంది. వ్యవసాయదారులు చాలావరకు ఆధునిక పోకడలతో యంత్రాలు, సాంకేతికతను ఉపయోగించుకొని పాత పద్ధతులకు భిన్నంగా వ్యవసాయం చేస్తూ ఉండడం గ్రామీణ వ్యవస్థలో సాధారణంగా మారిపోయింది. గ్రామీణ ప్రాంతాల్లోని ఎక్కువగా సంపన్నులైన వారే అధికంగా యంత్ర పరికరాలను టెక్నాలజీని వ్యవసాయ రంగంలో ఉపయోగిస్తుండడంతో ప్రత్యామ్నాయంగా వ్యవసాయంలో కూలీలు అవసరం తక్కువైపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ పనులు తగ్గిపోతున్నాయి. తద్వారా గ్రామాల్లోని ఆర్థికపరిస్థితులు సరిగాలేని జనాలు కావాల్సినంత పని దొరకకపోవడంతో వ్యవసాయేతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలసలు వెళ్తున్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లు, కాటన్ పిక్కింగ్, రోబో సిస్టం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి అనేక సాంకేతిక ఆధునిక యంత్ర పరికరాలు వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంలో రైతులకు అధికంగా మేలు జరుగుతుండటం ఒక ఎత్తుఅయితే, దైనందిన గ్రామీణ జీవన విధానంలో టెక్నాలజీ ఆధారిత వ్యవసాయ సాగు జరుగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఆధునిక యంత్రాల వినియోగంపై రైతులకు నిర్దిష్టమైన శిక్షణను అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత గోచరిస్తుంది. పరిశ్రమలు ఆధునీకరించబడి వస్తుఉత్పత్తి అధికం కావడంతో నేటి గ్రామీణ వ్యవస్థలోకి విరివిగా కంపెనీ వస్తువులు, రెడీమేడ్ వస్తువులు రావడం స్థానిక గ్రామీణ వనరులను తగ్గించిందని చెప్పవచ్చు. గ్రామీణులు ఇలాంటి వస్తువులపై ఆకర్షితులవుతున్నారు క్రమంగా కులవృత్తుల వారికి పనులు తక్కువైపోయి చేసిన పనికి గిట్టుబాటు ధర లేకపోవడం ఆధునికరించబడిన పరిశ్రమలలో పనుల కొరకు గ్రామీణులు పట్టణాలకు వలస వెళ్తున్న దృశ్యాలు గ్రామీణ ప్రాంతాల్లో సర్వసాధారణమైపోతున్నాయి. కాలంతో పాటు వస్తున్న మార్పులతో ఆధునిక టెక్నాలజీ గ్రామీణ జీవన విధానాలపై వ్యవసాయ రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాల పరికరాల కొనుగోలు, వినియోగం గ్రామీణులకు, గ్రామీణప్రాంత చిన్నకారు సన్నకారు రైతులకు ఆర్థిక భారం కలగకుండా టెక్నాలజీ మరింత సులభతరంగా అందుబాటులోకి వచ్చేవిధంగా ఉండాలని కోరుకునే రైతాంగం లేకపోలేదు. ఏది ఏమైనా గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక టెక్నాలజీ ప్రభావం గ్రామీణ జీవన ఆర్థిక సామాజిక అంశాలపై ప్రభావితం చూపెడుతున్నప్పటికీ, గ్రామీణ ప్రజల్లో ఆర్థికంగా నిలదొక్కుకొని ఉన్న రైతాంగం మాత్రం ఆధునిక యంత్ర పరికరాలపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నప్పటికీ పేద మధ్యతరగతి గ్రామీణ రైతాంగం కూడా ఆధునిక టెక్నాలజీని అంది పుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. •

# ర్యాగింగ్ 'భూతా'నికి వైద్యం చేయలేమా?

జి. అజయ్ కుమార్


తెలుగు రాష్ట్రాల్లో విద్యా ప్రాంగణాల్లో మళ్లీ ర్యాగింగ్ భూతం చాప కింద నీరులా విస్తరిస్తుంది. ఇటీవల నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో, పల్నాడు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోటుచేసుకున్న సంఘటనలు సీనియర్స్ జూనియర్స్‌పై వ్యవహరించిన తీరు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. విద్యాలయం అనగానేస్నేహం, విజ్ఞానం, నమ్మకం, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకాలు గుర్తొచ్చేలా ఉండాలి. కానీ భయం, అవమానం, ఆత్మనూన్యత భావం, కన్నీళ్లు కాదు. అది విద్యాసంస్కృతికి మచ్చలా మారుతుంది. విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తుంది. కొంత మంది సీనియర్లు ర్యాగింగ్‌ను ఇప్పటికీ సరదాగా తీసుకుంటున్నారు. ఇంటరాక్షన్ పేరుతో జూనియర్లతో శాడిస్ట్ లాగా జుగుప్సాకరంగా ప్రవర్తిస్తున్నారు. కానీ వాస్తవానికి అది మానసిక హింస, శారీరక దాడి, సామాజిక అవమానం, చాలా పెద్ద నేరంగా పరిగణించబడుతుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం దేశంలో వందల కొద్దీ ర్యాగింగ్ కేసులు నమోదవుతున్నాయి. చాలా కేసులు పోలీస్ స్టేషన్లలోకి రాకుండానే ఆగిపోతున్నాయి. గత పది సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా సుమారు 200 మంది విద్యార్థులు ర్యాగింగ్ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అదే సమయంలో వేలాది మంది విద్యార్థులు మానసిక ఒత్తిడితో చదువును మధ్యలోనే మానేయాల్సి వచ్చింది. ఇంత పెద్ద నేరాన్ని సరదాగా తీసుకోవడం సమాజానికి అస్సలు మంచిదికాదు. ఇది జూనియర్స్‌తో పాటు సీనియర్స్ భవిష్యత్తును కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. పాఠశాలల నుండి విలువలతో కూడిన విద్య అందకపోవడం, తల్లిదండ్రులు పిల్లలకు సామాజిక విలువలు నేర్పకపోవడం, పక్కవాళ్లతో ఎలా మెలగాలో చెప్పకపోవడం, మితిమీరిన స్వేచ్ఛ ఇవ్వడం వంటివి వారి వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేస్తాయి. కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలున్నా వాటి అమలు సరిగా లేకపోవడం కళాశాల యాజమాన్యాలు చూసి చూడనట్టు వదిలివేయడం, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వంటివి చట్ట అమలు బలహీనత వుండడం, ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించకపోవడం వంటివి. ఇంకా ర్యాగింగ్ సాధారణమైన విషయంగా నేటి సమాజం తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల భావించడం వంటివి కూడా దీనికి కారణంగా ఉన్నాయి. ఇలా అన్ని వర్గాలు మౌనంగా ఉండటంతో ర్యాగింగ్ అనే రాక్షసం మళ్లీ మళ్లీ తలెత్తుతోంది. సీనియర్లు అంటే జూనియర్లకు దారి చూపే మార్గదర్శకులు. ప్రోత్సహించే వారు, స్నేహ హస్తం అందించేవారు, భరోసా కల్పించేవారు, కానీ నేటి పరిస్థితుల్లో కొందరు సీనియర్లు జూనియర్లను భయపెట్టడమే తమ గౌరవంగా భావిస్తున్నారు. అది సీనియారిటీ కాదు వారి దురహంకారం. జూనియర్ల భవిష్యత్తు సీనియర్ల చేతుల్లో ఉంటుంది వారు మార్గదర్శకులుగా ఉండాలి. అందుకే సీనియర్ విద్యార్థులు తమ బాధ్యతను మరచిపోకూడదు. సుప్రీంకోర్టు ఇప్పటికే ర్యాగింగ్‌ను నేరంగా ప్రకటించింది. యూజీసీ 2009 ఆంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్ల ప్రకారం ర్యాగింగ్ చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ కేసు తప్పదు. కళాశాల నుంచి బహిష్కరణ తప్పదు, స్కాలర్‌షిప్ రద్దు చేయబడుతుంది. ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, హెల్ప్‌లైన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. కానీ అసలు సమస్య అమలులోనే ఉంది. కొన్ని కళాశాలలు కమిటీలు పేరుకే ఉంటాయి. కానీ అవి పనిచేయవు. ర్యాగింగ్ ఫిర్యాదులు బయటపడితే కళాశాల పేరు చెడిపోతుందనే భయంతో వాటిని దాచేస్తారు. ఇదే ఇంకా ర్యాగింగ్ పెరగడానికి కారణం అవుతుంది. కళాశాలల్లో జీరో టాలరెన్స్ పాలసీని కఠినంగా అమలు చేయాలి. సి సి టీవీ పర్యవేక్షణ తప్పనిసరి. సీనియర్లు భయాన్ని కలిగించడం కాదు భరోసా ఇవ్వండి. సీనియారిటీ మార్గదర్శకత్వంలో, భరోసాని కల్పించడంలో ఉంటుందనే విషయం గుర్తుంచుకోవాలి. జూనియర్లు ర్యాగింగ్ ఎదురైతే మౌనంగా ఉండకుండావెంటనే సంబంధిత అధికారులకు, తల్లిదండ్రులకు తెలియచేయడం, హెల్ప్‌లైన్‌కి ఫిర్యాదు చేయడం చేయాలి. తల్లిదండ్రులు, సమాజం పిల్లల్లో ధైర్యం నింపాలి. ర్యాగింగ్‌ను సహించరాదని స్పష్టంగా నేర్పాలి. ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయాలి. •

# అంగడి సరుకుగా మారుతున్న అమ్మతనం



మేకిరి దామోదర్

ఆధునిక సమాజం వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక బాధ్యతల మధ్య ఎంతగానో నలిగిపోతుంది. నిజమైన స్వేచ్ఛకి పరిమితులుంటాయి. అవి లేని దాన్ని విశృంఖలత్వం అంటారు. ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. దానితో ప్రాణం తీయవచ్చు. శస్త్రచికిత్స చేసి ప్రాణం కాపాడవచ్చు. సామాజిక బాధ్యతలు గల పాలకులు, డాక్టర్లు ఆధునిక సాంకేతిక ఫలాలు సామాన్యుడి వికాసానికి, సామాజిక విలువలు పెంచినప్పుడే దానికి సార్థకత. దేశవ్యాప్తంగా, అలాగే రాష్ట్రంలో అబార్షన్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సృష్టికి ప్రతి సృష్టి చేసే అమ్మతనం పేగు బంధాన్ని తెంచేసుకుంటోంది!. మారుతున్న సామాజిక పోకడలు పాశ్చాత్య సంస్కృతి, భయమో, భారమో, బాధ్యతారాహిత్యమో గర్భస్థ శిశువుల్ని తల్లులు కడుపులోనే చిదిమేస్తున్నారు. ఆధునిక ఆహారపు అలవాట్లు, ఉరుకు పరుగుల ఒత్తిడిలో, ఆధునిక సామాజిక పోకడలతో ఓవైపు మహిళల్లో పునరుత్పత్తి శక్తి సన్నగిల్లుతోందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఆధునిక టెక్నాలజీతోమారుతున్న ఆలోచనలతో గర్భిణులు బిడ్డల్ని వద్దనుకునే కారణాలు అనేకం!. ఈ తరహా పెడధోరణులు సమాజంలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఓవైపు భారతదేశంలో ఉత్తరాది, దక్షిణాది ఆధిపత్య రాజకీయాల్లో ఉత్తరాది పెత్తనం పెరిగిపోతుందని, దక్షిణాది రాష్ట్రాల్లో జనాభాను పెంచాలని ఆయా ప్రభుత్వాలు ప్రజల్ని కోరుతున్నాయి. గతంలో కుటుంబ నియంత్రణ పాటిస్తే ఇచ్చిన ప్రయోజనాల కంటే ఎక్కువమంది పిల్లల్ని కంటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు కల్పిస్తామని హామీలు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో పెరుగుతున్న అబార్షన్లు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా 2020-21లో తెలంగాణలో 2,282 అబార్షన్లు నమోదయ్యాయి. 2024-25 నాటికి ఈ సంఖ్య పదిరెట్లు పెరిగి 16,059 అబార్షన్లు జరిగినట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఈ లెక్కలన్నీ పార్లమెంటులో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోనే హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం(హెచ్ఎంఐఎస్) వెల్లడించింది. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన ఐదేళ్లలో అబార్షన్లు నాలుగు రెట్లు పెరిగాయి. ఈ రాష్ట్రంలో 2020-21 ఆర్థికసంవత్సరంలో 2,282అబార్షన్లు జరగగా 2024-25 నాటికి ఈ సంఖ్య10,676కు పెరిగింది. దేశవ్యాప్తంగా అబార్షన్లు అధికంగా జరిగిన టాప్5 రాష్ట్రాల వివరాలను హెచ్ఎంఐఎస్ ప్రకటించింది. అబార్షన్లలో మహారాష్ట్ర మొదటి స్థానంలోఉంది. ఈ రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,07,019 అబార్షన్‌లు జరిగాయి. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు 1,01,414, అస్సాం 76,642, కర్ణాటక70,241, రాజస్థాన్ 53,714 ఉన్నాయి. అయితే ఈ అబార్షన్ల వెనక అనేక విషాద ఘటనలు ఉన్నాయి. మెడికల్ అన్‌ఫిట్‌తో అబార్షన్లు కావడం వేరు, ఉద్దేశ్యపూర్వకంగా గర్భవిచ్ఛిత్తి చేయించుకోవడంవేరు. సమాజంపై ముఖ్యంగా మహిళల మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితులపై అబార్షన్లు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి.



అబార్షన్లకు కారణాలు పరిశీలిస్తే, యువతలో మారుతున్న ఆలోచనా ధోరణి, ఆర్థిక స్వేచ్ఛ, కోలివింగ్ లాంటి పాశ్చాత్య సంస్కృతి ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. అదే సమయంలో తెలిసి తెలియని వయసులో మైనర్ బాలికలు గర్భం దాల్చడం, పరువుపోతుందనే భయంతో తల్లిదండ్రులు కులపంచాయతీలు పెట్టి గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్లు చేయించడం ఇంకా కొనసాగుతోంది. మరోవైపు ఆదివాసీ గిరిజన ప్రాంతాల మహిళలకు సరైన వైద్యసౌకర్యాలు లేకపోవడం, పౌష్టికాహారం అందకపోవడం వంటివి కూడా అబార్షన్ల పెరుగుదలకు కారణమవుతున్నాయి. మరోవైపు ఆర్థిక భద్రత ఉన్నవారు, ఇప్పట్లో సంతానం వద్దనుకునే దంపతుల సంఖ్య పెరిగిపోతుంది. ఉన్నంతకాలం ఎంజాయ్ చేద్దాం అనే ధోరణి ప్రబలుతోంది. గర్భం దాల్చినట్టు తెలియగానే అబార్షన్ చేయించుకుంటున్నారు. ఈ తరహా ధోరణులు సమాజంలో ఆందోళన కలిగించే అంశాలుగా మారుతోంది. ఈమధ్య మన రాష్ట్రంలో బయటపడ్డ అటు సరోగసీ ఇటు స్పెర్మ్ కలెక్షన్ యువతే లక్ష్యంగా వీర్యకణాల దందా స్పెర్మ్ ఇస్తూ డబ్బులు ఇవ్వ (తీసుకో)వడం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఐవీఎఫ్ సెంటర్లు తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ఉంది. ఇలా ఫెర్టిలిటీ సెంటర్లు పెట్టి స్పెర్మ్ కలెక్షన్ బ్యాంకులో అమ్మతనాన్ని అంగడి సరుకుగా మార్చేస్తున్నాయి. ఇక్కడ నోరూల్స్, నో హ్యూమానిటీ అంతా (ఓన్లీ)మనీ అన్నట్టుగా వసూళ్ల దందా కొనసాగుతోంది. పెరుగుతోన్న సంతానలేమి సమస్యతో ఐవీఎఫ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా పిల్లలు లేని దంపతుల తాపత్రయాన్ని ఆసరా చేసుకుని మోసాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో ఐయూఎఫ్, ఐవిఎఫ్ చికిత్సల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. కాస్త పేరు గాంచిన సెంటర్లు రెట్టింపుగా వసూలు చేస్తున్నాయి. సంతానలేమి దంపతులు చికిత్సలు, మందులు వాడినా ఫలితం లేకపోవడంతో చివరకు ఈ సెంటర్లు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఫెర్టిలిటీ సెంటర్లలో వీర్యకణాల బ్యాంకులను ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఇక్కడ సరిపోగా మిగిలిన వీర్యకణాలను ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దాంతో ఐవిఎఫ్ ట్రీట్మెంట్స్ తీసుకునేవారికే ఇప్పుడు అనుమానాలు వ్యక్తమయ్యేపరిస్థితులు వస్తున్నాయి. వారికి పుట్టిన బిడ్డలు నిజంగా వారికి పుట్టిన వారేనా! లేక వేరే డిఎన్ఏ ఉందా అని సందేహాలు వెంటాడుతున్నాయి. ఇలా ఒక సంస్థ చేసే తప్పుడు పనులతో చాలామంది తల్లిదండ్రుల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. పేద మహిళలను లక్ష్యంగా చేసుకొని సరోగసీ కోసం ఒప్పందాలు చేసినట్టు అప్పటి ఆరోపణలే, ఈమధ్య బయటపడిన సంఘటనలతో నిర్ధారించబడ్డాయి. మనదేశంలో సరోగసీ, స్పెర్మ్ సేకరణలకు నిర్దిష్టమైన చట్టాలు ఉన్నాయి. కమర్షియల్ సరోగసీ మన దేశంలో పూర్తిగా నిషేధం. కేవలం ఆల్ట్రా యిస్టిక్ సరోగసీ అంటే మెడికల్ ఖర్చులు, ఇన్సూరెన్స్ మినహా ఆర్థిక ప్రతిఫలం లేని సరోగసీ అనుమతి ఉంటుంది. అలాగే సరోగసీ మదర్ భారత్ పౌరులై ఉండాలి. 25నుంచి 35ఏళ్ల వయసు కలిగి ఉండాలి. ఇది ఒక్కసారి మాత్రమే సరోగెట్‌గా ఉండగలదు. విదేశీ జంటలకు మన దగ్గర అనుమతి లేదు. 30 ఏళ్లలోపు యువతీ యువకుల నుంచి సేకరించినఅండాలను, శుక్రకణాలను పిల్లల కోసం పరితపించే దంపతులకు అంటగడుతూ డబ్బులు సొమ్ము చేసు కుంటున్నారు. ఏఆర్‌టి చట్టం ప్రకారం, స్పెర్మ్ సేకరణ కోసం ఏ ఆర్‌టీ బ్యాంకులు నేషనల్ రిజిస్ట్రీఆఫ్ బ్యాంక్స్ అండ్ క్లినిక్స్‌లో రిజిస్టర్ అయి ఉండాలి. స్పెర్మ్‌డోనర్లు 21-55ఏళ్ల వయసు కలిగిఉండాలి. స్పెర్మ్‌నిల్వల కోసం క్రయోట్యాంకులు 196సీ వద్ద నిర్వహించబడాలి. ఒకవేళ ఈనిబంధనలను ఉల్లంఘిస్తే కనీసం10ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షలజరిమానా విధించవచ్చు. అయితే ఈ చట్టాలు కఠినంగా ఉన్నా సరైనపర్యవేక్షణ లేకపోవడంతో సరోగసీ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. ఈ సామాజిక రుగ్మతను నిర్మూలించుటకు ప్రజల్లో విస్తృత అవగాహన, చైతన్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. •

# భారత్‌పై ఆంక్షలు విధించండి..

## ఐరోపా యూనియన్‌ను కోరిన అమెరికా



**బ్రస్సెల్స్, ఆగస్టు 31:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని బూచిగా చూపి భారత్ పై భారీగా సుంకాల భారాన్ని మోపిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమలాగే భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని యూరప్ దేశాలను కోరినట్లు సమాచారం. ప్రస్తుతం భారత దిగుమతులపై అమెరికాలో 50 శాతం టారిఫ్‌లు అమలులో ఉన్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపకపోతే అమెరికా మాదిరిగానే భారత్‌పై సుంకాలను పెంచాలని ట్రంప్ యంత్రాంగం యూరప్ దేశాలను కోరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆంక్షలు విధించడంతోపాటు భారత్ నుంచి చమురు, గ్యాస్ కొనుగోలును నిలిపి వేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే విషయంపై చర్చించేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇటీవల ట్రంప్ భేటీ అయ్యారు. యుద్ధం ముగించేందుకు అగ్రరాజ్యాధిపతి తీసుకుంటున్న చర్యలకు కొంతమంది యూరోపియన్ నాయకులు మద్దతు పలికినట్లు సమాచారం. అయితే భారత్‌కు వ్యతిరేకంగా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలపై యూరోపియన్ దేశాలు మౌనంగా ఉన్నాయి. సుంకాలు విధించడాన్ని సమర్థించలేదు. అలా అని తప్పుబట్టలేదు. ఈ క్రమంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలని ట్రంప్ పరిపాలనాధికారులు కోరడం గమనించాల్సిన విషయం. భారత్ నుంచి చమురు, సహజ వాయువు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేయాలని, అమెరికా తరహాలో ఆంక్షలు విధించాలని శ్వేత సౌధం కోరినట్టు ప్రచారం జోరుగా సాగుతోంది. రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయని పక్షంలో రెండో దశ సుంకాలను విధించాలని కూడా సూచించినట్టు సమాచారం. తమపై 50 శాతం సుంకం విధించడాన్ని భారత్ తొలి నుంచీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. రష్యా చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తున్న చైనాను వదిలి తమపై సుంకాలు విధించడం ఏంటని భారత్ ప్రశ్నిస్తోంది. ఐరోపా దేశాలు కూడా రష్యా సహజవాయువును కొనుగోలు చేస్తున్న తీరును భారత్ లేవనెత్తింది. ఇక రష్యా ఉక్రెయిన్ యుద్ధం ముగించాలన్న ట్రంప్ ప్రయత్నాలకు కొందరు ఐరోపా నేతలు బహిరంగంగా మద్దుతు పలుకుతూ తెర వెనుక మాత్రం పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని శ్వేత సౌధం భావిస్తోంది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా మండిపడుతున్నా ఐరోపా దేశాలు మాత్రం మౌనం వహించాయి. ట్రంప్ సుంకాల విధింపునకు బహిరంగంగా ఎలాంటి మద్దతు ప్రకటించలేదు. 'ఐరోపా నేతల విషయంలో శ్వేత సౌధం సహనం నశిస్తోంది' అని ఓవల్ ఆఫీసు ఉన్నతాధికారి ఒకరు కామెంట్ చేశారు. మరింత మెరుగైన డీల్ కోసం వేచి చూడాలని ఉక్రెయిన్ అధ్యక్షుడిని తెర వెనక ఉండి ఐరోపా దేశాలు ప్రోత్సహిస్తున్నట్టు వైట్ హౌస్ వర్గాలు భావిస్తు న్నాయి. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో పాల్గొనేందుకు చైనాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చైనా, రష్యా అధ్యక్షు లతో ప్రత్యేకంగా చర్చలు జరిపే అవకాశం ఉన్న ట్టు తెలుస్తోంది. ఈ చర్చల్లో ట్రంప్ సుంకాలు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రధాన అంశాలుగా ఉండనున్నాయని సమాచారం.



# భారత్ క్వాడ్‌సదస్సుకు ట్రంప్ డుమ్మా..

## తాజా పరిణామాల నేపథ్యంలో మనసు మార్చుకొన్న అమెరికా అధ్యక్షుడు

**న్యూఢిల్లీ,ఆగస్టు 31:** అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్న నేపథ్యంలో న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన కథనాలు మరింత సంచలనంగా కలిగించాయి. భారత్‌లో పర్యటించాలన్న ప్లాన్‌ను ట్రంప్ తాజాగా పక్కన పెట్టేసినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. సెప్టెంబర్-డిసెంబర్ మధ్య కాలంలో క్వాడ్ సమావేశాల కోసం భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ గతంలో ప్రధాని మోదీకి చెప్పారట. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ ప్లాన్స్‌ను పక్కన పెట్టేశారట. అయితే, ఈ విషయమై అటు అమెరికా, ఇటు భారత్ స్పందించలేదు. త్వరలో భారత్ వేదికగా క్వాడ్ కూటమి శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఇక ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే అమెరికాలో క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ప్రతిష్టంభన నెలకొందని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. డొనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీల సంబంధాలు కూడా తిరోగమనంలో ఉన్నాయని పేర్కొంది. భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చానన్న ట్రంప్ ప్రకటనతో వివాదం ముదిరిందని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. 'తనే రాజీ కుదిర్చానని ట్రంప్ పదే పదే చెప్పడం ప్రధాని నరేంద్ర మోదీకి కోపం తెప్పించింది. ట్రంప్ తీరుతో మోదీ సహనం నశిస్తోంది' అని తెలిపింది. ఇక కెనడాలో ఇటీవల జరిగిన జీ7 సమావేశాలకు అటు ట్రంప్ ఇటు ప్రధాని మోదీ ఇద్దరూ హాజరయ్యారు. ఆ సందర్భంగా ఇద్దరి మధ్య సమావేశం కూడా జరగాల్సి ఉంది. అయితే, ట్రంప్ అత్యవసరంగా అమెరికాకు వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీతో దాదాపు 35 నిమిషాలపాటు ఫోన్ కాల్‌లో మాట్లాడారట. ఈ సందర్భంగా భారత్‌పాక్ మధ్య మూడోదేశం మధ్యవర్తిత్వం అంగీకరించబోమని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు తెలిసింది. నోబెల్ ప్రైజ్‌కు పాక్ తనను నామినేట్ చేస్తున్న విషయాన్ని కూడా ట్రంప్ ఆకాల్‌లో పేర్కొన్నారని, భారత్ కూడా ఇదే చేయాలన్న పరోక్ష సూచనచేశారని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. ఈ కారణంగా ఇరు నేతల మధ్య ఎడం పెరిగినట్టుతెలిపింది. ఈ ఫోన్ కాల్‌కు సంబంధించి అమెరికా ఇంతవరకూ స్పందించలేదు.

# మహాకూటమి సిఎం అభ్యర్థిని నేనే..

## రాహుల్, అఖిలేష్ సమక్షంలోనే ప్రకటించిన తేజస్వి



**పాట్నా,ఆగస్టు 31:** బీహార్‌లో మహా ఘట్‌బంధన్ కూటమి సీఎం అభ్యర్థి తానే అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఆరా జిల్లాలో 'ఓట్ అధికార్ యాత్ర' కార్యక్రమంలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవేదికపై రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్‌లు ఉన్నా తేజస్వి వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. సీఎం అభ్యర్థిని తానేనంటూ తేజస్వీ యాదవ్ వారి సమక్షంలో ప్రకటించగా వారు మాత్రం చప్పుడు చేయలేదు. ముఖ్యంగా రాహుల్ గాంధీ మాత్రం దీనిపై నోరు మెదపలేదు. అలాగే నితీశ్ కుమార్ ప్రభుత్వంపై తేజస్వీ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ బీహార్‌లో ఆర్జేడీదే పైచేయి అని తెలిపారు. మీకు కాపీ కొట్టే సీఎం కావాలా, ఒరిజినల్ ముఖ్యమంత్రి కావాలా అంటూ ఆరాలో జరిగిన ర్యాలీలో తేజస్వీ యాదవ్ మాట్లాడతూ తాను ప్రకటించిన సంక్షేమ పథకాలనే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తు న్నారని ఆరోపించారు. ముందు నేను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోందని ఎద్దేవాచేసారు. ఈ సభలోనే ప్రజలను ఓ సూటి ప్రశ్న అడిగారు. మీకు కాపీ కొట్టే సీఎం కావాలా? ఒరిజినల్ సీఎం కావాలా? అంటూ ప్రశ్నించారు. అలాగే మహా ఘట్‌బంధన్ తరఫున సీఎం అభ్యర్థిని తానేనని తేజస్వి మరోసారి నొక్కి చెప్పారు. అయితే రెండోసారి చెప్పినప్పుడు కూడా రాహుల్ గాంధీ మౌనంగానే ఉండిపోయారు. బీహార్‌లో ఆర్జేడీదే కీలక పాత్ర పోషిస్తోంది. బీహార్‌లో కాంగ్రెస్ కంటే ఆర్జేడీ పెద్దన్న పాత్ర పోషిస్తుందని తేజస్వీ పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కంటే తమ పార్టీకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని ఆయన చెప్పకనే చెప్పారు. తేజస్వీ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ సమక్షంలోనే ఆయన ఈ కామెంట్లు చేయగా వీరిద్దరూ నోరు మెదపకపోవడం గమనార్హంగా నిలిచింది. ముఖ్యంగా తేజస్వీ యాదవ్ మొదటి నుంచీ నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని తప్పు పడుతూనే వస్తున్నారు. తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. పదవీ విరమణ వయసు 60 ఏళ్లేనని మరి 75 ఏళ్ల సీఎం అవసరమా అంటూ వ్యాఖ్యానించారు. నితీష్ కుమార్ సీఎం పదవి నుంచి తొలగిపోవాలంటూ పదే పదే డిమాండ్ చేశారు.



# దేశ భద్రతపై రాజీపడుతున్న ప్రధాని మోడీ

## జిన్‌పింగ్‌తో మోడీ భేటీపై కాంగ్రెస్‌నేత ఫైర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఆదివారం టియాంజిన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. చైనా పట్ల మోదీ సర్కార్ అనుసరిస్తున్న మెతక వైఖరిని ఎండగడుతూ, దేశ భద్రత విషయంలో రాజీ పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. చైనా దూకుడుకు, బెదిరింపులకు తలొగ్గడమే భారత కొత్త భద్రతా విధానమా అని సూటిగా ప్రశ్నించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ప్రభుత్వ విధానాలను తప్పుబట్టారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో 20 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ త్యాగాలను విస్మరించి చైనాతో రాజీకి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. చైనా దురాక్రమణను గుర్తించడానికి బదులుగా, ప్రధాని మోదీ వారికి క్లీన్ చిట్ ఇచ్చారని ఆయన ఆరోపించారు. సరిహద్దుల్లో యథాతథ స్థితిని పూర్తిగా పునరుద్ధరించాలని ఆర్మీ చీఫ్ కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా చైనాతో సయోధ్యకు మొగ్గుచూపడం వారి దురాక్రమణను చట్టబద్ధం చేయడమేనని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌తో చైనా కుమ్మక్కైన తీరును మన ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ జూలై 4న స్పష్టంగా వివరించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. ఈ అపవిత్ర పొత్తుపై స్పందించాల్సింది పోయి, మోదీ ప్రభుత్వం దానిని మౌనంగా అంగీకరించి ఇప్పుడు చైనాకు రాచమర్యాదలుచేస్తోందని ఆయన ఆక్షేపించారు.

# యుపిఎస్‌సి మెరిట్ అభ్యర్థులకోసం 'ప్రతిభాసేతు' పోర్టల్

## మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** మెరిట్ జాబితాలో అవకాశం పొందలేకపోయిన ప్రతిభావంతుల కోసం కేంద్ర ప్రభుత్వం 'ప్రతిభా సేతు' పోర్టల్ ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. వేలాది మంది సివిల్స్ ఆశావహ అభ్యర్థుల ప్రతిభకు ఇదొక వారధి లాంటిదని ప్రశంసించారు. యుపిఎస్‌సిలో ప్రిలిమ్స్, మెయిన్స్ అన్నీ క్లియర్ చేసినప్పటికీ తుది జాబితాలో అవకాశం చేజార్చుకున్న వారికి రెండవ ఛాన్స్ ఇచ్చేందుకు ఈ టాలెంటెడ్ పోర్టల్ ఉపకరిస్తుందని సివిల్స్ అభ్యర్థులకు ఇదొక ఆశాకిరణమని ఆయన అభివర్ణించారు. 125వ మన్ కీ బాత్ రేడియో కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యూపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ ఈ కీలక ప్రకటన చేశారు. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటైన సివిల్ సర్వీసెస్ పరీక్షను యూపీఎస్సీ (యుపిఎస్‌సి) నిర్వహిస్తుంది. ఎంత ప్రతిభాపాటవాలు ఉన్నప్పటికీ పరిమిత అవకాశాల కారణంగా ఏటా వేలాది మంది అభ్యర్థులు తుది జాబితాలో చోటు సాధించలేక పోతున్నారు. ఈ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు విలువైన సమయం, శ్రమ, డబ్బు వెచ్చిస్తారు. ఏళ్ల తరబడి కఠినంగా శ్రమించి విజయపు టంచులకు చేరినప్పటికీ చివరి క్షణాల్లో ఎందరో ప్రతిభావంతుల ఆశలు ఆవిరవుతున్నాయి. ఇలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వం ఒక డిజిటల్ ప్లాట్‌ఫామ్ తీసుకొచ్చింది. అదే 'ప్రతిభా సేతు'. మన్ కీ బాత్ 125వ ఎడిషన్‌లో ప ప్రతిభా సేతు గురించి ప్రస్తావించారు. ఇందులో యూపీఎస్సీలో వివిధ పరీక్షల్లో అన్ని దశల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల డేటాను సేవ్ చేస్తుంది. అర్హత గల అభ్యర్థుల వివరాలను ప్రతిభా సేతు పోర్టల్‌లో నమోదు చేస్తారు. తుది మెరిట్ జాబితాలో చోటు సంపాదించలేని వారి వివరాలను ప్రైవేట్ కంపెనీలకు అందుబాటులో ఉంచుతుంది. ఈ పోర్టల్ లోని సమాచారం ఆధారంగా కార్పొరేట్ కంపెనీలు భారీ జీతాలు ఇచ్చి సివిల్స్ అభ్యర్థులకు కొలువు ఆఫర్ చేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు.

# నేను బతికే ఉన్నా..

## సోషల్‌మీడియా వైరల్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన ట్రంప్



**వాషింగ్టన్, ఆగస్టు 31:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరణించారంటూ సోషల్ మీడియాలో వ్యాపించిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. కొన్ని రోజులుగా ఆయన ప్రజల ముందుకు రాకపోవడంతో మొదలైన ఊహాగానాలు తీవ్రరూపం దాల్చాయి. అయితే, శనివారం ఉదయం ఆయన వైట్‌హౌస్‌లో ప్రత్యక్షమవ్వడంతో ఈ పుకార్లన్నీ అబద్ధమని తేలిపోయింది. ఐదురోజుల క్రితం జరిగిన క్యాబినెట్ సమావేశం తర్వాత ట్రంప్ మళ్లీ బహిరంగంగా కనిపించలేదు. దీనికి తోడు, వారాంతంలో అధ్యక్షుడికి ఎలాంటి అధికారిక కార్యక్రమాలు లేవని వైట్‌హౌస్ షెడ్యూల్ విడుదల చేయడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. దీంతో శుక్రవారం రాత్రి నుంచి హ్యాష్‌ట్యాగ్‌లు ఎక్స్‌లో విపరీతంగా ట్రెండ్ అయ్యాయి. ట్రంప్ ఆరోగ్యంపై రకరకాల కుట్ర సిద్ధాంతాలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 8:45 గంటల సమయంలో ట్రంప్ వైట్‌హౌస్‌లో కనిపించారు. తెల్లటి పోలో షర్ట్, నల్ల ప్యాంటు, ఎర్రటి మాగా టోపీ ధరించి, తన మనవరాళ్లు కై ట్రంప్, స్పెన్సర్ ఫ్రెడరిక్ ట్రంప్‌లతో కలిసి వర్జీనియాలోని స్టెర్లింగ్‌లో ఉన్న తన గోల్ఫ్ క్లబ్‌కు బయలుదేరారు. దీంతో ఆయన ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారని స్పష్టమైంది. అంతకుముందు కూడా ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో యాక్టివ్‌గా ఉన్నారు. అమెరికా వాణిజ్య విధానాలకు సంబంధించి ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. అన్ని టారిఫ్‌లు ఇంకా అమలులోనే ఉన్నాయి. పక్షపాతంతో కూడిన కోర్టు వాటిని తొలగించాలని చెప్పినా, అంతిమంగా అమెరికానే గెలుస్తుంది. ఈ సుంకాలను ఎత్తేస్తే దేశానికి పెను నష్టం జరుగుతుందని ఆయన పోస్ట్ చేశారు. ఇదే సమయంలో డైలీ కాలర్ వైట్‌హౌస్ కరస్పాండెంట్ రీగన్ రీస్ కూడా ఈ వదంతులను ఖండించారు. నేను నిన్న మధ్యాహ్నం అధ్యక్షుడితోనే ఉన్నాను. ఆయన్ను గంటపాటు ఇంటర్వ్యూ చేశాను. ఆయన చనిపోయారని లేదా అనారోగ్యంతో ఉన్నారని ప్రచారం జరగ డం ఆశ్చర్యంగా ఉందని ఆమె తెలిపారు. మొత్తానికి, ట్రంప్ ప్రత్యక్షం కావడంతో ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది.

# సరిహద్దు వివాదాలతో మరుగునపడిన పంచశీల ఒప్పందం



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారత్‌చైనా సంబంధాల గురించి చర్చ వచ్చినప్పుడల్లా 'పంచశీల ఒప్పందం' ప్రస్తావనకు వస్తున్నది. 'హిందీచీనీ భాయ్ భాయ్' నినాదాలతో స్నేహానికి ప్రతీకగా మొదలైన ఈ ఒప్పందం, చివరికి రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీయడం ఒక చారిత్రక విషాదం. సుమారు 70 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఒప్పందం వెనుక ఎన్నో ఆశలు, రాజీలు, ఆ తర్వాత తీవ్ర పరిణామాలు ఉన్నాయి. 1954లో అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చైనాలో పర్యటించారు. మావో జెడాంగ్ నేతృత్వంలో చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఆ దేశాన్ని సందర్శించిన తొలి కమ్యూనిస్టేతర నేత నెహ్రూనే. తన కుమార్తె ఇందిరా గాంధీతో కలిసి చైనాకు వెళ్లిన ఆయనకు చైనా ప్రభుత్వం అపూర్వ స్వాగతం పలికింది. బీజింగ్, షాంఘై వంటి నగరాల్లో పర్యటించిన నెహ్రూ.. అమెరికా, సోవియట్ యూనియన్ కూటములతో సంబంధం లేకుండా ఆసియా దేశాల మధ్య శాంతియుత సంబంధాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య కొత్త స్నేహానికి నాంది పలుకుతుందని ఆయన బలంగా విశ్వసించారు. నెహ్రూ పర్యటనకు రెండు నెలల ముందు, అంటే 1954 ఏప్రిల్ 29న, టిబెట్ ఒప్పందంలో భాగంగా భారత్‌చైనా మధ్య పంచశీల ఒప్పందం కుదిరింది. భారత రాయబారి ఎన్. రాఘవన్, చైనా ప్రతినిధి చాంగ్ హన్‌ఫు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒకరి సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను మరొకరు గౌరవించుకోవడం. పరస్పరం దురాక్రమణలకు పాల్పడకపోవడం. ఒకరి అంతర్గత వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకపోవడం. సమానత్వం, పరస్పర ప్రయోజనాల కోసం పనిచేయడం. శాంతియుత సహజీవనం. అయితే, ఈ ఒప్పందంలో భారత్ ఒక చారిత్రక రాజీకి తలొగ్గాల్సి వచ్చింది. టిబెట్‌ను చైనాలోని టిబెట్ ప్రాంతంగా అంగీకరించి, దానిపై చైనా సార్వభౌమత్వాన్ని అధికారికంగా గుర్తించింది. శాంతి మంత్రంలా కనిపించిన ఈ ఒప్పందం వెనుక చర్చల సమయంలోనే తీవ్ర భేదాభిప్రాయాలు తలెత్తాయి. ముఖ్యంగా హిమాలయాల్లోని వ్యాపార, యాత్రా మార్గాల విషయంలో చైనా మొండిగా వ్యవహరించింది. భారత్ ప్రతిపాదించిన పలు సరిహద్దు మార్గాలను తిరస్కరించింది. లడక్‌లోని డెమ్‌చోక్ మార్గాన్ని చేర్చాలన్న భారత అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ఈ ఒప్పందం 1962 జూన్‌లో ముగిసింది. ఆ తర్వాత కొద్ది నెలలకే అక్సాయిచిన్, మెక్‌మహాన్ లైన్ వంటి సరిహద్దు ప్రాంతాలపై వివాదాలు ముదిరి రెండు దేశాల మధ్య పూర్తిస్థాయి యుద్ధానికి దారితీశాయి. దీంతో పంచశీల సూత్రాలు కాగితాలకే పరిమితమై, ఇరు దేశాల సంబంధాల్లో తీవ్రమైన అపనమ్మకానికి బీజం పడింది.



# నిశ్చితార్థంకోసం రమ్మని వరుడిని చితకబాదిన వధువు కుటుంబీకులు

## చికిత్సపొందుతూ వరుడు మృతి

**ముంబయి, ఆగస్టు 31:** మహారాష్ట్రలోని పూణేలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో తమ అమ్మాయిని వలలో వేసుకున్నాడనే కోపంతో ఓ కుటుంబం ఘోరానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పింప్రి చించ్వాడ్ లోని సాంఘ్వి ఏరియాకు చెందిన ఓ యువతి స్థానిక యువకుడు రమేశ్ ఫెంగాత్ ను ప్రేమించింది. ఈ విషయం తెలిసి యువతి కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలిపారు. రమేశ్‌పై రేప్ కేసు నమోదైందని, పోస్కో కేసులోనూ నిందితుడని కూతురుకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా కూతురు పట్టువిడవకపోవడంతో గత్యంతరం లేక పెళ్లికి ఒప్పుకున్నారు. పెళ్లి కుదుర్చుకునేందుకు రమ్మంటూ రమేశ్ కుటుంబాన్ని ఇంటికి ఆహ్వానించారు. తల్లిదండ్రులను వెంటబెట్టుకుని వచ్చిన రమేశ్‌ను యువతి కుటుంబ సభ్యులు నిలదీశారు. ప్రేమ పేరుతో తమ కూతురును వలలో వేసుకున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై మాటామాటా పెరగడంతో కోపోద్రిక్తులైన యువతి కుటుంబ సభ్యులు రమేశ్‌ను గదిలోకి లాక్కెళ్లి చితకబాదారు. తీవ్ర గాయాలతో రమేశ్ స్పృహ తప్పడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ రమేశ్ మరణించాడు. రమేశ్ తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతి కుటుంబ సభ్యులు 9 మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారికోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# రష్యానుంచి కొనుగోళ్లు.. ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తున్న భారత్

## 'నాఫ్టోరైనోక్' గణాంకాల జాబితా విడుదల



**క్యీవ్, ఆగస్టు 31:** ఉక్రెయిన్‌రష్యా యుద్ధం నేపథ్యం లో భారత్ వైఖరిని అమెరికా నిందిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ, ఉక్రెయిన్ పై పోరాడేందుకు అవసరమైన డబ్బును ఆ దేశానికి అందిస్తోందని అమెరికా కన్నెర్ర చేస్తోంది. అగ్రరాజ్యం ఇప్పటికే అదనపు సుంకంతో కలిపి భారత్ పై 50 శాతం సుంకాలు విధించింది. ఈ నేపథ్యంలో, అత్యంత ఆసక్తికరమైన అంశం వెల్లడైంది. భారత్ ఒకవైపు రష్యా నుంచి భారీగా ముడి చమురును కొనుగోలు చేస్తూనే, మరోవైపు అదే చమురును శుద్ధి చేసి యుద్ధంతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అతిపెద్ద డీజిల్ సరఫరాదారుగా నిలిచింది. అమెరికాలోని కొందరు విమర్శిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థకు, సైనిక అవసరాలకు భారత ఇంధనమే కీలకంగా మారింది. ఉక్రెయిన్‌కు చెందిన చమురు మార్కెట్ విశ్లేషణ సంస్థ 'నాఫ్టోరైనోక్' విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 జులై నెలలో ఉక్రెయిన్‌కు అత్యధికంగా డీజిల్ సరఫరా చేసిన దేశంగా భారత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ నెలలో ఉక్రెయిన్ వినియోగించిన మొత్తం డీజిల్‌లో 15.5 శాతం వాటా భారత్‌దే కావడం గమనార్హం. సగటున రోజుకు 2,700 టన్నుల డీజిల్‌ను భారత్ నుంచి ఉక్రెయిన్ దిగుమతి చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు ఉక్రెయిన్‌కు భారత డీజిల్ ఎగుమతులు 10.2 శాతానికి పెరిగాయి. 2024లో ఇదే కాలంలో ఇది కేవలం 1.9 శాతంగా మాత్రమే ఉంది. భారత్ నుంచి శుద్ధి చేసిన ఈ డీజిల్ రొమానియా, తుర్కియే దేశాల ద్వారా ఉక్రెయిన్‌కు చేరుతోంది. యుద్ధం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఉక్రెయిన్ నగరాలు, రవాణా వ్యవస్థ, యుద్ధ క్షేత్రాలు నడవడానికి ఈ ఇంధన సరఫరా అత్యంత కీలకంగా మారింది. భారత్‌తో పాటు స్లొవాకియా, గ్రీస్, తుర్కియే, లిథువేనియా వంటి దేశాలు కూడా ఉక్రెయిన్‌కు ఇంధనాన్ని అందిస్తున్నాయి. అయితే, అమెరికాలోని ట్రంప్ కార్యవర్గానికి చెందిన పీటర్ నవారో వంటి కొందరు, రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తోందని ఆరోపణలు చేస్తున్నారు. కానీ, అదే రష్యా చమురుతో నడుస్తున్న ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. గతంలో అమెరికా ఆంక్షల వల్ల ఇరాన్, వెనిజులా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసిన భారత్, ఇప్పుడు రష్యా విషయంలో కూడా అదే పనిచేస్తే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## ఎంపి మహువా మొయిత్రాపై కేసు నమోదు



**నయారాయ్‌పూర్, ఆగస్టు 31:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పై కేసు నమోదు చేశారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను నిరోధించడంలో విఫలమయ్యారంటూ అమిత్‌షా పై మహువా మొయిత్రా ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యల నేపథ్యంలో మహువాపై కేసు నమోదైంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు రాయ్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎంపీ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, రాజ్యాంగ విరుద్ధమని ఆ నాయ కుడు పేర్కొన్నాడు. 1971 సమయంలో రాయ్‌పూర్ లోని మానా క్యాంప్ ప్రాంతంలో అనేక మంది బంగ్లాదేశీ శరణార్థులు స్థిరపడ్డారని, మహువా వ్యాఖ్యలు వారిలో భయాందోళనలు రేకెత్తించాయని తెలిపాడు. అంతకుముందు పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లోనూ ఆమెపై ఫిర్యాదు దాఖలైంది.

## టేకాఫ్.. అంతలోనే తిరిగొచ్చిన ఎయిరిండియా విమానం



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి ఇండోర్ కు వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగి వచ్చింది. విమానం కుడి ఇంజిన్‌లో మంటలు రేగినట్లు సూచన అందుకున్న పైలట్ ఆ విమానాన్ని వెంటనే ఢిల్లీకి మళ్లించినట్లు ఎయిరిండియా తెలిపింది. ఢిల్లీకి తిరిగొచ్చిన విమానాన్ని తనిఖీల కోసం నిలిపివేశామని అధికారులు చెప్పారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలో ఇండోర్‌కు తరలించామని ఎయిరిండియా అధికారులు తెలిపారు. ఆగస్టు 31న ఢిల్లీ నుంచి ఇండోర్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగొచ్చింది. కాక్‌పిట్ సిబ్బందికి ఇంజిన్‌లో మంటలు వస్తున్నట్లు సూచన అందింది. ప్రామాణిక విధానాన్ని అనుసరించి, కాక్‌పిట్ సిబ్బంది ఇంజిన్‌ను ఆపేయాలని నిర్ణయించుకుని ఢిల్లీకి తిరిగొచ్చారు.

## విమానం గాల్లో ఉండగా టాయిలెట్లలో సమస్య..



**కాన్‌బెర్రా, ఆగస్టు 31:** బాలి నుంచి బ్రిస్బేన్‌కు వెళ్తున్న విమానంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విమానం గాల్లో ఉన్న సమయంలో టాయిలెట్లతో సమస్య తలెత్తడంతో ప్రయాణికులకు నీళ్ల బాటిళ్లలో మూత్ర విసర్జన చేయాల్సి వచ్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం.. వర్జిన్ ఆస్ట్రేలియా బోయింగ్ (737 మాక్స్ 8) విమానం గురువారం మధ్యాహ్నం బాలిలోని డెన్‌పసర్ విమానాశ్రయం నుంచి బ్రిస్బేన్‌కు బయల్దేరింది. టేకాఫ్ తర్వాత అందులోని పలు టాయిలెట్లలో సమస్య ఉండడాన్ని సిబ్బంది గుర్తించారు. మొత్తం ఆరు గంటలు కాగా మొదటి మూడు గంటలు ప్రయాణికులు ఒక్క బాత్రూమ్‌నే వినియోగించుకున్నారు. మూడు గంటల తర్వాత అందులో కూడా సమస్య తలెత్తడంతో నీళ్ల బాటిళ్లలో మూత్ర విసర్జన చేయాలని విమానసిబ్బంది ప్రయాణికులకు సూచించారు. దీంతో ప్రయాణికులు విమాన సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎయిర్‌ఫోర్స్‌కు రెండు తేజాస్ జెట్ విమానాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** తేజస్ యుద్ధ విమానాల డెలివరీలో జాప్యం జరుగుతోందంటూ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. సెప్టెంబర్ నెలాఖరు కల్లా రెండు తేజస్ ఎమ్‌కే1ఏ యుద్ధ విమానాలను హిందుస్థాన్ ఎయిరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఎయిర్‌ఫోర్స్‌కు అందజేయనుంది. ఈ విషయాన్ని డిఫెన్స్ సెక్రెటరీ ఆర్‌కే సింగ్ వెల్లడించారు. ఆ తరువాత మరో 97 తేజస్ యుద్ధ విమానాల డెలివరీకి ఎయిర్ ఫోర్స్‌తో హెచ్ఏఎల్ ఒప్పందం కుదుర్చుకుం టుందని కూడా తెలిపారు. పూర్తి స్థాయి వెపన్స్ (ఆయుధాలు) ఇంటెగ్రేషన్‌తో ఈ రెండు తేజస్ యుద్ధ విమానాలు డెలివరీ అవ్వొచ్చని అన్నారు. ఇప్పటికే హెచ్ఏఎల్, ఎయిర్‌ఫోర్స్ మధ్య యుద్ధ విమానాల డెలివరీకి ఒప్పందం ఉంది. అయితే, విమానాల తయారీలో జాప్యంపై ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఇటీవల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

1-9pg6exHMNWJQE.qxd:1-9pg6exHMNWJQE.qxd 1/1/02 7:56 AM Page 1



## 3 నుంచి శ్రీకాళహస్తీశ్వరుని పవిత్రోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి ఆదివారం ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం అధికారులు, సిబ్బంది పవిత్రోత్సవాలకు స్వామి అమ్మవార్లకు అలంకారాల్లో ప్రత్యేకతకు ఈ ఏడాది లాకర్లోని ఏడు వారాల నగలను బయటకు తీయనున్నట్లు వివరించారు.. ప్రతి ఏడాది పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకునిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది.

## శేషవాహనంపై లంబోదరుడి దరహాసం



**కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలిసి ఉదయం చిన్న శేషవాహనం, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పుర వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, 44 బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపధీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్ బాబు,ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయడు, చిట్టిబాబు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## గణనాధునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం





**కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేషవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన కమ్మవ ఒశస్థులు స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు.

## చిన్నశేషవాహనంపై శివపుత్రుని చిద్విలాసం

**కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సర్వాలాంకృతుడైన స్వామివారు ఆలయ మాడా వీధుల్లో ఉభయదేవేరులతో కలిసి చిన్నశేషవాహనంపై అధిరోహించి భక్తులకు అభయ హస్తం అందించారు. ఉదయం ఉత్సవ ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపధీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు దేదీప్యమానంగా అలంకరించిన చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు.



దాతలకు దుర్గమ్మవారి మెమొంటో అందిస్తున్న దృశ్యం

## దుర్గమ్మ ఆలయానికి విరాళాల వెల్లువ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై వేంచేసిన శ్రీ దుర్గమ్మ వారి ఆలయానికి భక్తులు ఆదివారం పెద్ద ఎత్తున విరాళాలు సమర్పించారు. నిత్యాన్నదాన పథకానికి రు.1,00,111ల విరాళాన్ని విజయవాడకు చెందిన పి సుబ్బలక్ష్మి పేరిట వారి కుమార్డు నాగేశ్వరమ్మ దంపతులు, కుమార్తె మమత శ్రీరంగ తరపున రు.1,00,001ల విరాళాన్ని ఉచిత ప్రసాదపంపిణీ కోసం అందించారు. ఆయా దాతలకు, వారి కుటుంబ సభ్యలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి మెమొంటో, ప్రసాదం,





మంచుమనోజ్‌కు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఇఓ శీనా నాయక్

శివశంకర్, కోడలు విజయదుర్గ కామేశ్వరి లు అధికారులకు అందించారు. ఇక ఉచిత ప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన కెవి లక్ష్మి నరసింహా శాస్త్రి, పద్మావతి దంపతులు, వారి కుమారుడు కెవి సునీల్‌చంద్ర, కెవి ఫణిశ్రీ లు రు.1,00,001ల విరాళాన్ని అందించారు. నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన డి కనకదుర్గ, కావ్య,సుధీర్ కుమార్ లు రు.1,00,116ల విరాళాన్ని అందించారు. అదేవిధంగా గుంటూరు జిల్లా కొత్తూరుకు చెందిన మండవ శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి దంపతుల పేరిట రు.1,00,001ల విరాళాన్ని అందించారు. గుంటూరుకు చెందిన తేగెల రవీంద్రబాబు, డా శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మంచు మనోజ్:** దుర్గమ్మవారిని సినీ నటుడు మంచు మనోజ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## వైఎస్ జగన్‌కు ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఫోన్..

**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో మాజీ సిఎం, వైఎస్సార్ సిపి అధినేత వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఫోన్ చేసి మద్దతు కోరగా,జగన్ తన నిర్ణయాన్ని ఆయనకు స్పష్టంగా తెలియచేశారు. ఇప్పటికే ఎన్డీఏ నాయకులు తమతో సంప్రదించారని, ముందుగానే వారికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చామని జగన్ తెలిపారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా సుదర్శన్‌రెడ్డిని ఎంతో గౌరవిస్తాను. ఆయన న్యాయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అపారమైన సేవలందించారు. కానీ,మేము ముందే ఎన్డీఏకు మాట ఇచ్చినందు ఎన్నికల్లో మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అలాగే ఈ విషయంలో అపార్థం చేసుకోవచ్చని, తన నిర్ణయాన్ని అన్యథాభావంగా తీసుకోవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఆయన స్పష్టమైన ధోరణి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# నేడు సిఎం రాజంపేటకు రాక

## అన్నమయ్య జిల్లాకు చంద్రబాబు వరాలు ప్రకటించేనా?



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాజంపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. రాజంపేట మండలం బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం వస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాజంపేట నియోజకవర్గంలో మొదటిసారి పర్యటిస్తున్నారు. దీంతో జిల్లాలోని రాజంపేట తో పాటు పక్కనే ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజలు సీఎం చంద్రబాబు ఈ ప్రాంతానికి వరాలు ప్రకటిస్తారని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంత పర్యటనకు వచ్చినప్పుడు కూటమి నేతగా చంద్రబాబు పలు హామీలను ప్రకటించారు. అందులో ప్రధానంగా రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని చంద్రబాబు స్పష్టమైన హామీ చేశారు. మదనపల్లె జిల్లా చేయాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, రాజంపేటలో జిల్లా కేంద్రం చేయకపోతే ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి కనిపిస్తోందని, ఇప్పటికే రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగుతోందని, అందరి మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. తాజాగా జిల్లాల పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేసిన నేపథ్యంలో జిల్లా సెంటిమెంట్ మరింత బలంగా మారింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు వైఖరి ఎలా ఉంటుందనేది సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. రాజంపేట కేంద్రంగా జిల్లా ప్రకటిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరోవైపు రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గస్థాయి ఏకగ్రీవ తీర్మానం చేసి సీఎంకు అందజేస్తామని పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు ప్రకటించారు. మరోవైపు జిల్లా కేంద్రం సాధన కోసం ఏర్పడిన కమిటీ ఆందోళన లో భాగంగా ఇప్పటికే 4000 పోస్టు కార్డులను మంత్రివర్గ సభ్యులకు పంపారు. ఇకపోతే కడపతో పాటు అన్నమయ్య, తిరుపతి జిల్లాల రైతాంగానికి వరప్రసాదిని అయిన గాలేరు నగిరి ప్రాజెక్టు రెండో దశ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. రాష్ట్రంలోనే ఉద్యానవన పంటలకు ప్రసిద్ధిగాంచిన రాజంపేట , రైల్వే కోడూరు ప్రాంతంలో ఒక్క పరిశ్రమ కూడా లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలం. అయితే ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రాజంపేటలో ఏపీఐఐసీ ఏర్పాటుచేసిన ఇండస్ట్రియల్ క్లస్టర్ ఉన్నా కూడా పరిశ్రమలు లేవు. అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయిన తర్వాత పునర్నిర్మాణం చేస్తామని ప్రకటించి నిపుణుల కమిటీని నియమించారు. నిపుణుల కమిటీనివేదిక సిద్ధమైంది. ప్రభుత్వానికి కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దీనిపై కూడా ఇంకా స్పష్టతరాలేదు. దశాబ్దాలుగా రైల్వే కోడూరు రైతాంగం డిమాండ్ చేస్తున్న కోల్డ్ స్టోరేజ్ కి దిక్కు లేదు. రాజంపేట రైల్వేకోడూరు నియోజవర్గాలకు సోమశిల వెనుక జలాలను మళ్లించినట్లయితే బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి.దీనిపై కూడా ప్రతిపాదనలు ఉన్నా ఇంతవరకు ఎలాంటి ప్రయత్నం జరగలేదు. ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజంపేటకు ఎలాంటి వరాలు ప్రకటిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## కళాశాలల్లో డిగ్రీ ప్రవేశాల రద్దీ

**విజయవాడ,ఆగస్టు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** డిగ్రీ ప్రవేశాల కౌన్సిలింగ్‌లో కళాశాలల నుంచి సైతం రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఇవ్వడంతో కొన్ని కళాశాలలకు భారీగా ధరఖాస్తులు వస్తున్నాయి. దీంతో వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఎక్కువ సమయం పడుతోంది.

ఈ ఏడాది డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాలకు విద్యార్థులు నేరుగా నమోదు చేసుకోవడంతో పాటు కళాశాలల నుంచి ప్రవేశాలు పొందేందుకు అవకాశం కల్పించారు. విజయవాడ లోని సిద్ధార్థ కళాశాలలకు సుమారు 1,330 వరకు ధరఖాస్తులు వచ్చాయి. విభాగాల వారీగా ప్రత్యేకంగా అధ్యాపకులు,కంప్యూటర్లను ఏర్పాటు చేసి నమోదు చేయిస్తున్నారు. డిగ్రీ ప్రవేశాలు ఎక్కువగా ఉండే కళాశాలల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

కౌన్సిలింగ్‌లో రిజిస్ట్రేషన్ గడువు సెప్టెంబరు ఒకటితో ముగుస్తుంది.తిరుపతి లోని పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలకు సుమారు 2వేల వరకు ధరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సిబ్బందికి కొంత ఇబ్బందిగా మారింది,ఒక్కో విద్యార్థి వివరాల నమోదుకు 20 నిముషాలకు పైగా సమయం పడుతోంది.

అందరి వివరాలను నమోదు చేయలేక నేరుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కొంతమంది విద్యార్థులకు సిబ్బంది ఫోన్లు చేసి చెబుతున్నారు.

## బ్యాంకు మేనేజర్, క్యాషియర్‌సహా 44 మంది నిందితుల అరెస్టు

### 15.237 కిలోల బంగారం, 1.61 లక్షల నగదు జప్తు

### చెన్నూరు ఎస్‌బిఐ 2 భారీచోరీ కేసులో వీడిన మిస్టరీ




చెన్నూరు ఎస్‌బిఐ 2 భారీ చోరీ కేసులో నిందితుల అరెస్టు వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ.

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎస్‌బిఐ 2లో వెలుగు చూసిన భారీ చోరీ కేసులో బ్యాంకు మేనేజర్, క్యాషియర్ సహా 44 మంది నిందితులను అ రెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 15.237 కిలోల బంగారంతో పాటు 1.61 లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ దీనికి సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. చెన్నూరు ఎస్‌బిఐ 2 బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేస్తున్న రవీందర్ కొంతకాలంగా బెట్టింగ్‌లకు అలవాటు పడి స్థానికంగా అనేక మందికి బాకీ పడడం, ఈ క్రమంలో బ్యాంకులో ప్రజలు దాచిన బంగారు నగలను ఇదే ప్రాంతంలోని ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద తనఖా పెట్టి డబ్బులు తీసు కుని, వాటిని కూడా పందాలు కాసి నిండా మునగడం తెలిసిందే. దీంతో పాటు బ్యాంకులోని కోటి పది లక్షల రూపాయల నగదు కూడా ఇతను సొంత అవసరాలకు వాడుకోవడం విదితమే. తన అక్రమాలు వెలుగు చూడకుండా వుండేందుకు తనకు తెలిసిన ఖాతాదారుల నుంచి వడ్డీకి డబ్బులు, బంగారు నగలు తీసుకుని లాకర్లలో వుంచేవాడు. అయితే పది రోజుల క్రితం రవీందర్ నాలుగు రోజుల సెలవుపై వెళ్లి పారిపోవడం, మేనేజర్ మనో హార్ రెడ్డి కూడా పత్తా లేకుండా పోవడంతో ఎనిమిది రోజుల క్రితం జరిగిన ఆడిటింగ్‌లో ఈ భారీ చోరీ రట్టయ్యింది. 2024 అక్టోబర్ నెల నుంచే ఈ బ్యాంకు క్యాషియర్ సరిగే రవీందర్ ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో నష్టపోయి బ్యాంకులో ఖాతాదారుల నగలను మరో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో వారికి తెలియకుండా తాకట్టు పెట్టి అక్కడ తీసుకున్న డబ్బులతో మళ్లీ పందాలు కాసీ మరోదఫా కూడా నష్టపోయాడు. ఇతను మొత్తం మీద 40 లక్షల రూ పాయలకు పైగా నష్టపోయాడు. ఈ క్రమంలో ఇతను బ్యాంకులో 402 మంది తనఖా పెట్టిన 25.17 కిలోల బంగారు నగలు, 1.10 లక్షల రూపాయల నగదును తన అవసరా లకు వాడుకున్నాడు. అయితే ఇందుకు మేనేజర్ మనోహార్ రెడ్డితో పాటు మరో ఉద్యోగి సహకరించాడు. అయితే బ్యాంకు అంతర్గత ఆడిటింగ్‌లో ఈ గోల్ మాల్ వెలుగు చూడడంతో చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టి పరారీలో వున్న క్యాషియర్ రవీందర్‌ను మహారాష్ట్రలో అరెస్టు చేసి విచారించగా మొత్తం వ్యవహారం రట్టయ్యింది. దీని తరువాత మేనేజర్ మనోహార్ రెడ్డి ఇతర నిందితులు కొంగండి బీరేష్, నరిగే సరిత, నరిగే స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎనంపల్లి సాయి కిరణ్, సందీప్, మోత్కూరి రమ్యలతో పాటు మరో 32 మందిని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి బ్యాంకులో కాజేసిన 15.237 కిలోల బంగారం, 1.61 లక్షల నగదును జప్తు చేశారు. అయితే మరో 20 శాతం నగలు ఇంకా జప్తు కావాల్సి వుందని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలి పారు. ఈ కేసులో పక్కాగా వ్యవహారించిన చెన్నూరు పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి భాస్కర్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్, చెన్నూరు సిఐ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం

### ఆకారం పెద్దగా ఉంటే అవగాహన ఎక్కువ ఉంటుందనుకోవడం పొరపాటు

### నేను బాడీషేమింగ్ గురించి మాట్లాడితే వివాదాస్పదమవుతుంది: గంగుల





**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అంశంపై చర్చ సందర్భంగా బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇద్దరు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఒకదశలో బాడీ షేమింగ్ వరకు పోయింది. బిసి రిజర్వేషన్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..గంగుల కంటే ఎక్కువ చదువుకున్నా.. రాజకీయాల్లో విద్యార్థి దశ నుంచి ఉన్నా.. నాకు ఎక్కువ తెల్వదు అనుకుంటే పొరపాటు.. నేను ఏమంటున్న అంటే.. ఆకారంలో పెద్దగా ఉంటే అవగాహన ఎక్కువ ఉంటది అనుకుంటే పొరపాటన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందించారు. నేను కూడా బాడీ షేమింగ్ గురించి మాట్లాడితే పెద్ద కాంట్రా వర్సీ అవుతదన్నారు. తాను కేవలం ఒక్కటే అడగుతు న్నానని.. శాస్త్రీయంగా బిసి రిజర్వేషన్లు కల్పించాలని.. రాజ్యాం గపరంగా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి జీవో పాస్ చేయడానికి 20 నెలలు ఎందుకు టైమ్ వేస్ట్ చేశారని.. ఈ పని అప్పుడే చేసి, ఎన్నికలకు వెళ్ళాల్సింది కదా అని గంగుల కమలాకర్ అన్నారు. మార్చి 2024లో జీవో నెంబర్ 26ను బిసి కమిషన్ ద్వారా తీసుకొచ్చారు.. ఆ తర్వాత బిసి కమిషన్ కాస్త మాయమైందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బిఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి కాదని... బహుజన రాష్ట్ర సమితి అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఈ బిల్లు తీసుకొచ్చి ఆ తర్వాత జీవో ఇచ్చి బిసిలకు అన్యాయం చేయొద్దని.. షెడ్యూల్ 9లో బిసి రిజర్వేషన్లను చేయాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. బిసి బిల్లు అమలును తమిళనాడు తరహాలో శాస్త్రీయంగా చేయాలని.. అశాస్త్రీయంగా చేస్తే బీహార్, మధ్య ప్రదేశ్, యూపీ రాష్ట్రాల్లో ఫెయిల్ అయినట్లుగా అవుతుందన్నారు.



## జనసేన వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

### మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,ఆగస్టు31,ప్రభాతవార్తప్రతినిధి:** పదకొండేళ్ల రాజకీయ ప్రయాణంలో జనసేన పార్టీ, దాని అధినేత పవన్ కల్యాణ్ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని వైసిపి కృష్ణా జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తన అవసరానికి అనుగుణంగా రాజకీయాల్లో స్టాండ్ మార్చే పవన్ కల్యాణ్ ఐడియాలజీ ఆయన్ను నమ్మి పార్టీలో చేరిన వారికే అర్థం కావడం లేదన్నారు. లెఫ్టిజం, రైటిజం, సెంట్రలిజం అన్ని కలిపి పవనిజం అని పేర్కొన్నారు. 2017లో సుగాలి ప్రీతి హత్య జరిగితే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆధారాలు ఎలా తారుమారు అవుతాయని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, అమిత్ షాలు తనకు అత్యంత సన్నిహితులని చెప్పుకుంటున్న పవన్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వారిని ఎందుకు ఒప్పించడం లేదన్నారు. కేంద్రం ప్రత్యేక ప్యాకేజిలో భాగంగా ఇచ్చిన రూ.11,400 కోట్లు ఒక జేబులో నుంచి తీసి మరో జేబులో పెట్టుకున్న చందంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో 14 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం 4 వేల మందికి ఉద్వాసన పలికిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. త్వరలో మరో 2 వేల మందిని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్‌కు భూములు ఇచ్చిన వారిలో ఉద్యోగాలు లభించని 8 వేల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్లాంటుకు చెందిన కీలకమైన విభాగాల్లో 32 విభాగాల ప్రైవేటీకరణకు టెండర్లు ఆహ్వానించారని, ఇవి కూటమి ప్రభుత్వ నిర్ణయాలేనని పేర్కొన్నారు.

## దేశంలో విచారణ పెండింగ్ సిబిఐ కేసులు 7,072

### సివిసి వార్షిక నివేదిక విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** దేశంలో కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ నమోదుచేసిన అవినీతికేసుల్లో ఇప్పటికీ 7072 కేసులు విచారణపరంగా పెండింగ్‌లో ఉనననయి. వాటిలో 379 కేసులు 20 ఏళ్లకుపైగా నమోదయిన కేసులని కేంద్ర విజిలెన్స్‌కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. మొత్తం కేసుల్లో 1506 కేసులు మూడేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నాయి. 791 కేసులు మూడేళ్లనుంచి ఐదేళ్లలోపు పెండింగ్‌లో ఉంటే 2115 కేసులు ఐదేళ్లనుంచి పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నాయని సివిసిస్పష్టంచేసింది. మొత్తం 2281 ఇలాంటి అవినీతికేసులు పదేళ్లనుంచి 20 ఏళ్లుగా విచారణలో పెండింగ్‌లో ఉన్నాయి. 2024 డిసెంబరు 31వ తేదీనాటికే 7072 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో 2660 కేసులు పదేళ్లకుపైబడి విచారణలో పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. నివేదికప్రకారంచూస్తే 13,100 కేసుల్లో అప్పీళ్లు, రివిజన్లు అటు సిబిఐ, ఇటు నిందితులు దాఖలుచేసినవి కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవన్నీ వివిధ హైకోర్టులు, సుప్రీంకోర్టులోనే ఉన్నాయి. 20 ఏళ్లకుపైబడిన కేసులు 606వరకూ ఉనానయి. 1227 కేసులు 15ఏళ్లకుపైబడి, 2989 కేసులు పదేళ్లనుంచి 15 ఏళ్లలోపు విచారణలోపెండింగ్‌లో ఉన్నాయి. 4059 కేసుల్లో ఐదేళ్లనుంచి పదేళ్లలోపు విచారణకు రాని కేసులు ఉన్నట్లు తేల్చింది. రెండేళ్లనుంచి ఐదేళ్లలోపు పెండింగ్‌లో ఉన్న కేసులు 1778 కాగా రెండేళ్లలోపు పెండింగ్ ఉన్న కేసులు 2441 కేసులుగా ఉన్నాయని తెలిపారు. 644 కేసుల్లో తీర్పులు వచ్చాయని, 392 కేసుల్లో శిక్షపడిందని, 154 కేసుల్లో నిందితులు విడుదలకాగా 21 మందిపై ఉన్న అభియోగాలు డిశ్చార్జిచేసారు. మరో 77 కేసులు ఇతర కారణాలదృష్ట్యా కొట్టివేసినట్లు సివిసి తెలిపింది. 2023లో కేసులపరిష్కారం 71.47శాతం కాగా 2024లో 69.14శాతంగా ఉంది. 2024లో 11,384 కోర్టుకేసులు అవినీతిలేని, అవినీతికేసులు వివిధకేసుల్లో విచారణకురానివి ఉన్నాయని సివిసి తెలిపింది. 2024లో సిబిఐ 807 కేసులు నమోదుచేసిందని, వీటిలో 674 రెగ్యులర్‌కేసులు, 133 కేసులుప్రాథమిక దర్యాప్తుకు సంబంధించినవిగా సివిసి వెల్లడించింది. 2024 డిసెంబరునాటికి సిబిఐ 529 కేసులు రిజిస్టరుచేసిందని, అవన్నీ దర్యాప్తు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటిలో 56 కేసులు ఐదేళ్ల పెండింగ్‌లో ఉంటే 60కిపైగా కేసులు మూడేళ్లు, 64కేసులు ఐదేళ్లకుపైబడి, 108 కేసులు ఏడాది నుంచి రెండేళ్లలోపు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 241 కేసులు ఏడాదిలోపు విచారణపెండింగ్‌లో ఉన్నట్లు సివిసి తెలిపింది. కేసునమోదుచేసిన ఏడాదిలోగా సిబిఐ దర్యాప్తుపూర్తిచేయాల్సి ఉందని విచారణ పూర్తి అంటే కోర్టులో ఛార్జిషీటును కూడా దాఖలుచేయాలని, కొన్నికేసుల్లో దర్యాప్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని సివిసి అభిప్రాయపడింది.

01-09pg10.qxd OK:01-09pg10.qxd 1/1/02 8:07 AM Page 1



### ఆసియా షూటింగ్ ఛాంపియన్‌లో..

# నం.వన్ భారత్

## 50 స్వర్ణాలతో ముగిసిన టోర్నీ



**న్యూఢిల్లీ:** అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత్ 50 బంగారు పతకాలతో ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2025ను ముగించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు చారిత్రాత్మక అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసి 50 స్వర్ణాలతో అగ్రస్థానంలో నిలిచింది. రైఫిల్, పిస్టల్ మరియు షాట్‌గన్ విభాగాలలో జరిగిన 15 ఒలింపిక్ ఈవెంట్లలో సీనియర్ భారత్ షూటర్లు 6 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. 8 స్వర్ణాలను గెలుచుకున్న ప్రపంచ పవర్‌హౌస్ చైనా కంటే వెనుకబడి, ఆతిథ్య కజకిస్తాన్ మరొకటి కైవసం చేసుకుంది. 100 పతకాల మార్కుకు కొద్ది దూరంలోనే భారత్ ఛాంపియన్‌షిప్‌ను ముగించింది. 26 రజతాలు, 23 కాంస్యాలతో సహా 50 స్వర్ణాలతో. ఆతిథ్య జట్టు 70 పతకాలు, 21 స్వర్ణాలతో రెండవ స్థానంలో ఉండగా, చైనా 15 స్వర్ణాలు, 37 పతకాలతో మొత్తం మీద 3వ స్థానంలో ఉంది. సీనియర్ మహిళల ఎయిర్ రైఫిల్‌లో రెండుసార్లు ఒలింపియన్ ఎలవెనిల్ వలరివన్ ఆసియా రికార్డు స్కోరుతో రెండవ ఆసియా కిరీటాన్ని (ఆమె మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అర్జున్ బాబుటాతో కలిసి డబుల్ స్వర్ణం గెలుచుకుంది). మహిళల ట్రాప్‌లో భారత్ తరపున నీరూ దండా తొలి స్వర్ణం, మహిళల 50 రైఫిల్ 3పొజిషన్‌లో సిఫ్ట్ కౌర్ సామ్రా తొలి ఆసియా టైటిల్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ పురుషుల టైటిల్ కైవసం, భారత్ జూనియర్ షూటర్లు కూడా అన్ని ఒలింపిక్ ఈవెంట్లలో పూర్తిగా ఆధిపత్యం చెలాయించడం ద్వారా దేశ ప్రతిభ ప్రదర్శించారు. ఒక్కొక్కరు 10 స్వర్ణాలు, 4 రజతాలు, 3 కాంస్య పతకాలను గెలుచుకున్నారు.

# యుఎస్ ఓపెన్‌లో యుకీ జోడీ ముందుకు

## బోపన్న ద్వయం నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్‌లో యుకీ భాంబ్రీ-మైఖేల్ వీనస్ ముందుకు దూసుకుపోగా, బోపన్న-కాదే ద్వయం మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. న్యూయార్క్‌లో ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ, అతని భాగస్వామి న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్ ఆధిపత్య విజయంతో రెండో రౌండ్‌కు దూసుకెళ్లగా, రోహన్ బోపన్న-అర్జున్ కాదే తొలి రౌండ్‌లో పరాజయంతో నిష్క్రమించింది. 14వ సీడ్ గా బరిలోకి దిగిన భాంబ్రి, వీనస్ జంట కేవలం గంట వ్యవధిలోనే అమెరికన్లు మార్కోస్ గిరోన్, లెర్నర్ టియన్ లను 6-0, 6-3 తేడాతో ఓడించారు. రెండో సెట్ ప్రారంభంలోనే బ్రేక్ చేసి మ్యాచ్‌ను ముగించారు. మొత్తం మూడు ఆటలను మాత్రమే కోల్పోయారు. ఇక మొనాకోకు చెందిన రొమైన్ ఆర్నియోడోతో జతకట్టిన బోపన్న, అమెరికన్ ద్వయం రాబర్ట్ క్యాష్-జేమ్స్ ట్రేసీ చేతిలో 4-6, 3-6 తేడాతో ఓడిపోయాడు. దాదాపు 65 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో క్యాష్-ట్రేసీ కీలకమైన బ్రేక్ పాయింట్లను సద్వినియోగం చేసుకుని ఓటమిని చవిచూశారు. యుఎస్ ఓపెన్‌లో అరంగేట్రం చేసిన అర్జున్ కాదే, ఈక్వెడార్‌కు చెందిన డియెగో హిడాల్గోతో కలిసి రెండవ సీడ్ జంట మేట్ పావిక్-మార్సెలో అరెవాలోతో తలపడ్డారు. కాదే-హిడాల్గో మొదటి సెట్‌ను 7-5తో కైవసం చేసుకున్నా, చివరికి హోరాహోరీ పోరులో 7-5, 6-7(4), 36తో ఓడిపోయారు. దీంతో పురుషుల డబుల్స్‌లో భాంబ్రీ-వీనస్ మాత్రమే భారత్ తరపున టోర్నీలో కొనసాగుతున్నారు.

### ముక్కోణపు టి20లో..

# పాక్ రెండో విజయం

## 31 రన్స్ తేడాతో యుఎఇ చిత్తు

**న్యూఢిల్లీ:** ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాకిస్థాన్ అదరగొడుతోంది. ఈ ట్రైసిరీస్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తు చేసిన పాకిస్థాన్ ఇప్పుడు రెండో మ్యాచ్‌లో యుఎఇ పై అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. షార్జాలో ఆదివారం



జరిగిన మ్యాచ్‌లో యూఏఈపై 31 పరుగుల తేడాతో మెన్ ఇన్ గ్రీన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌటైంది. పాక్ బ్యాటర్లలో సైమ్ ఆయుబ్ (38 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69), హసన్ నవాజ్ (26 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 56) మెరుపు హాఫ్ సెంచరీలతో మెరిశారు. వారితో మహ్మద్ నవాజ్ (25), అష్రాఫ్ (16) రాణించారు. యూఏఈ బౌలర్లలో సిద్దఖీ, నగీర్ ఖాన్ తలా 3 వికెట్లు పడగొట్టగా, హైదర్ అలీ 2 వికెట్లు సాధించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 176 పరుగులకే పరిమితమైంది. యూఏఈ బ్యాటర్ ఆసిఫ్ ఖాన్ (35 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 77) మెరుపు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ తన జట్టును గెలిపించుకోలేకపోయాడు. అతడితో మహ్మద్ వసీం (33) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాక్ బౌలర్లలో హసన్ అలీ 3 వికెట్లు పడగొట్టగా, నవాజ్ 2, మిర్జా, ఆయూబ్ ఒక్క వికెట్ సాధించారు.







# రాజస్థాన్ రాయల్స్‌లో అంతర్గత విభేదాలు

## మూడు గ్రూపులుగా టీం.. కెప్టెన్ రేసులో ముగ్గురు

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్ జట్టులో అంతర్గత గొడవలు మొదలయ్యాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. తాజాగా రాహుల్ ద్రవిడ్ రాజీనామా చేయడం దాని వెనుక ఈ విభేదాలే కారణాలు అని తెలుస్తోంది. జట్టు మూడు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూపు ఒక్కో ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని పట్టుదలతో ఉన్నాయి. ద్రావిడ్ కోచింగ్‌లో భారత టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచింది. దాని తర్వాత రాజస్థాన్ తమ మాజీకెప్టెన్ ద్రావిడ్‌ను హెడ్ కోచ్‌గా నియమించింది. కానీ ఒక సీజన్ తర్వాతే ఆయన జట్టు నుంచి తప్పుకున్నాడు. ద్రావిడ్‌కు మరో పోస్ట్ ఆఫర్ చేసినా ఆయన అంగీకరించలేదు. ఫ్రాంచైజీ తీసుకుంటున్న నిర్ణయాలు ద్రావిడ్ ప్రణాళికలకు భిన్నంగా ఉండటం వల్ల ఆయన రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో జట్టు 3గ్రూపులుగా విడిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌లో ఒక గ్రూపు రియాన్ పరాగ్‌ను కెప్టెన్‌గా చేయాలనుకుంటోంది. పరాగ్ గతంలో సంజు శాంసన్ లేని సమయంలో, ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 23 ఏళ్ల పరాగ్ 2019 నుంచి ఈ జట్టులో ఉన్నాడు. ఆయన ఇప్పటివరకు 84 మ్యాచ్‌లలో 1566 పరుగులు చేశాడు. అలాగే మరో గ్రూప్ యశస్వి జైస్వాల్‌ను కెప్టెన్‌గా చేయాలని యత్నాలు చేస్తోంది. యశస్వి తన మొదటి సీజన్ నుంచే రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అతను 2020లో తొలిసారి ఈ జట్టు కోసం ఆడాడు. యువకుడైన జైస్వాల్ ప్రస్తుతం భారత జట్టులో కూడా ఉన్నాడు. ఆసియా కప్ జట్టులో అతను రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్నాడు. కాగా మూడో గ్రూపు సంజు శాంసన్ కెప్టెన్‌గా కొనసాగాలని కోరుకుంటోంది. కొన్ని రోజుల క్రితం, రాజస్థాన్ శాంసన్‌ను ట్రేడ్ డీల్ ద్వారా మార్చవచ్చని చర్చ జరిగింది. 30 ఏళ్ల సంజు శాంసన్ 2013లో రాజస్థాన్ రాయల్స్‌కు తొలిసారిగా ఆడాడు. ఆ తర్వాత 2015 వరకు ఈ జట్టులో ఉన్నాడు. 2016, 2017లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడి, 2018లో తిరిగి రాజస్థాన్‌కు వచ్చాడు. అప్పటి నుంచి ఈ జట్టులో కొనసాగుతూ ఇప్పుడు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఐపీఎల్‌లో మొత్తం 177 మ్యాచ్‌లలో 4704 పరుగులు చేశాడు. సంజు ఆసియా కప్ 2025 జట్టులో కూడా ఉన్నాడు.

### మహిళల ఛాంపియన్‌షిప్..

# భారత్ ఓటమి

## 3-4 తేడాతో బంగ్లాదేశ్ విక్టరీ





**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్ 17 మహిళల ఛాంపియన్‌షిప్-2025 చివరి పూల్ మ్యాచ్‌లో బాంగ్లాదేశ్ చేతిలో భారత్ ఓటమి చెందింది. భూటాన్‌లోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ చివరి మ్యాచ్‌లో అత్యధిక స్కోరింగ్ థ్రిల్లర్‌లో బంగ్లాదేశ్ కొన్ని గోల్స్‌తో మూడుసార్లు ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో భారత్ మహిళా జట్టు తన ప్రచారాన్ని నిరాశాజనకంగా ముగించింది. ఈ ఓటమి చెందినప్పటికీ, యంగ్ టైగ్రెస్సెస్ ఛాంపియన్లుగా నిలిచారు. చేతిలో ఒక ఆట ఉండగానే పాయింట్ల పట్టికలో తిరుగులేని ఆధిక్యాన్ని సంపాదించారు. యంగ్ టైగ్రెస్సెస్ 5 విజయాలు, ఒక ఓటమితో మహిళల ఛాంపియన్‌షిప్‌ను ముగించింది. తొలి నిమిషంలోనే బంగ్లాదేశ్ తరపున పూర్ణిమ మర్మ గోల్ చేయగా, 9వ నిమిషంలో భారత క్రీడాకారిణి అనుష్క కుమారి గోల్ చేసి స్కోరును సమం చేసింది. అయితే, 34వ నిమిషంలో ఆల్పి అక్టర్ గోల్ చేయడంతో బంగ్లాదేశ్ తిరిగి ఆధిక్యాన్ని పొందింది. 48వ నిమిషంలో సొరవి ప్రీతి దాన్ని పొడిగించింది. 65వ నిమిషంలో ప్రీతికా బర్మన్ చేసిన స్ట్రైక్‌తో భారత్ గోల్‌ను వెనక్కి తీసుకుంది. 89వ నిమిషంలో కెప్టెన్ జులన్ గోల్‌ను సమం చేసింది. ఇంజురీ టైమ్‌లో ప్రీతి మళ్ళీ గోల్ చేసి బంగ్లాదేశ్‌కు విజయాన్ని అందించింది. ఆట ప్రారంభమైన 30 సెకన్లలోనే పూర్ణిమ మర్మ ద్వారా బంగ్లాదేశ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దీనితో యంగ్ టైగ్రెస్సెస్ మొత్తం టోర్నమెంట్‌లో ఇచ్చిన తొలి గోల్‌గా నిలిచింది. క్లీన్ షీట్ పరంపర ముగిసింది.

# 77 యాప్‌లు ప్లేస్టోర్‌నుంచి తొలగింపు




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. ఈ యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమే యాప్‌లను ప్రచురించగలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్ నుంచి ఒక యాప్ అదృశ్యమైతే.. దాని అర్థం డెవలపర్ దాన్ని తీసివేసినట్లు కాదని గూగుల్ వినియోగదారులను హెచ్చరించింది. తరచుగా దీనికి కారణం యాప్ నియమాలను ఉల్లంఘించడమే. అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లో ఉంటే అది రన్ అవుతూనే ఉంటుంది. కానీ, అది మరిన్ని అప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమాదకరమైనదిగా తేలితే ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని రివ్యూలను చదవాలని విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది.




## భారత్‌లోకి మళ్లీ టిక్‌టాక్!

### నియామకాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారత్‌లోనిషేధం ఎదుర్కొంటున్న ప్రముఖ సోషల్‌మీడియా యాప్ టిక్‌టాక్ తాజా ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీచేసింది. గురుగ్రామ్‌లోని తన ఆఫీస్‌లో 2 ఖాళీలను భర్తీచేయనున్నట్లు పోస్టుచేసింది. వీటిలో ఒకటి కంటెంట్ మోడరేటర్ బెంగాలీ మాట్లాడే అభ్యర్థి, మరొకటి మంచి భాగస్వామ్యం, కార్యకలాపాల నాయకత్వానికి సంబందించినపోస్టులు. ఈ క్రమంలో టిక్‌టాక్‌సేవలు మళ్లీ భారత్‌లో అందుబాటులోకి వస్తున్నట్లుప్రచారం జోరందుకుంది. టిక్‌టాక్ వెబ్‌సైట్‌ను అనేకమందియాక్సెస్‌చేస్తున్నారు. అయితే దానిలోకి లాగిన్‌కావడం, విడియోలను చూడటం సాధ్యంకావడంలేదు. మరోవైపు కేంద్రం మాత్రం టిక్‌టాక్‌పై ఇప్పటికీ నిషేధం కొనసాగుతోందని స్పష్టంచేసింది. భారత్‌లో టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించేందుకు ఎటువంటి ఆదేశాలు జారీ కాలేదని అధికారులు తెలిపారు. ఆగస్టు 22న కూడా ఇలాంటి వార్తలను ప్రభుత్వం ఖండించింది. టిక్‌టాక్ వెబ్‌సైట్‌లోసేవలు అందుబాటులో లేవని చూపించేది. ఇపుడు మాత్రం అబౌట్ ఆజ్‌పేజీ ఓపెన్ అవుతోంది. కానీవిడియోలు కనిపించడంలేదు. యాప్‌కూడా ఆండ్రాయిడ్‌ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్‌చేయడానికి అందుబాటులోలేదు. భారత్‌లో టిక్‌టాక్‌సేవలను మేం పునరుద్ధరించడంలేదని భారత సర్కార్ ఆదేశాలు పాటిస్తున్నట్లు టిక్‌టాక్‌ప్రతినిధి తెలిపారు. బీజింగ్ న్యూఢిల్లీ సంబంధాలు వేగంగా పునరుద్ధరణజరుగుతున్న వేళ ఈ నియామకాలప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోంది. అలాగే యాడ్స్‌పైనా నిషేధం తొలగించవచ్చనే ప్రచారం యూజర్లమధ్య నలుగుతోంది.

# నేటినుంచి మారనున్న రూల్స్ ఇవిగో!

**ముంబయి, ఆగస్టు31:** ఆర్థికసంవత్సరంలో సెప్టెంబర్ నుంచి పలు రూల్స్ మారనున్నాయి. ఈనెలలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు, యూపీఎస్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన నియమాలను మారనున్నాయి. అలాగే, ఎల్‌పీజీ ధరలు సైతం మారే సూచనలున్నాయి. ఐటీఆర్ దాఖలు చేసేందుకు చివరి తేదీ జులై 30 కాగా ఆదాయపు పన్నుశాఖ సెప్టెంబర్ వరకు పొడిగించింది. తప్పనిసరిగా సెప్టెంబర్ 15 లోపు ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.




లేకపోతే నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. యూపీఎస్ఎన్‌పీఎస్ అంటే నేషనల్ పెన్షన్ సిస్టమ్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 30లోగా ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో జూన్ 30 వరకు గడువు ఉండగా సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించారు.

ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్‌ను మార్పులు చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. రూల్స్ ప్రకారం కొన్ని కార్డుల రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించింది. ఇకపై డిజిటల్ గేమింగ్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో లావాదేవీలపై రివార్డ్ పాయింట్లు పొందలేరు. సెప్టెంబర్ ఒకటి నుంచి ఎల్‌పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రతినెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఎల్‌పీజీ ధరలు మారే అవకాశం ఉంది.

### కార్పొరేట్ విదేశీ వాణిజ్య

# రుణాల్లో భారీ పెరుగుదల




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** విదేశీ వాణిజ్య రుణాలపరంగా ఈ ఏడాది ఏప్రిల్‌జూన్‌త్రైమాసికంలో గణనీయంగా పెరిగాయి. గత ఏడాది ఇదేకాలంలో 2.8 బిలియన్ డాలర్లు రుణం పొందితే ఈసారి ఇదేకాలంలో ఏకంగా 4.6 బిలియన్ డాలర్లకుపెరిగాయి. భారతీయ రిజర్వ్‌బ్యాంకు ఈ డేటా వివరాలను విడుదలచేసింది. ఆగస్టు నెలవారీ బులిటెన్‌లో విదేశీ వాణిజ్యరుణాలకు రిజిస్ట్రేషన్లు మెరుగుపడుతున్నట్లు తెలిపింది. అయితే తొలిత్రైమాసికంలో రిజిస్ట్రేషన్‌లు మందగించాయి. గత ఏడాది 11.1 బిలియన్ డాలర్ల రుణాలకోసం దరఖాస్తులు వస్తే ఈ ఏడాది 9.1 బిలియన్ డాలర్లకు మాత్రమే రిజిస్ట్రేషన్లు వచ్చినట్లు తెలిపింది. నికర రాబడులు రుణాలు పెరుగుతున్నా రిజిస్ట్రేషన్లలో స్వల్పంగా మందగమనం ఉన్నట్లు గుర్తించింది. ఐపిఒలు, విదేశీ వాణిజ్యరుణాలరూపంలో మూలధన వ్యయాలకోసం ముందు త్రైమాసికంతో పోలిస్తే కొంత తగ్గాయి. నెలవారీ ధోరణులు చూస్తే క్రమానుగతంగా జూన్‌లో కేవలం 0.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే మేనెలలో 1.2 బిలియన్ డాలర్లని ఆర్బీఐ తెలిపింది. ఇసిబి రిజిస్ట్రేషన్లపరంగా జూన్‌లో 3.5 బిలియన్ డాలర్లకు చేరాయి. అదే మేనెలలో 2.7 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తెలిపింది. ఇక విదేశీ వాణిజ్యరుణాలకోసం 113 రిజిస్ట్రేషన్లు జూన్‌లో వచ్చాయి. వీటి విలువలుమొత్తం 3.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే మేనెలలో 2.73 బిలియన్ డాలర్లకోసం 100 రిజిస్ట్రేషన్లురాగా జూన్2024లో 2.81 బిలియన్‌డాలర్ల విలువైన 125 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్బీఐ విశ్లేషించింది. ఉత్పత్తిరంగానిక ఇచెందిన కార్పొరేట్ సంస్థలు 954 మిలియన్ డాలర్లమేర జూన్‌లో దరఖాస్తులుచేసాయి. అదే గత ఏడాది జూన్‌లో 603 మిలియన్ డాలర్ల విలువైన రిజిస్ట్రేషన్లు మాత్రమే ఉన్నాయి. సేవలరంగంలో ఇసీబిలకోసం 19 మిలియన్ డాలర్ల దరఖాస్తులు వచ్చాయి. అదే గత ఏడాదిజూన్‌లో 37 మిలియన్ డాలర్లతోపోలిస్తే తగ్గాయి. ఇక ఎన్బీఎఫ్‌సిలు గత ఏడాది 1.31 బిలియన్ డాలర్లకు రిజిస్ట్రేషన్‌లు దాఖలుచేస్తే ఈసారి కేవలం 682 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఫిక్సెడ్ వడ్డీరేట్ల పరిధి శూన్యశాతంనుంచి 10.50శాతంవరకూ ఉన్నాయి. అదే గత ఏడాది జూన్‌లో జీరో నుంచి 11శాతం వరకూ ఉన్నట్లు వెల్లడించింది.

# రూ.17,200 కోట్లకు టాటా మెగా ఐపిఒ!

**న్యూఢిల్లీ,ఆగస్టు 31:** స్టాక్ మార్కెట్లలోకి మరో భారీ ఐపిఒ వస్తోంది. టాటా గ్రూప్‌లోని టాటాక్యాపిటల్ ఇపుడు తన తొలిపబ్లిక్ ఆఫరింగ్‌తో వస్తోంది. సెప్టెంబరు 22వ తేదీ రూ.17,200 కోట్ల విలువైన ఐపిఒను మార్కెట్‌కు తీసుకువస్తోంది. ఈ ఐపిఒద్వారా టాటా క్యాపిటల్‌కి దాదాపు 11 బిలియన్ డాలర్లు అంటే రూ.91 వేల కోట్లకుపైగా విలువలుపెరుగుతాయని అంచనాలున్నాయి. మొత్తం 47.58 కోట్ల షేర్లు అమ్మకానికి వస్తున్నాయి. వీటిలో 21కోట్ల షేర్లు కొత్తగా ఇష్యూ అవుతాయి. 26.58 కోట్ల షేర్లు ఆఫర్‌ఫర్‌సేల్ అంటే ఒఎఫ్ఎస్‌ద్వారా ప్రస్తుత వాటాదార్లు విక్రయిస్తారు. టాటాసన్స్ 23 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. ఐఎఫ్‌సి అంటే ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ 3.58 కోట్లషేర్లు అమ్ముతోంది. ప్రస్తుతం టాటాసన్స్ టాటాక్యాపిటల్‌లో 88.6శాతం వాటాతో ఉంది.ఐఎఫ్‌సి వద్ద 1.8శాతం వాటాలున్నాయి. ఈ ఐపిఒద్వారా వచ్చే నిధులు మూలధన బేస్ పెంచేందుకు వినియోగిస్తామని తెలిపింది. జూన్‌లో హెచ్‌డిబి ఫైనాన్షియల్ 12,500 కోట్లకు ఐపిఒకు వచ్చింది. తొలిరోజు లిస్టింగ్‌లో బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్‌కూడా 135శాతం ప్రీమియంతో ముగిసింది. టాటా క్యాపిటల్‌మొత్తం రుణాలు రూ.2.26 లక్షలకోట్లకు చేరాయి. 2025లో సంస్థ లాభం 3646.6 కోట్లుగా ఉంది. 2023లో 3029.2కోట్లతో పోలిస్తే 10శాతం వార్షిక వృద్ధిని నమోదుచేసింది. స్థూల రానిబాకీలు 1.9శాతంతో తక్కువగానే ఉన్నాయి. నికర పారుబాకీలు 0.8శాతంమాత్రమే ఉన్నాయి. 2007లో వ్యాపారం ప్రారంభించిన టాటా క్యాపిటల్ ఇప్పటివరకూ 70 లక్షలమంది కస్టమర్లకు సేవలందించినట్లు వెల్లడించింది.

# పాస్‌వర్డ్‌లు వెంటనే మార్చుకోండి..

## 2 ఎస్వీ అమలుచేయండి..

### జిమెయిల్ కస్టమర్లకు గూగుల్ హెచ్చరిక




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** జీమెయిల్ ఖాతాదారులకు గూగుల్ అత్యవసర హెచ్చరికలు జారీచేసింది. 2.5 బిలియన్ జిమెయిల్ ఖాతాదారుల పాస్‌వర్డ్‌లు ప్రమాదంలో ఉన్నాయని వెంటనే మార్చుకోవాలనిహెచ్చరించింది. సైబర్‌సెక్యూరిటీ బలోపేతంకావాలంటే వెంటనే పాస్‌వర్డ్ మార్చుకోవాలని అలాగే టూస్టెప్ వెరిఫికేషన్ అంటే టూఎస్వీని తప్పనిసరిగా వర్తింపచేసుకోవాలని సూచించింది. హ్యాకింగ్ కుట్రలు భారీగాపెరగడంతో కస్టమర్లు అప్రమత్తం కావాలని, హ్యాకింగ్ వెనక షైనీ హంటర్స్ అనే అంతర్జాతీయ హ్యాకర్లముఠా ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. 2020 నుంచి యాక్టివ్‌గా ఉన్న ఈగ్రూప్‌పై ఇప్పటికే ఎటిఅండ్‌టి, మైక్రోసాఫ్ట్, సాంటాండర్, టికెట్‌మాస్టర్ వంటి సంస్థల డేటాలీక్ కేసుల్లోప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ హ్యాకర్లు ఫిషింగ్‌పద్ధతిని ప్రధాన ఆయుధంగా వాడుతున్నారని గూగుల్ తెలిపింది. నకిలీ ఇమెయిళ్లు పంపించి యూజర్లను వేరే లాగిన్‌పేజీలలోకి మళ్లించడం, సెక్యూరిటీ కోడ్‌లు సహా కీలక సమాచారాన్ని దోచుకోవడం వీరి ప్రధాన వ్యూహం. గూగుల్‌జూన్‌లోనే ఒక బ్లాగ్‌పోస్ట్‌లో షైనీ హంటర్స్‌గ్రూప్ డేటా లీక్‌సైట్‌ప్రారంభించడానికి సిద్ధమవుతోందని భావిస్తున్నట్లు గూగుల్ తెలిపింది సున్నితమైన సమాచారం దోపిడీ అవుతుందని గుర్తించాలని కోరింది. పాస్‌వర్డ్ మార్చుకోవడంతోపాటు 2ఎస్వీని వెంటనే అమలుచేసుకోవాలని సూచించింది. 2ఎస్వీ ప్రారంభిస్తే దొంగలు అకౌంట్‌లోకి చొరబాటుచేయలేరని అన్నారు. బ్రిటన్‌లోని యాక్షన్‌ఫ్రాడ్‌కూడా ఇమెయిళ్లు సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపింది. జిమెయిల్‌కే కాకుండా బ్యాంకింగ్, షాపింగ్, సోషల్‌మీడియా ఖాతాలన్నింటి సర్వీసుల్లోను 2ఎస్వీ ఆప్షన్ అందుబాటులో ఉంది. సెక్యూరిటీసెట్టింగ్స్‌లో టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్‌లేదా మల్టీఫ్యాక్టర్ ఆథెంటికేషన్ పేరుతో అందుబాటులో ఉంటుందని గూగుల్ స్పష్టంచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త

25 Glorious years

## మానవత్వం మరిచి శవరాజకీయాలు చెయ్యొద్దు : ఏఎంసీ చైర్మన్ ముఖి



పాచిపెంట, ఆగస్టు 31, ప్రభాతవార్త

మానవత్వాన్ని మంటగలిపి శవ రాజకీయం చేయడం ఎంపీపీ ప్రమీలకు సమంజసం కాదని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దగెడ్డ జలాశయంలో చేపలు వేటకు వెళ్లి జన్ని బాలరాజు ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వారి కుటుబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని కుటుంబానికి హామీ ఇచ్చినట్టు సూర్యనారాయణ యుగంధర్ స్పష్టం చేశారు. మత్స్యకారుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వమే విస్మరించిందని ఆ విషయం మర్చిపోయి ఎంపీపీ బి ప్రమీల ప్రెస్ నోట్ రిలీజ్ హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో మత్స్యకారుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందో, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో చెప్పాలని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల అభివృద్ధికి కనీసం చేప పిల్లలను కూడా జలాశయాల్లో గత వైసిపి ప్రభుత్వం విడిచిపెట్టలేదని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అదే రీతిలో సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తున్నామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసి వారి సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో విస్మరించింది గతంలో వైసిపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. గతంలో పెద్ద గెడ్డ జలాశయంలో ప్రమోదవశాత్తుపడి గల్లంతై మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం ఏమి ఆదుకున్నారో చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నియోజవర్గంలో పూర్తిస్థాయిలో అన్ని రంగాల్లోఅభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక శవరాజకీయాలు చేస్తున్నారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, పిఎసిఎ సి ఎస్ అధ్యక్షులుమాదిరెడ్డి మజ్జారావు, కేసలి గ్రామ టిడిపి అధ్యక్షులు ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు పెద్ద మార్కెట్‌లో ఆయిల్స్ పెద్ద మోసాలు ..!

### మంత్రి ఇలాకాలో మోసం చేస్తున్న వ్యాపారులు -తూతూ మంత్రంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు -బలైపోతున్న నియోజవర్గ గిరిజనులు పట్టణ ప్రజలు

సాలూరు ఆగస్ట్ 31 ప్రభాతవార్త

మీ ఆరోగ్యం బాగుండాలి అంటే బజార్‌లో దొరికే వంటనూనెలు (ఆయిల్స్) వాడొద్దని డాక్టర్లు హెచ్చరిస్తుంటే అందులో కూడా కల్తీ చేసిన వంటనూనెలు బహిరంగ మార్కెట్ లో అమ్మకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణంలో పెద్ద టాక్ నడుస్తుంది. ఈమధ్య సాలూరు పెద్ద మార్కెట్ లో కల్తీ ఆయిల్స్ కేరాఫ్ అడ్రస్‌గా దందా జరుగుతోందని సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు వైరల్ అయ్యాయి .ఆ వివరాల్లోకి వెళితే ఇన్నాళ్లు నియోజకవర్గంలో ఉన్న గ్రామసంతల్లో అమాయకమైన గిరిజనులను మోసం చేస్తూ వ్యాపారులు కల్తీ నిత్యవసర వస్తువులను అంటగడుతు పబ్బం గడుపుతున్నారని విన్నాం. ఇప్పుడు సాక్షాత్తు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి ఇలాకాలో ఉన్న సాలూర్ పెద్దమార్కెట్ లో గిరిజనులను దగా చేస్తూ వ్యాపారస్తులను ఏంచే యాలో మీ ఊహకే వదిలేస్తున్నాం. పెద్ద బజార్లో వంటనూనెలు కొనాలంటే ముందుగా ఎక్స్పైర్ డేటు నిషితంగా గమనించి చూస్తే వ్యాపారుల మోసాలు అర్థమౌతాయి. అలాగే ఎక్స్పైర్ డేట్ దాటిపోయిన అయిల్ బాటిల్స్ ప్యాకెట్లకు ప్రత్యేక స్టిక్కర్లు అంటించి వారికి నచ్చిన డేట్ మంత్ ఇయర్ లేబుళు అంటిస్తూ అమాయకమైన గిరిజనులను ప్రజలను కొంతమంది వ్యాపారస్తులు మోసం చేస్తున్నారు. ఇది ఇలాఉంచితే ఈ మాయాజాలం గ్రామ సంతల్లో కాకుండా పట్టణ పెద్ద మార్కెట్‌లో జరగడం గమనర్హం. అంతే కాకుండా ఇటువంటి కల్తీ నూనెలు ఎక్కువగా పెద్దబజార్‌లో ఇంకా ఏజెన్సీ ప్రాంతాల సంతల్లో గిరిజనులు ఎక్కువగా కొని మోసపోతున్నారు. ఈ దందాపై ఫిర్యాదు అందుకున్న ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ వినోద్ సాలూరు పెద్ద మార్కెట్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. అందులో భాగంగా కిరాణా షాపులు అలాగే ఆయిల్ షాపులు కల్తీ నూనెలు విక్ర యిస్తున్నారని గుర్తించి రెండు షాపులపై కేసులు నమోదు చేశారు. అలాగే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చి వదిలేసారు. ఇది మళ్లీ రిపీట్ అయితే అధికారులు ఏం చేస్తారో అని పట్టణ ప్రజలు వెయిటింగ్ చేస్తున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, ఆగస్ట్ 31 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలంలో చినమేరంగి, బీజేపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కు నూతనంగా ఏర్పడిన పాలకవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారనిన్నారు. రైతు సంక్షేమానికి కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. పి ఎ సి ఎస్ లకు నూతనంగా ఏర్పడిన అధ్యక్షులు డైరెక్టర్లు రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ రుణాలు సక్రమంగా అందజేయాలన్నారు. చినమేరంగి పిఏసిఎస్ అధ్యక్షునిగా రెడ్డి బలరాం స్వామి నాయుడు, డైరెక్టర్లుగా సిరిసిబిల్లి శంకర్రావు, రెడ్డి రామినాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపురం పిఏసిఎస్ అధ్యక్షునిగా ద్వారపురెడ్డి సోములు మాస్టారు, డైరెక్టర్లుగా బంకుపల్లి నర్సింగరావు, వావిలాపల్లి అప్పలనాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చినమేరంగి పి ఎ సి ఎస్ సి ఈవో సామల పోలిరాజు, బీజేపురం సీఈవో చీపురుపల్లి తిరుపతి పిఏసి ఎస్ ల సిబ్బంది, ఎంపీపీ బొంగు సురేష్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు, వట్టిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఎం సత్యం నాయుడు, వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు జి శ్రీరామ్ మూర్తి నాయుడు, దాసరి రామారావు నాయుడు, లంక గోపాలం, మజ్జి చంద్రమౌళి, బొత్స సూర్య ప్రకాశరావు, రాగాల అప్పలకొండ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వారణాసి శివకుమార్, చినమేరంగి పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు అల్లు ఈశ్వరరావు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం విమర్శించే అర్హత మీకు లేదు.. మాజీ ఎంపీ బెల్లాన..



చీపురుపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులుగా, మంత్రిగా, చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా పనిచేస్తున్న మీరు ఉత్తరాంధ్ర అభివృద్ధిపైన మాట్లాడే అర్హత మీది కాదని విజయనగరం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నాడు ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియకుండా స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడిన మంత్రి బొత్స సత్యనారాయణకు సవాలు విసరడం హాస్యస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి ఏ ప్రభుత్వ పాలనలో జరిగిందో తేల్చుకోవడానికి మీరు సిద్ధంగా ఉంటే వేదిక చెప్పండి రికార్డ్ ఆధారాలతో హాజరు కావడానికి మేము సిద్ధంగా ఉన్నామంటూ వెల్లాను చంద్రశేఖర్ స్థానిక శాసనసభ్యులు కళా వెంకటరమణ హెచ్చరించారు. చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందరు మీరు రాజాంలో కూర్చుని అధిష్టానం మెప్పు పొందడానికి, మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి పొందడం కోసం తమ నాయకుడైన బొత్స సత్యనారాయణ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సవాలు విస్తరణ సరికాదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపైన శాసనసభ్యులు కళా వెంకట్రావుకి సరైన అవగాహన లేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత విజయనగరం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శాశ్వత నిర్మాణాలు చేపట్టిందన్నారు. ఎవరో రాసిన స్క్రిప్ట్ ని చూసి చదువుతూ ఎమ్మెల్యేగా తాను ఉన్నానంటూ గుర్తు చేసుకోవడానికి పనికిమాలిన సవాళ్లు విసురుతున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలోని ఏ జిల్లాలో నైనా, ఏ నియోజకవర్గంలో అయినా అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ముఖాముఖి తేల్చుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలోని ఉత్తరాంధ్రలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఏడాదిన్నర పాలన గడుపుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక శాసనసభ్యులు తామే చేశామంటూ సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఇందిరమ్మ త్రాగునీటి వసతులు, సాగునీటి వసతులు, మెడికల్ కళాశాలలు, మహిళా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గతంలో అమలు చేసిన పథకాలను ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలు జరుపుతూ సొంత బాకాలు ఊదుకుంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఊకదంపుడు ఉపన్యాసాలు చేసిన కూటమి పాలకులు పూర్తిగా రైతుల సంక్షేమాన్ని విస్మరించింది అన్నారు. ప్రస్తుత కాలంలో రైతులకు అవసరమైన ఎరువులను కూడా కూటమి ప్రభుత్వం అందజేయడం లేదన్నారు.. గ్రామాల వారీగా రైతులకు యూరియా ఎరువులు అందజేయడంలో కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇరువుల బస్తాలను అధిక ధరలకు అమ్ముకుంటూ రైతుల నోట మట్టి కొడుతున్నారని ఆయన ఆరోపించారు.అదేవిధంగా విద్యాభివృద్ధి కోసం కృషి జరుపుతున్నామంటూ అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆసిస్పదంగా ఉందన్నారు. జిల్లాలోని భోగాపురం ఎయిర్పోర్ట్, తోటపల్లి కాలువ, జేఎన్టీయూ కళాశాల, మెడికల్ యూనివర్సిటీ, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పేదలకు అవసరమైన సేవలను అందుబాటు చేయడంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రస్తుతం కోటమే పాలకులు తాము చేస్తున్న అభివృద్ధి పనులుగా సొంత డబ్బా కొట్టుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సీనియర్ నాయకులుగా కిమిడి కళా వెంకట్రావు మంత్రి పదవి పొందడం కోసం పార్టీ అధిష్టానం ఆశీస్సుల కోసం తమ నాయకుడైన బొత్స సత్యనారాయణ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఒప్పుకునేది లేదని ఆయన హెచ్చరించారు. చీపురుపల్లిలో గిరి పొందిన కళా వెంకట్రావు రాజాం కేంద్రంగా పరిపాలన చేయడంతో ఓట్లు వేసిన ప్రజలు సైతం తన పరిపాలనను హేళన చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఉత్తరాంధ్ర కాపుల కోసం బీసీ

## నాగేశ్వరరావు మాస్టారికి ఘన సత్కారం



నెల్లిమర్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండలంలో సుదీర్ఘ కాలం పనిచేసి, ప్రస్తుతం గరివిడి మండలం చుక్కవలసలో ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఎన్ను నాగేశ్వరరావు కు ఘనంగా సన్మానం జరిగింది. సత్కార సభలో పాల్గొన్న వక్తలు అందరూ నాగేశ్వరరావు ఉపా ధ్యాయునిగా, సంఘ నాయకునిగా అందించిన సేవలను కొనియాడారు. నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి మండలాల నుండి పెద్దఎత్తున ఉపాధ్యాయులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ సభకు ఎంఈఓ ఈపు విజయ్ కుమార్, గరివిడి యం.ఇ.ఒ పోలుబోతు రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం యం.ఇ.ఒ మాతా చంద్రశేఖర్, గరివిడి యం.ఇ.ఒ 2 అప్పన్న, డెంకాడ యం.ఇ.ఒ 2 చిన్నికృష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు డి.రాము, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతకింది ఆనందమూర్తి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు వై.సత్యం, సదాశివరావు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, ఎన్.వి.పైడిరాజు, పి ఆర్.టి.యు నాయకుడు కె.రామకృష్ణ, దత్తిరాజేరు జడ్.పి.టి.సి రాజేశ్వరి, దత్తిరాజేరు మాజీ జడ్.పిటిసి మంత్రి అప్పలనాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్ను కృష్ణమూర్తి, పారసాం యం.పిటిసి సంగరెడ్డి జగన్నాథం, సోదరులు ఎన్ను బుచ్చంనాయుడు, స్కూల్ అసిస్టెంట్ ఎన్ను నారాయణప్పల నాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్వరలో చీడిపాలెంకు బీటీ రోడ్డు నిర్మాణం..

శృంగవరపుకోట,ఆగస్టు31,ప్రభాతవార్త



మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చీడిపాలెంకు త్వరలో మహర్దశ పట్టనుంది.బొడ్డవర-తాటిపూడి ప్రాంతం మధ్య ఉన్న ప్రధాన రహదారి నుంచి చీడిపాలెం వరకు పక్కా బీటీ రోడ్డు నిర్మాణం జరగనున్నట్లు తెలుస్తుంది. జిందాల్ సంస్థ స్వచ్ఛందంగా సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం. ఎన్నో ఏళ్ళుగా చీడిపాలెం గ్రామానికి పక్కా రోడ్డు లేకపోవడంతో రాకపోకలు సాగించేందుకు గ్రామస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇక బీటీ రోడ్డు నిర్మాణం జరిగితే చీడిపాలెం ప్రజల రాకపోకలకు ఇక మేలు జరిగినట్లే.

## రోడ్డు పక్కనే చెత్త..డంపింగ్ యార్డు ఉన్నా ఇదే పరిస్థితి..



శృంగవరపుకోట,ఆగస్టు31,ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర గ్రామ ముఖద్వారంలో విశాఖ-అరుకు ప్రధాన రహదారి పక్కనే పెద్ద ఎత్తున చెత్త పడేయడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రతీ రోజూ గ్రామంలో సేకరిస్తున్న చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది రోడ్డు పక్కనే వేస్తున్నారు.గ్రామ ముఖ ద్వారం సమీపంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికీ అక్కడ వేయవలసిన చెత్తను రోడ్డు పక్కన వేయడంతో పెద్దఎత్తున అపారిశుద్ధ్యం నెలకొందని స్థానికులు తెలిపారు. అలాగే విపరీతమైన దుర్వాసన వెలువడి దోమలు కూడా చెలరేగుతున్నాయని ఇంకా అంటు రోగాలు కూడా వ్యాప్తి చెందే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేందుకు పంచాయతీ అధికారులు తగుచర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గవర్నర్ అశోక్‌కు ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు

నెల్లిమర్ల,ఆగస్టు 31, ప్రభాతవార్త



గోవా గవర్నర్గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా విజయనగరం స్వగృహానికి వచ్చిన పూసపాటి అశోక్ గజపతిరాజుకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. విశాఖ విమానాశ్రయంలోనూ, అలాగే విజయనగరం లోని తన ఇంటి వద్ద అశోక్ గజపతిరాజును కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ప్రధానంగా ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు తోపాటు పార్టీ సీనియర్ నాయకుడు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్,పార్టీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకుడు అవనాపు సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, తాడి సత్యనారాయణ,మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, టిడిపి ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ళ రాజశేఖర్ తదితరులు అశోక్ గజపతిరాజుకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రైతులకు అందుబాటులేని సరిపడ ఎరువులు అందజేయాలి



కురుపాం, ఆగస్టు 31 ప్రభాతవార్త

రైతులు సరిపడా ఎరువులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని సరిపడే ఎరువులను వెంటనే అందించాలని ట్రైబల్ రేట్స్ ఫారం జిల్లా అధ్యక్షుడుఇంటికుప్పల రామకృష్ణారావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ. కురుపాం నియోజక వర్గంలో ఐదు మండలాల్లో ఎరువులు దళారుల వద్ద అధిక ధరలకు రైతులు కొనుగోలు ఇబ్బంది పడుతున్నర న్నారు. రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు డిఏపి, యురియ నేటి వరకు అందలేదు అన్నారు.ఎందుకంటే ప్రతి మండలానికి పరిధిలో రైతు సేవా కేంద్రాలకి వెళ్లితే అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఇండెంట్లు పెట్టాము అని చెబుతున్నారు. కానీ ఇంతవరకు నెలలు గడుస్తున్న రైతులకు అందుబాటులేని డిఏపి యురియా రాలేదని అన్నారు.వెంటనే జిల్లా ఉన్నత అధికారులు,ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు సేవ కేంద్రాల వద్ద రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గరివిడి ఆగస్టు,31 ప్రభాతవార్త



కాపు శంబాం ఉన్నత పాఠశాలలో 2014 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికతో ఆ పాఠశాల ప్రాంగణం పులకించింది.పదేళ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు కలసి ఒక్కసారిగా ఆనంద పరవశులయ్యారు. ఒకరితో ఒకరు ఆలింగనం చేసుకొని సంతోషం పంచుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఎరా ఎలా ఉన్నావు, ఎక్కడున్నావు అనే ఆత్మీయ మాటలు,అనురాగపు కరచాలనాలతో ఆనంద బాష్పాలు ప్రతీ ఒక్కరి కంట జాలువారాయి.. కాపు శంబాం పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల కు సమీపం లోగల ఒక తోట లో నిర్వహించారు. భవిష్యత్తులో మళ్ళీ కలుసుకునేందుకు వారంతా నిర్ణయించారు. ముమ్ముందు సమాజ సేవకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారంతాతలచారు.

## చేత బడి జరిగిన ప్రదేశంలో గ్రామస్తులకు అవగాహన కల్పించిన సిఐ



లక్కవరపుకోట, ఆగస్టు,31 ప్రభాతవార్త

మండలంలోని రంగా రాయపురం గ్రామంలో శుక్రవారం రాత్రి కుమ్మరి వీధిలో ఎవరో చేత బడి ముగ్గు వేసి గ్రామస్థులను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేసిన సంగతి తెలుసు కున్న రూరల్ సి ఐ ఎల్ అప్పలనాయుడు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ తో కలిసి ఆదివారం గ్రామంలో పర్యటించి కుమ్మరి వీధిలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ఈ రోజుల్లో ప్రజల అమాయకత్వాన్ని భయాన్ని ఆసరాగా చేసుకొని కొందరు వారిని పలు విధాలుగా మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు అని అటువంటివే ఈ చేత బడి సిల్లంగి బానా మతి అని ఇవి కేవలం మూడ నమ్మకాలూ మాత్రమే అని సైన్స్ ఏంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఇంకా ఇలాంటివి నమ్మి మోసపోవడం భయ పడటం మంచిది కాదు ఇలాంటి వి చేసి ప్రజలు మర్చి పోతున్న మూడ నమ్మకాలను మళ్ళీ గుర్తుకు తెచ్చి ఈ విద్యా ద్వారా బ్రతికే వారు వారి ఉనికిని కాపాడు కునే ప్రయత్నం చేస్తున్నారు అని మండలంలో పలు చోట్ల ఇలాంటి దృశ్యాలు కనిపించినట్లు తమ ద్రుష్టికి వచ్చింది అని ఎవరో పని గట్టు కొని అన్ని గ్రామాలలో ఇలాంటివి చేసి ప్రజలను బయ పెట్టాలని చూస్తున్నారని మీరు ఇలాంటి వాటికి భయ పడ వద్దు అని అనుమానితులు గ్రామంలో ఎవరు కనిపించినా తమకి సమాచారం ఇవ్వాలని తమ సిబ్బంది ద్వారా గ్రామాలలో నిఘా పెంచి ఇలాంటి పనులు చేస్తున్న వారిని పట్టుకునే ప్రయత్నం చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు మూడ నమ్మకం జోలికి పోవద్దని వాటిని నమ్మి బాబాలు మంత్ర గాళ్ళ చుట్టూ తిరిగి మీ సమయం మీ డబ్బులు పోగొట్టు కోవద్దు అని సూచించారు.

## పదవీ విరమణ ఉద్యోగికి ఘన సన్మానం

శృంగవరపుకోట, ఆగస్టు31,ప్రభాతవార్త



ఎస్.కోట ఆర్టీసీ డిపోలో పదవీ విరమణ చేసిన కంట్రోలర్ వజ్రపు వెంకట రమణను ఆదివారం డిపో అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిపో డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.రమేష్ పాల్గొని మాట్లాడుతూ పదవి విరమణ చేసిన రమణ 38సంవత్సరాలగా ఆర్టీసీ సంస్థకు అనేక సేవలు అందించారని కొనియాడారు. అనంతరం ఆయనకు జ్ఞాపిక అందించారు. అసోసియేషన్ నాయకులు, ట్రాఫిక్ సూపరింటెండెంట్ వెంకటరావు,ఆఫీస్ సెక్యూరిటీ, గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



గజపతినగరం, ఆగస్టు 31, ప్రభాతవార్త

గజపతినగరం సబ్ స్టేషన్ పరిధిలో గల గజపతినగరం రూరల్ ఫీడర్‌లో చెట్లు కొమ్మలు తొలగింపు, మరమత్తులు పనులు చేయు నిమిత్తం ఈనెల రెండో తేదీన మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎం.వెంకటాపురం, కాళంరాజుపేట, పిడిశీల, సీతారాంపురం, పాత శ్రీరంగరాజపురం, ముద్దూరు, కొత్త శ్రీరంగరాజపురం, డోలపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రఘు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ అంతరాయానికి ఈ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆటపాటలతో గణేషుని నిమజ్జనోత్సవం



గరివిడి, ఆగస్టు 31, ప్రభాతవార్త

మండలంలోని కోదూరు పంచాయతీలో వినాయక నిమజ్జనోత్సవం ఆటపాటలతో సంబరంగా సాగింది. చిన్నారులు, యువత నృత్యాలతో గణేశుని ఊరేగింపు చేపట్టారు. భక్తి ప్రపత్తులతో మహిళలు గణనాధుడుని కొలుచుకున్నారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

లక్కవరపుకోట, ఆగస్టు 31, ప్రభాతవార్త

మండలం లోని గేదెల వాని పాలెం పంచాయతీ శివారు వేచలపువానిపాలెంకి చెందిన వేచలపు మౌనిక( 24) శుక్రవారం నుంచి కనిపించక పోవడంతో మౌనిక తండ్రి వేచలపు ఈశ్వరరావు ఎల్ కొట్ట పోలీస్లకు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు ఈమె డిగ్రీ చదువుకుందని ఎవరికీ అయినా ఆచూకీ తెలిస్తే ఎల్ కోట పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు శుక్రవారం నాడు బయట పని వుంది అని వెళ్లిన మౌనిక ఎప్పటికి ఇంటికి రాక పోవడంతో అన్ని చోట్ల వెతికి ఆచూకీ దొరక్క పోవడంతో పిర్యాదు చేసినట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

## ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట్ నాయుడు ఎక్సలెన్సీ అవార్డు

బొబ్బిలి ఆగస్టు 31 ప్రభాతవార్త

మండలంలో పారాది గ్రామమునకు చెందిన ఉన్నత పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నల్ల వెంకట్ నాయుడు ఎక్సెంట్ అవార్డు ప్రధానం. వీడి 2021 22 22 23 23 24 25 సంవత్సరాలలో విద్యార్థుల జాతీయస్థాయి సాఫ్టాల్ పోటీల్లో పాల్గొనే విధంగా ఉత్తమ శిక్షణ ఇచ్చి బంగారు పతకం సాధించే విధంగా క్రీడాకారులను తీర్చిదిద్దినందుకుగాను జిల్లా డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మాణిక్యం నాయుడు చేతుల మీదుగా అవార్డుతో పాటు చాలువా కప్పి ఘన సన్మానం గావించారు. పారాది ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పలువురు క్రీడాకారులు జాతీయస్థాయిలో తీసుకెళ్లేందుకుగాను ఈ అవార్డు అందుకోవడం జరిగిందని వెంకట్ నాయుడు తెలియజేశారు ఈ అవార్డు నాకు మరింత ప్రోత్సాహంతో పాటు బాధ్యత కల్పించిందని అన్నారు ఇకముందు నా వంతు మన మండలం నుంచి ప్రత్యేక క్రీడాకారులను తయారు చేసి ఉన్నత స్థాయిలో ఉంచుటకు నా వంతు కృషి చేస్తానని అన్నారు అవార్డు అందుకున్న వెంకట్ నాయదూకు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు. ఇతర ఉపాధ్యాయులు అభినందనలు వెల్లివెత్తారు.

## నేడు మంత్రి "కొండపల్లి" కార్యక్రమాలు

గజపతినగరం, ఆగస్టు 31,ప్రభాతవార్త

రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాలు శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ సోమవారం నియోజవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు ఏ.ఎం.సి చైర్మన్ పివివి గోపాలరాజు ఆదివారం తెలిపారు.ఉదయం.8 గంటలకు దత్తిరాజేరు మండలంలోని కె.కృష్ణాపురం గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో, ఉదయం 9.30 గంటలకు గజపతినగరంలో "అన్న కేంటీన్" శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే ఉదయం 10.30గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో బొండపల్లి, గజపతినగరం, దత్తిరాజేరు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, ఆగస్టు 31,ప్రభాతవార్త



ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అని కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం లక్క వరపుకోట మండల కేంద్రంలో గల స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లలిత కుమారి చేతుల మీదుగా ఎస్.కోట నియోజక వర్గంలోని 15 మంది లబ్ధిదారులకు రూ.11,45,299 లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తు న్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు రూ.2.50 కోట్లకు పైగా నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందన్నారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, మాజీ జీడ్పిటీసీ కోళ్ల శ్రీను,ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, నాగిరెడ్డి ముత్యాల నాయుడు, కర్రీ ఈశ్వరరావు, దుల్ల వెంకటరావు, నాయుడు, లగుడు తిరుపతిరావు, కాశీ విశ్వనాథం, పిల్లా అప్పలరాజు, గొంప దుర్గా ఉమేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును కలిసిన "గోపాలరాజు"

గజపతినగరం, ఆగస్టు 31,ప్రభాతవార్త



గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును గజపతినగరం ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం అశోక్ గజపతిరాజు విజయనగరం వచ్చిన సందర్భంగా అశోక్ బంగ్లాలో ఆయనను కలిసి గోపాలరాజు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కొద్ది సేపు అశోక్ గజపతిరాజుతో ముచ్చటించారు.

Main tab page 62_Main tab page 62.qxd 9/1/2025 12:55 AM Page 1



# జడ్డంగి ఫీడర్‌పై తరచూ విద్యుత్ సమస్యలు తీరేదెప్పుడో

**- 15 పంచాయితీల్లో గ్రామాలకు ఒకే ఫీడర్ - మారుమూల గ్రామ సచివాలయాల్లో ఫ్రాంఛైజీ వర్కర్స్ కొరత: లైన్ ఇన్ స్పెక్టర్..**

**రాజవొమ్మంగి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో జడ్డంగి ఫీడర్ పై తరుచుగా విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయి. రాజవొమ్మంగి సబ్ స్టేషన్ పరిధిలో రాజవొమ్మంగి, బడదనాంపల్లి, జడ్డంగి ఫీడర్ లుగా విభజించి విద్యుత్ సరఫరా జరుగుతుంది. రాజవొమ్మంగి మండల కేంద్రం ఒక ఫీడర్, బడదనాంపల్లి ఫీడర్ లో బడదనాం పల్లి, కొండపల్లి, శరభవరం పంచాయితీలు ఉన్నాయి. జడ్డంగి ఫీడర్ పై రాజవొమ్మంగి పంచాయితీలో గల వయ్యాడ, బొరుగుపల్లి, ముర్లవాని పాలెం గ్రామాలు, కిర్రాబు, కింద్ర, లాగరాయి, లబ్బర్తి, దూసరపాము, గడుఒకుర్తి, తంటికొండ, జడ్డంగి, అమినాబాద్, వాతంగి, లోదొడ్డి, చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీలో గల అన్నీ గ్రామాలు ఈ లైన్ పై ఉన్నాయి. మండలంలో 12 వేలు గృహ విద్యుత్ వినియోగదారులు ఉంటే ఈ జడ్డంగి ఫీడర్ పై ఏడు వేల సర్వీసులు ఉన్నాయి. వ్యవసాయ బోర్లు కూడా ఈ లైన్ పై ఉన్నాయి. విద్యుత్ లో ఒల్టేజీ సమస్య ఎక్కువగా జడ్డంగి ఫీడర్ పై వస్తుంది. మండలంలో 19 పంచాయతీలు ఉండగా ఒక జడ్డంగి ఫీడర్ పై 15 పంచాయితీలు తో బాటు అదనపు గ్రామాలు ఉన్నాయి. ఈ ఫీడర్ అంతా 150 కి. మీ విస్తీర్ణంలో ఎక్కువ అటవీ ప్రాంతం ఉండటంతో బాటు విద్యుత్ సిబ్బంది కొరత ఉంది. రాజవొమ్మంగి సబ్ స్టేషన్ కు 12 కి. మీ దూరంలో ఉన్న జడ్డంగి





గ్రామంలో లో ఒల్టేజి సమస్య ఉందంటే ఇక్కడ నుండి లోదొడ్డి, వాతంగి, చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీలకు సుమారు 40 కి. మీ విద్యుత్ సరఫరా అటవీ మార్గం గుండా వెళ్ళాలి. ....సిబ్బంది కొరతపై పట్టించుకొని అధికారులు రాజవొమ్మంగి సబ్ స్టేషన్ పరిధిలో రాజవొమ్మంగి. 1, రాజవొమ్మంగి 2, సచివాలయాలు, జడ్డంగి ఫీడర్ పై రూరల్ లైన్ ఇన్ స్పెక్టర్, లోదొడ్డి, వాతంగి, వంచంగి సచివాలయాల పరిధిలో ఫ్రాంచైజీ వర్కర్లు లేరు. ఇక్కడ విద్యుత్ సమస్య ఏర్పడితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోవచ్చు. విద్యుత్ ప్రమాదం జరిగినా విద్యుత్ లేకపోతే సెల్ సిగ్నల్ ఉండదు. విద్యుత్ లేకపోతే క్రొవ్వొత్తులు వెలుగులో కాలం వెళ్ళదీస్తున్నారు. 11 కె. వి. విద్యుత్ లైన్ పై చెట్టు కొమ్మలు తొలగింపు" జంగిల్ క్లియరెన్స్ "" పనులను వేసవిలో చేయడం జరిగేది. విద్యుత్ పోతే అటవీ ప్రాంతాన్ని చేరి ఉన్న గ్రామాల్లో భయాందోళనకు గురవుతున్నారు. రంపచోడవరం నుండి 33/11 కె. వి. విద్యుత్ సరఫరా 120కి. మీ దూరంలో రాజవొమ్మంగి సబ్ స్టేషన్ కు. చేరుతుంది. కాని జడ్డంగి ఫీడర్ 150 కి. మీ విస్తరించి ఉంది. జడ్డంగి ఫీడర్ పై విద్యుత్ సమస్య పరిస్కారానికి చెరుకుంపాలెం లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలపరిశీలన చేసారు. చినుకుపడితే చీకటి అనే విధంగా తరుచుగా సమస్య ఏర్పడుతుంది.

## హైడ్రో పవర్ ప్రాజెక్టుకు నిర్మిస్తే మరో ఉద్యమం తప్పదు..కె. లోకనాధం హెచ్చరిక

**అరకు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు, హక్కుల్ని కాలరాస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ, నవయుగ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాడన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, గిరిజన చట్టాల్ని తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడితే ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాధం హెచ్చరించారు . ఆదివారం అరకులోయ లో సిపిఎం జిల్లా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పీసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి, ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వేల ఎకరాల అటవీ, జిరాయితీ భూములను కేటాయించడాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవనోపాధి, పచ్చని అడవులు, సాగు భూములను నాశనం చేసే ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తేల్చిచెప్పారు. 5 షెడ్యూల్ ప్రాంతంలో ప్రాజెక్టు కోసం నోటీసులు ఇచ్చే అధికారం ఎంఆర్ఓ లకు లేదన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా ప్రాజెక్టుల కోసం సర్వే చేయడం వంటి చర్యలకు పూనుకోవడం పీసా చట్ట ఉల్లంఘనేనన్నారు. ఆదివాసీలను అడవి నుంచి గెంటివేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలన్నారు. కంపెనీల లాభాల కోసం గిరిజనుల ప్రాణాలను బలి తీసుకుంటారా? అంటూ ప్రశ్నించారు. పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు ప్రాంతంలో హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు విడుదల చేసిన జీఓ 51ను రద్దు చేయాలన్నారు. షెడ్యూల్ ప్రాంతంలోని ఉద్యోగాలు వంద శాతం స్థానిక గిరిజనులకే ఇవ్వాలన్న జీఓ నెంబర్ 3 ను పునరుద్ధరిస్తామన్న హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. మెగా డిఎస్సి రిక్రూట్‌మెంట్ ఊసే లేదు. మరోవైపు కొండ కొమ్మున నివసించే ఆదిమ తెగ ఆదివాసీల (పివిటిజి) సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఆదివాసులకు నష్టం చేకూర్చే పనులను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస, దీసరి గంగరాజు, ఉమా మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం

**: ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మణరావు**

**పాడేరు,ఆగస్టు31, ప్రభాతవార్త**

పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంవర్ధక శాఖ అధికారులు విధులకు హాజరుకాకుండా మొబైల్ వీడియోస్ తో వినూత్న పద్ధతిలో ముఖ హాజరు విషయంపై అధికారులు దృష్టికి వెళ్లిన సంగతి విధితమే కానీ వాటిపై నేటి వరకు విచారణ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని, ఇంత జరిగినా కూడా కనీస చర్యలు ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అదేవిధంగా 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న ఓ ఈ కిలారి రాజేష్, హెచ్ఆర్ రవితేజ అమేక నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేలాది రూపాయలు వసూలు చేస్తూ, డబ్బుకు ఆశపడి 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న వారికి ఏ కారణం లేకుండా డ్యూటీ నుండి మానిపించి డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ఉద్యోగాలు ఇప్పిస్తున్న రాజేష్ రవితేజలపై ఆ సంస్థ యజమాన్యం చర్యలు నేటి వరకు తీసుకోవటం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**- ఉరేగింపుగా వెళ్లి వినాయకుని నిమజ్జనం**

**పాడేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**



వినాయక నవరాత్రుళ్ళో భాగంగా శ్రీ ఉమా నీలకాంతేశ్వర స్వామి సమేత శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో 15వ శతబ్ది కి చెందిన వినాయక విగ్రహానికి ఘనంగా అభిషేకాలు, పూజలు రామం పంతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమం లో మహిళా ఆధ్యాత్మిక సభ్యులు చీపురు రమా దేవి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,వైదేహి దంపతులు, అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,భాగ్యలక్ష్మిదంపతులు ఐటీడీఏ ఏ పీ ఓ వెంకటేశ్వర రావ్ దంపతులు,హౌషింగ్ డీ ఈ రాజుబాబు దంపతులు రామకృష్ణ, ప్రభాకర్, పోతు రాజు దంపతులు, మినుముల ప్రసాద్, శివరాత్రిశ్రీను, కొండల రావు, ముకుందరావు, కొమ్మోజీ వెంకట రమణ, ధర్మా రావు, మోహన్, యాదగిరి శ్రీను, మూర్తి పాల్గున్నారు. అనంతరం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక వాహనంలో వినాయకుని విగ్రహాన్ని ఉంచి పలు సాంస్కృతిక నృత్యాలతో ప్రదర్శనలతో ఆలయం నుంచి ఊరేగింపుగా వెళ్లి వంతాడపల్లి చెక్ పోస్టు సమీపంలో ఉన్న గెడ్డలో వినాయకుని నిమజ్జనం నిర్వాహకులు చేసారు.

## సేవా మూర్తులకు హెచ్ఆర్ ఏసిఏ అవార్డుల ప్రధానం: కె కృష్ణకుమారి

**అరకులోయ ఆగస్టు 31, ప్రభాతవార్త**



రెండు తెలుగు రాష్ట్రాల్లో నిస్వార్ధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారిని గుర్తించి మానవ హక్కుల నేరం నిరోధిక సంఘం అవార్డుల ప్రధానం చేయడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిటీ కృష్ణకుమారి అన్నారు. ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ హెచ్ ఆర్ ఏ సి ఏ అవార్డుల ప్రధాన ఉత్సవం విజయవంతంగా జరిగిందన్నారు. వివిధ సేవా రంగాల్లో నిస్వార్ధ సేవను అందించిన వారు అవార్డుల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని, అలా ఎంపికైన వారందరికీ అవార్డులు ను హెచ్ ఆర్ ఏ సి ఏ చైర్మన్ బోడ రాకేష్ నాయక్, సి పి చేతుల మీదగా అందజేయడం జరిగిందని ఆమె చెప్పారు. తనకు కూడా హ్యూమన్ రైట్స్ అవార్డు లభించిందని ఆనందంగా తెలిపారు . అలాగే కే నాగేశ్వరరావుకు సేవా భూషణ్ అవార్డు, ఏ కృష్ణమూర్తికి హెల్త్ కేర్ అవార్డు, కె రవీంద్ర కు సేవా భూషణ్ అవార్డు, ఏ కిరణ్ కుమార్ కు యూత్ ఫర్ ఇండియా అవార్డు, డి నందీశ్వర రావుకు శిక్ష రత్న అవార్డు లభించింది. వీరితోపాటు మరికొంతమందికి సేవ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని తెలియజేశారు.

## వైన్ షాప్ సీజ్ పై అనుమానాలెన్నో..!

**కొయ్యూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

మండల కేంద్రం రాజేంద్రపాలెం లోని కుల శేఖర్ వైన్స్ షాపును ఎక్సైజ్ స్క్వాడ్ ఆకస్మికంగా సీజ్ చేయడంపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు షాపును ఏ కారణంతో, ఎందుకు సీజ్ చేశారో? అధికారులు వెల్లడించలేదు. షాపును నెలకొల్పే ముందు స్థానికంగా గ్రామపంచాయతీ తీర్మానాలు, గ్రామ ప్రజల అభిప్రాయాలు తీసుకునే అధికారులు, సీజ్ చేసే ముందు మాత్రం ఎవరికీ తెలియజేయకుండా ఆకస్మికంగా సీట్ చేయడం ఏమిటని? కొంతమంది ప్రశ్నిస్తున్నారు. వినియోగదారుల హక్కుల ప్రకారం, షాపును సిజ్ చేసే ముందు కొనుగోలుదారులకు ప్రత్యామ్నాయ షాపును నెలకొల్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేవలం రూ. 10లు అధికంగా విక్రయించారనే కారణంతోనే షాపును సీజు చేసారా? మరో పెద్ద కారణమేమైనా ఉందా? షాపును సీజ్ చేసిన అధికారులకు, బహిరంగంగా అనధికారకంగా జరుగుతున్న మద్యం విగ్రహాలను నిరోధించే బాధ్యత లేదా? అన్న ప్రశ్న వ్యక్తం అవుతుంది. షాపును అకస్మాత్తుగా సీజ్ చేయడం వలన, కొనుగోలుదారులు మద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వలన మరింత ఆర్థిక భారానికి గురవుతున్నారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఆనధికార విక్రయాలను ప్రోత్స హించడానికే అధికార వైన్ షాపును సీజ్ చేసినట్టు ఉందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఉత్తమ సేవలందించిన ఉద్యాన అధికారి రమేష్ కుమార్

**పాడేరు,ఆగష్టు31, ప్రభాతవార్త**



అంతకిత భావంతో ఉద్యాన అధికారిగా రమేష్ కుమార్ ఉత్తమ సేవలను అందించారని ఆదివారం జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ పదవి విరమణ సందర్భంగా ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సహచర అధికారులు, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లురి సీతారామరాజులో పనిచేసి పదవి విరమణ పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, అధికారులు చెప్పిన పనులను సకాలంలో నిర్వహిస్తూ ఉద్యాన శాఖ గిరిజనులకు ప్రభుత్వం అందించే పధకాలు అందించడం చాలా సంతృప్తిగా ఉందన్నారు.ఉద్యాన శాఖ లో ప్రభుత్వ ఉద్యోగం పొందిన దగ్గర నుండి పదవీ విరమణ పరుకు విధుల్లో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నందా, జిల్లా సెరికల్చర అధికారి కె అప్పారావు, ఎపిసిఎన్ఎఫ్ డి పి ఎం భాస్కరరావు, కొనసీమ, విజయనగరం ఉద్యాన అధికారులు బివి.రమణ, సిహెచ్ చంద్రశేఖర్ కార్యాలయ అధికారులు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరద ముప్పు గ్రామాల్లో టిడిపి బృందం పర్యటన

**- వరద బాధిత గ్రామానికి నిత్యవసర సరుకులు పంపిణీ**

**చింతూరు, ఆగస్టు 31, ప్రభతవార్త**



చింతూరు మండలంలోని వరద ముంపునకు గురైన ఏజీ కోడేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బృందం ఆదివారం సాయంత్రం పర్యటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మఠం భాస్కర్ ఆదేశాల మేరకు, చింతూరు మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ సూచన మేరకు, తెలుగుదేశం నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి నిత్యవసర సరుకుల సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చింతూరు నుంచి నిత్యావసర సరుకులు తీసుకొని, నాటు పడవలో ఏ జి కోడేరు ఒడ్డు గుంపుకి చేరుకొని వారికి బియ్యం,పప్పు నూనె ఉల్లిపాయలు, బంగాళదుంపలను, అందజేశారు.అనంతరం టీ డి పి కార్యకర్త గ్రామశాఖ కార్యదర్శి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ఆయనను నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎండి ఎండి జహంగీర్ మంగవేణి,జానీ రియాజ్, సల్మాన్ రాజు, వెంకటేశ్వరావు, కూర బాబురావు, జబ్బర్ వెంకటేశ్వరరావు జాఫర్, ప్రసంగి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్నుడ్రుపుట్టులో భారీఅన్నసమారాధన

**పాడేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం స్నుడ్రుపుట్టులో శ్రీ సిద్ధివినాయక ఉత్సవాలు నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ నిర్వాహకులు ఆదివారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేసారు.శ్రీ సిద్ధి వినాయక అన్నప్రసాదాన్ని స్వీకరించడానికి పట్టణంలో ఉన్న వేలాది మంది భక్తులు,మహిళలు,పురప్రజలు తరలి వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భారీ అన్న ప్రసాద కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పాడేరు మండల కార్యదర్శి,ఉత్సవ నిర్వాహకులు దన్నేటి పలాసి సురేష్,స్నుడ్రుపుట్టు పీసా కమిటీ ఉపాధ్యక్షులు,గ్రామ పెద్దలు దన్నేటి పలాసి రాంబాబు,ఉత్సవ నిర్వాహకులు కూడా కోటిబాబు, జవ్వాది లింగమూర్తి,జవ్వాది భాస్కర్,సంజీవరావు,జగన్,సుబ్రమణ్యం, గ్రామపెద్దలు, వేలాది గా ప్రజలు పాల్గొని విజయవంతం చేసారు.

## దారెలా పంచాయతీ సమస్యలు మంత్రి లోకేష్ దృష్టికి: సర్పంచ్ పాండురంగ స్వామి

**పాడేరు,ఆగస్టు31, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో పలుకార్యక్రమాలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి టీడీపీ పాడేరు డివిజన్ నాయకుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయం తేనే బాటిల్ ను అందించారు. అనంతరం దారెలా పంచాయతీలో నెలకొని ఉన్న దారెలా రోడ్డు నుండి పెదపేట వరకు రెండు కిలోమీటర్లు బి.టి రోడ్డు మంజూరు చేయాలని, కిలగడ నుండి గన్నేడ జంక్షన్ వరకు ఒక కిలోమీటర్లు బి.టిరోడ్డు మంజూరు చేయాలని,దారెల పంచాయతీ గన్నేడ జంక్షన్ నుండి ట్నోటగి కోట ,వనభసింగి పంచాయతీ వరకు 2.5 కిలోమీటర్లు వరకు నూతన బిటి రోడ్డు మంజూరు చేయాలని, అలాగే డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి మంజూరు చేయాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి వినతిపత్రం మంత్రికి అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరించేలా చూస్తానని స్పందించడం జరిగిందనీ పాండురంగ స్వామి పేర్కొన్నారు.

## ప్రధాన పంచాయతీలో పడకేసిన అభివృద్ధి

**చోడవరం ఆగస్టు 31. ప్రభాతవార్త**





చెత్త తొలగించాలి ప్లాస్టిక్ నివారించాలి అని రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి అధికారులు వరకు అనేక ప్రత్యేకమైన కార్యక్రమాలు పెట్టి చెబుతున్నప్పటికీ కింద స్థాయి అధికారుల నిర్లక్ష్యం వలన ఎక్కడ చెత్త అక్కడే ఉంటుంది. డివిజన్ ప్రధాన కేంద్రం అయిన రంపచోడవరం లోనే దారుణమైన పరిస్థితి కనిపిస్తుంది. స్థానిక ఎర్రంరెడ్డి నగర్ లో అటువైపు వెళ్ళాలి అంటే ముక్కు మూసుకుని వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్య దర్శి స్థానికంగా నివాసం లేకపోవడం కనీసం స్థానిక విధులలో పర్యవేక్షణ చేయకపోవడంతో ఇలాంటి దారుణమైన పరిస్థితి ఏర్పడింది. స్థానికంగా ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శి సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించడం రంపచోడవరం ప్రజలకు శాపంగా మారింది. ఒకపక్క కురుస్తున్న వర్షాలకు మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారు. ఇళ్ళ మధ్యలోనే డంపింగ్ యార్డ్ నెలకొల్పినట్లు ఉందని ఎర్రం రెడ్డి నగర్ వాసులు వాపోతున్నారు. ఈ వీధిలో రహదారి పైనే డ్రైనేజీ ప్రవహించడం వల్ల ప్రజలు వీధుల్లో నడవలేని పరిస్థితి ఉంది. చెత్త కుప్పలా ఉన్న ఎర్రం రెడ్డి నగర్‌లో ఇటు నుంచి అటు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే.ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి చెత్త తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్భాటంగా, వినాయక నిమజ్జన ఊరేగింపులు

**కొయ్యూరు ఆగస్టు 31 ప్రభాతవార్త**

వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహాల ప్రతిష్ట జరిగి ఐదో రోజైన ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో నిమజ్జనా ఊరేగింపులు భక్తులు ఘనంగా నిర్వహించారు. కొయ్యూరు, రాజేంద్రపాలెం, సింగవరం తదితర మండలంలోని అన్ని గ్రామాలలో నిమర్జనా కార్యక్రమాలను నృత్యాలతో, బాణా సంచాలతో ఆకట్టుకునేలా నిర్వహించారు. రాజేంద్రపాలెం రామ కోవెల వద్ద ఆదివారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఇదిలా ఉండగా తొమ్మిదో రోజు నిమజ్జనం ఊరేగింపులను ఇంకా ఘనంగా నిర్వహించడానికి పలు గ్రామాల లోని ఉత్సవాలు నిర్వహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## చెరుకుంపాలెంలో ఇద్దరుని పరామర్శించిన ఎమ్మెల్సీ

**రాజవొమ్మంగి, ఆగస్టు 31, ప్రభాతవార్త**




చెరుకుంపాలెం గ్రామానికి చెందిన ఇరువురుని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి లు పరామర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటం సూర్యారావు మాస్టరు ఇటీవల పెరా లిసిస్ స్ట్రోక్ గురై రాజమండ్రి హాస్పటల్ నందు చికిత్స చేయించుకోని ఇంటి వద్ద నున్న ఆయన యోగ క్షేమాలు, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వైయస్సార్సీపి కార్యకర్త అనపోజు రాజాకు హెర్నియా ఆపరేషను గత వారంలో జరిగింది. రాజా ఆరోగ్య పరిస్థితులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అడిగి తెలుసుకొన్నారు. ఈకార్యక్రమంలో చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, నెల్లిపూడి ప్రసాద్, తుమ్మల వెంకట్రావు, వార్డు మెంబర్ పిప్పల వెంకటరమణ, వైయస్ఆర్ సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 2న రాజవొమ్మంగిలో ఎమ్మెల్యే పర్యటన.. ర్యాలీ

**రాజవొమ్మంగి, అగస్టు 31, ప్రభాతవార్త**

వచ్చే నెల రెండో తేదీన రాజవొమ్మంగి మండలకేంద్రంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ లు పర్యటించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు పథకం పై ర్యాలీ కూడా నిర్వహించడం జరుగుతుందని పెద్దిరాజు అన్నారు.

## అంజలి శనివారం గ్రామంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

**చింతపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త**



మండలంలోని అంజలి శనివారం పంచాయితీ, గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఏట వినాయక చవితి ఉత్సవాలను స్థానిక ఉద్యోగులు, మరియు పెద్దలు నాయకుల ప్రోత్సాహంతో నిర్వహిస్తారు. ఉద్యోగులుగా స్థిరపడిన వారు గ్రామాన్ని ముందుకు నడిపించాలని ఉద్దేశంతో యువతను ప్రోత్సహిస్తూ అన్ని రంగాలలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డు పాట 47,216 రూపాయలకు కిముడు కోటేశ్వరరావు, ఈశ్వరమ్మ దంపతులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డూని వేలం పాటలో దక్కించుకుని ఆ దేవదేవుని ఆశీస్సులు పొందే భాగ్యం కలిగిందన్నారు. వేలం పాటలు వచ్చిన నగదును గ్రామ సంక్షేమానికి ఖర్చు చేయనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డిగ్రీ కళాశాల పిడి శశి కుమార్, మండల మాజీ వైస్ ఎంపీపీ వెంగళరావు, మాజీ సర్పంచ్ బాబురావు, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరావు, యువకులు సంతోష్ ఉదయ్ హారీష్ మరియు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగింపు కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ఏర్పాట్లు

**చింతపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త**



చింతపల్లి మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సెప్టెంబర్ రెండవ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కీముడు కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలో రక్తదాన శిబిరాలను నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. సేకరించిన రక్తాన్ని నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ సాంఘిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునర్దించండి సిఐటియు డిమాండ్

**అరకు రూరల్, ఆగస్టు 31; ప్రభాతవార్త**




భవన నిర్మాణ కార్మికులు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని సిఐటియు డిమాండ్ చేసింది ఆదివారం స్థానిక గిరిజన సంగం కార్యాలయంలో కొండలరావు అధ్యక్షతన అల్లూరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ద్వితీయ మహాసభ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. భవన నిర్మాణ రంగం లో నిరుద్యోగులు పెద్ద ఎత్తున కూలీలుగా వస్తున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు, వృత్తి పరికరాల కోసం ఇవ్వాలని అన్నారు ప్రభుత్వ భవనాలు నిర్మాణాల్లో స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు భవిష్యత్తులో సంక్షేమ బోర్డు పునరుద్ధరణకై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడ లో జరిగే కార్మిక కమిషనర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, సింహాచలం, సోమనాయుడు, చిన్న, ప్రభుదాసు, శ్రీను ముంచినపుట్టు, అనంతగిరి, దుంబ్రిగూడ, హుకుంపేట పాడేరు తదితరు మండలం నుండి కార్మికులు హాజరయ్యారు.

## రేపు వైయస్సార్ వర్ధంతిని విజయవంతం చేయాలి

**కొయ్యూరు, ఆగస్టు31, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 2న మండలంలోని నల్లగొండలో జరిగే వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి మండల వైసీపీ శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని నల్లగొండ గ్రామంలో వైయస్సార్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు వర్ధంతి నిర్వహించడం జరుగుతుందన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/1/2025 12:54 AM Page 1



## లక్ష్మీ గణపతి దేవస్థానంలో మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన పాల్గొన్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, ఆగష్టు 31, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా అయిదవ రోజైన ఆదివారం మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన అనంతరం ముత్తైదువులచే లక్ష్మీదేవికి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో దీక్షాపరులైన బ్రాహ్మణోత్తములచే స్మార్తగమ శాస్త్ర ప్రకారం పరమశివునికి మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చన కుంకుమ అభిషేకాలు వేద పండితులు ధవళ రామశర్మ ఆధ్వర్యంలో ధవళ చంద్రమౌళీశ్వర శర్మ, పుట్రేవు సాయి శర్మ మిస్సుల సంతోష శర్మ ల బృందం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులు, గణేష్ మాలాధారణ స్వాములచే సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. స్వామివారి మహాన్యాస పూర్వక సహస్ర లింగార్చనలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులభుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో పలువురు ప్రముఖులు, అధికారులు దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ,.... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, పుణ్య దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న వినాయకుని రూపం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని రాజయ్యపేటగ్రామంలో వినాయక చవితి సందర్భంగా పవన్ అభిమానులు ఆకర్షణీయంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చూసినట్టుగా గబ్బర్ సింగ్ రూపంలో వినాయకుని రూపకల్పన చేసి భక్తులు దర్శనార్థం ఉంచారు. నియోజకవర్గంలోనే ఆకర్షణీయంగా మారిన గబ్బర్ సింగ్ వినాయకుని దర్శించుకోవడానికి వేలాది భక్తులు రోజు వచ్చి చూసి వెళ్తున్నారు . ఈ విగ్రహాన్ని రాజయ్యపేట గ్రామంలో జాలారి వీధిలో యూత్ ఏర్పాటు చేశారు . ఈ విగ్రహానీ ఏర్పాటుచేసిన యువతకు రాజయ్యపేట జనసేన పార్టీ తరపున అధ్యక్షులు పిక్కి స్వామి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఏ ఎల్ పురం హై స్కూల్ కు.. కెమిస్ట్రీ ల్యాబ్ మంజూరు

**గొలుగొండ ఆగస్టు 31, ప్రభాతవార్త**

మండలంలో ఏఎల్ పురం హై స్కూల్ కు కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణం కొరకు 23. 10 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని సర్వ శిక్ష అభియాన్ ఏ ఈ సత్యనారాయణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పిఎంసి శ్రీ నిధులుగా మంజూరయ్యే అన్నారు. ఇప్పటికే హైస్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం పూర్తయిందని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. వీటితోపాటు మరో రెండు పాఠశాలలో నిర్మాణం జరుగుతున్నాయని జమ్మాదేవిపేట, జమ్మవరం రెండు గ్రామాల్లో ఒక్కో పాఠశాలకు 13. 5 లక్షలు చొప్పున మంజూరయ్యే అన్నారు. నాడు నేడు నిధులు మంజూరైనాటికి పండ్లు పూర్తయ్యాయని నిధులు మరింత మంజూరు అయితే ప్రింటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. ఎల్ పురంలో అదనపవనాలు నిర్మాణం పూర్తయినప్పటికీ కిటికీలు డోర్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇందుకు తగిన నిధులు మంజూరు కావాల్సి ఉండగా పనులు ఆగే అన్నారు.

## కొబ్బరి బొండాల ట్రాక్టర్ బోల్తా..

### - ఒక వ్యక్తి మృతి.! ఒకనికి తీవ్రగాయాలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని న్యాయంపూడి జాతీయ రహదారిపై కొబ్బరి బొండాల ట్రాక్టర్ను ఆయిల్ ట్యాంక ర్ అదుపుతప్పి ఢీకొట్టడం సంఘటనలో ఒక వ్యక్తి మృతి చె గా ,మరో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన.! ఎస్. రాయవరం మండలం ఎస్. రాయవరం చెందిన కర్రీ వెంకట సూరి( 50) పాయకరావుపేట నుంచి కొబ్బరికాయలు లోడ్ చేసి అడ్డు రోడ్డు వైపు ట్రాక్టర్ పై వస్తుండగా అదే రహదారిలో వెనుక నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ అదుపుతప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ బోల్తా పడిన సంఘటనలో కొబ్బరి బొండాలు వెంకట సూరి పై పడటంతో అక్కడికక్కడ మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే సిఐ కె .కుమారస్వామి తన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని నక్కపల్లి సిహెచ్ తరలించి చికిత్స అందించారు. సీఐ ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వారి నాట్లు వేసిన రైతులకు ప్రభుత్వం యూరియా సరఫరా చేయకపోవడం వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాలు ద్వారా, ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు లు ద్వారా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో 1,35,000 ఎకరాలలో వరినాట్లు వేస్తారని, ప్రస్తుతం వర్షాలు సమృద్ధిగా సక్రమంగా పడకపోవడం వలన 50 వేల ఎకరాల్లో మాత్రమే రైతులు వరినాట్లు వేసారని,ఈ పంటకు సరిపడా కూడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని తెలిపారు. అసలు ప్రభుత్వానికి వ్యవసాయక విధానం, ఖరీఫ్,రబీ సీజన్ ల వారీగా ముందస్తు ప్రణాళిక లేదని దాని కారణంగానే యూరియా సరఫరా చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రులు, అధికారులు పొంతన లేని ప్రకటనలు చేస్తున్నారని, గంగవరం పోర్టు లో ఎనభై వేలు మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని,గొడన్లో యూరియా అందుబాటులో ఉందని,నానో యూరియా పిచికారీ చేయమని అంటున్నారని అన్నారు. అందుబాటులో యూరియా ఉంటే ఎందుకు రైతులకు సరిపడా సరఫరా చేయడం లేదని ప్రశ్నించారు, ప్రభుత్వం, అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో సిండికేట్ అయిపోయి యూరియా ప్రైవేటు ఏజెన్సీలకు సరఫరా చేసి, యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం దగ్గర లేని యూరియా ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఎలా వస్తుందని ప్రశ్నించారు. వేల పంటలకు వేలరూపాయలు పెట్టుబడులు పెరిగి వ్యవసాయం చేయడమే గఘనమైపోతుంటే ప్రభుత్వం రైతులను ఆదుకోవలసింది పోయి ఈ విధంగా ధగా చేయడం సమంజసం కాదని, వెంటనే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు శ్రీపాదుల గోవిందరావు,కుక్కులూరి వెంకట రమణ,కర్రి నాగ సంజీవ్,శీరం సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్


**రాజుచోడవరం, ఆగస్టు 31, ప్రభాతవార్త**



చోడవరం లో ఆదివారం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో స్త్రీ శక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పాల్గొనగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై స్త్రీశక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు.. మరోపక్క మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆడ బిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబు మరింత అద్భుతమైన పాలన అందిస్తారని అన్నారు. తల్లికి వందనం కింద చదువుతున్న పిల్లలందరికీ ఆర్థిక సహాయం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ పెంపు వంటి అద్భుతమైన కార్యక్రమాలు ఎన్నికల హామీలు నెరవేర్చటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సభలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలకు బలోపేతం చేస్తుందని, వారిని ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నందుకు సిఎం చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజును మహి ళలు ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కొండ నాయుడు, చంద్రమౌళి, కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, పిఏసిఎస్ అధ్యక్షులు మూలు నాయుడు, పెద్ద ఎత్తున నియోజకవర్గ మహిళలు, రాష్ట్ర, జిల్లా స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా చోడవరంలో ప్రతిష్ఠించబడిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఎమ్మెల్యే రాజు జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతయ్య బాబు, నాయకులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాతీయ మత్స్యకార సంఘం మండల అధ్యక్షులుగా "అప్పలరాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




జాతీయ మత్స్యకార సంఘం నక్కపల్లి అధ్యక్షులుగా అమలాపురం గ్రామస్తుడు ఎరిపిల్లి అప్పలరాజును నియమిస్తు నియమాక పత్రాని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అందజేసారు.ఆదివారము నక్కపల్లి నూకాళమ్మ గుడి అవరణ జరిగినా ఈ సమావేశంలో అప్పలరాజు నక్కపల్లి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చెయించారు.ఈ సంద్నర్భగా మోసా అప్పలరాజు మాట్లాడుతు మత్స్యకార సమస్యలపై పనిచెయ్యాలని అన్నారూ.నూతనంగా ఎన్నికైనా అప్పలరాజు మండలం లోని మత్స్యకార గ్రామాల మత్స్యకారులను ఒక కమిటి ఎర్పాటు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమము లో జాతీయ మత్స్యకార సంఘం ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ పిక్కి కొర్లయ్య, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కోవిరి వెంకటేష్,వర్కింగ్అధ్యక్షులు ఎం.జగ్గారావు,అమ్మోరియ, సత్యం, బాబ్జీ,గోపి తదితరుల ఆధ్వర్యంలో అప్పలరాజును అమలాపురం సర్పంచ్ శంకరరావు,గోవిందు,నరసింగరావులు దుస్సాలువా తో సన్మానించారు.

## 10 మంది పేకాట జూదరులు అరెస్ట్

### - 61.500 నగదు, 4 బైక్ లు,9 సెల్ ఫోన్లు, 1 ఆటో స్వాధీనం చేసుకున్న పోలీసులు

**కసింకోట, ఆగష్టు 31, ప్రభాతవార్త**



మండలంలోని అడ్డాం, చెరకాం గ్రామాల పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతున్న పదిమంది సోదరులను అరెస్టు చేసినట్టు కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. సిఐ అల్లు స్వామి నాయుడు పర్యవేక్షణలో ఎస్సై మనోజ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ సూర్యారావు, కానిస్టేబుల్స్ డి. గోపి, నరసింహమూర్తి, బి.శ్రీను, రాజశేఖర్, రామ రెడ్డి తదితరులు బృందం పేకాట శిబిరంపై దాడి చేసి 52 కార్డులు, 61300 నగదు, 4 బైకులు, 9 సెల్ ఫోన్లు, 1 ఆటోను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. జూదం వంటి సామాజిక వ్యతిరేక కార్యక్రమాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి అక్రమ కార్యకలాపాలు పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ స్వామినాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మనోజ్ కుమార్ సిబ్బందిని సీఐ స్వామినాయుడు అభినందించారు.

## ఘనంగా శీ వర సిద్ధ వినాయక నవరాత్రి మహోత్సవాలు

**పాయకరావుపేట ఆగస్టు 31 ప్రభాతవార్త**





శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పట్టణంలోని రాజుగారి బీడులో గల న్యూ కాలనీలో నెలకొల్పిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ మండపం వ ద్దశ్రీ గణేశుని నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ గణేశుని ఉత్సవ మండపం వ ద్దవేద మంత్రోశ్ఛరణల నడుమ అన్నవరం దేవస్థానం మాజీ డైరెక్టర్ దోమాడ సుందర రావు దంపతులు కుటుంబ సమేతంగా ఆదివారం ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఇందులో శ్రీ గణేశుని ప్రతిమ వద్ద ఆలయ అర్చకులు సుందర రావు దంపతులకు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు.ఈ సందర్భంగా శ్రీ గణేశుని మండపంలో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయకుని ప్రతిమకు ఇక్కడకు విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, శ్రీ వరసిద్ధి వినాయకుని మాలా ధారకులు సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిర్వాసితులతో ఆటలాడుకోవడం తగదు

**అనకాపల్లి, ఆగస్ట్ 31, ప్రభాతవార్త**




అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితులతో వి ఎం ఆర్ డి ఏ ఆటలాడుకోవడం తగదు అని నిర్వాసిత సంఘ నాయకులు ఎస్ బ్రహ్మాజీ ఆరోపించారు. ఈ మేరకు స్థానిక పిఏసిఎస్ ఆవరణలో నిర్వాసితులతో ఆదివారం ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న వాట్సాప్ సమాచారం ప్రకారంతేదీ లేకుండా (08/2025) నోటీసులో పొందుపరుస్తూ నిర్వాసితులు వారం రోజుల్లోగా టిడిఆర్‌లపై అభ్యంతరాలు తెలియచేయాలని ప్రకటన ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ తేదీన, ఏ రోజున అభ్యంతరాలు తెలియజేసుకోవాలో తెలియక నిర్వాసితులు గందరగోళంలో ఉన్నారని విమర్శించారు. నిర్వాసితులను సమాచార లోపంతో మోసం చేయడాన్ని నిర్వాసితుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం కల్పించాలని, గజానికి రూ. 25 వేలు చెల్లించాలని, ఆర్‌అండ్‌బిలో చిరు వ్యాపారులకు పరిహారం ఇవ్వాలని, నిర్మాణాలు పోతున్న దగ్గర వ్యాపారులకు నాలుగు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు ఆడారి శ్రీనివాస నాయుడు, పోలమర శెట్టి అప్పలనాయుడు, విల్లూరు జగన్నాథరావు, పెంటకోట ఆదినారాయణ నాయుడు, బొడ్డెడ జగ్గారావు, ఆడారి జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పట్నంలోని జాతీయ రహదారిని అనుకోని ఉన్న చేనేత కాలనీ వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ముగింపులో భాగంగా ఆదివారం రాత్రి భక్తుల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## గురుకుల విద్యార్థినిలు ప్రతిభ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నక్కపల్లి బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ఈ ప్రసన్న కుమారి, కుసుమలు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఛాంపియన్ షిప్ లో హాకీ విన్నర్లుగా వారి ప్రతిభను చాటారు. హాకీ విన్నర్ లాగా ఎంపికైన వారిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. మీరు ఇరువురిని ప్రిన్సిపల్ ఉషారాణి తోపాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎన్ వి ఎస్ ఆచార్యులకు శిక్షా రత్న పురస్కారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న ఎన్.వి.ఎస్.ఆచార్యులకు శనివారం మానవహక్కులు మరియు నేరనిరోధక విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆచార్యులను శిక్షారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు.శనివారం విశాఖపట్నం అంబేద్కర్ భవన్ లో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి మానవహక్కుల నేర నిరోధక సంఘం నేషనల్ చైర్మన్ బోడ రాకేష్ చేతులమీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు. సమాజంలో వివిధ రంగాలలో సేవాకార్యక్రమాలను చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డులను అందజేస్తున్నట్లు.మానవహక్కుల సంఘం, నేరనిరోధక విభాగం నేషనల్ చైర్మన్ బోడ రాకేష్ అన్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజంలో నిస్వార్థంగా సేవలందించినవారిని ,మెరుగైన బోధన అందిస్తున్న వారిని గుర్తించి ఈ పురస్కారాలను అందజేశామన్నారు.ఈ సందర్భంగా ఆచార్యులు మాట్లాడుతూ ఈ పురస్కారంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని, కరోనా సమయంలో ఉచితంగా గ్రామాలలో మాస్కులు పంపిణీ, ఉచితంగా ఆహారపొట్లాలు అందించడం, గ్రామాలకు వెళ్ళి విద్యార్థులకు కథలు చదివించి పోటీలు నిర్వహించడం, పరీక్షల సమయంలో రాత్రివేళ విద్యార్థుల ఇండ్లకు వెళ్ళి దగ్గర ఉండి చదివించడం,గ్రంథాలయాలలో జరిగే వివిధ కార్యక్రమాలు లో రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించడం,పలుమార్లు పద్యపఠనం పోటీలను నిర్వహించి స్వంత ఖర్చులతో బహుమతులు అందించడం, విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించే అనేక కార్యక్రమాలను చేపట్టడంతో ఈ శిక్షారత్న పురస్కారంతో సత్కరించడం జరిగిందన్నారు.ఆచార్యులు మాష్టారుకి అందిన ఈ పురస్కారంతో గ్రామంలో అన్ని పార్టీల నాయకులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## అలరించిన చిన్నారుల పద్యపఠనం

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలం లోని పెద్ద బోదుగల్లం హైస్కూల్లో చిన్నారుల పద్య పఠనం పలువురు విద్యార్థులను ఆకట్టుకుంది. హెచ్ఎం ఎస్ జయశ్రీ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్ వి ఎస్ ఆచార్యులు ఈ పోటీలను నిర్వహించారు . గత కొంతకాలంగా పద్యపఠనంపై ఉపాధ్యాయుడు ఆచార్యులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. దీనిలో భాగంగా శుక్రవారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన గిడుగు రామ్మూర్తి పంతులు గురించి విద్యార్థులకు తెలియజేశారు. వచన వ్యవహారిక భాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు వేమన సుమతి వంటి వివిధ శతక పద్యాలను రాగయుక్తంగా ఆలపించి పలువురును ఆకట్టుకున్నారు.ప్రతీ విద్యార్థికీ వంద పద్యాలు రాగ భావ యుక్తంగా వచ్చేలా శిక్షణనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెదగుమ్ములూరు ఆదర్శపాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, ఎస్. పాల్గుణ రావు కుమారి, రమేష్ బాబు, నాగేశ్వరరావు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కేంద్రాలుగా నియమిత కార్యక్రమాలు నిర్వహించాలి

### - రాష్ట్ర ధర్మ ప్రచారక్ సాయిరాం

**ఎలమంచిలి, ఆగస్టు 30, ప్రభాతవార్త**




దేవాలయ కేంద్రంగా 5 నియమిత కార్యక్రమాలు వారం వారం భజన, పౌర్ణమి కి సామూహిక హారతి, ఏకాదశి నగర సంకీర్తన, రెండవ శనివారం సత్సంగం, ధార్మిక జట్టు సమావేశం నిర్వహించాలని సమరసత సేవ ఫౌండేషన్ రాష్ట్ర ధర్మ ప్ర ప్రచారక్ ముద్దు సాయిరాం కోరారు. ఆదివారం నాడు అనకాపల్లి జిల్లా సమావేశం పట్టణములోని విశాఖ డైరీ సమావేశ హాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకే రామ్ నగర్ లో నగర సంకీర్తన భక్తులతో ధర్మ ప్రచారకులు అందరూ కలిసి నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాయిరాం మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు దేవాలయ కేంద్రంగా ప్రతి ఒక్కరు రోజు దర్శనం ,వారానికి ఒక సారి భజన, నగర సంకీర్తన తదితర సామూహిక కార్యక్రమాలు చేస్తూ హిందువుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ గంగాధర్,జిల్లా కన్వీనర్ మాలకొండయ్య, జిల్లా మహిళా కన్వీనర్ లలిత, లక్ష్మి, సహ కన్వీనర్లు దేవుడు, అరవింద్ రాజు, సంస్కృతి ప్రముఖ నాగేశ్వరరావు, సహ ప్రముఖ నూకరాజు, ఎలమంచిలి మండల కన్వీనర్ రాజ్యాంగ సత్యనారాయణ, జిల్లా ధర్మ ప్రచారక శ్రీను, ఉప మండల కన్వీనర్లు,మండల కన్వీనర్లు, సహా కన్వీనర్లు, ధర్మ ప్రచారకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం

**చోడవరం, ఆగస్టు 31, ప్రభాతవార్త**



మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం చోడవరం గ్రామ సమాజంలో చిరంజీవి అభిమానులు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది.ఈ శిబిరంలో పలువురు దాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తం 50 యూనిట్లు బ్లడ్ ఈ శిబిరం ద్వారా సేకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పాల్గొని నిర్వహణ రక్తదాతలను అభినందించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో గునురు మల్లు నాయుడు చోడవరం సబ్ ఇన్స్పెక్టర్ నాగ కార్తీక్, చిరంజీవి అభిమానులు పాల్గొనగా స్పిరిట్ ఆఫ్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

Main tab page 7_Main tab page 7.qxd 9/1/2025 12:54 AM Page 1



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త





# మొక్కు తీర్చుకున్న హోం మంత్రి అనిత

**అనకాపల్లి, ఆగస్ట్ 31, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం రాష్ట్ర హోంశాఖమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఎన్నికల ముందు మొక్కుకున్న మొక్కును ఆమె తీర్చుకున్నారు. నూకాంబిక అమ్మవారి ఘటాలను శిరస్సున ధరించి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదం అమ్మవార చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను అందజేశారు. ముందుగా ఆమెకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో కే ఎల్ సుధారాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, బిఎస్ఎంకె జోగి నాయుడు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాస రావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి,ఎర్రవరపు లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## టిసిఎస్ భవనంపై బోర్డు ఏర్పాటు

**- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఒప్పందం చేసుకున్న ఐటీ కంపెనీ**

**విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాతవార్త**



ఐటీ హిల్స్ పై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కార్యక్రమాలు ప్రారంభించడానికి మొదటి అడుగు పడింది. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక తొలి ఒప్పందం చేసుకున్న ఐటీ కంపెనీ. హిల్ 3లోగల మిలీనియం కవర్స్‌ను లీజుకు తీసుకున్నారు. మేరకు ఈ భవనాన్ని సిద్ధం చేయడంలో భాగంగా 16, 17 బ్లాక్ లను తీసుకొని టాటా కన్సల్టెన్సీ బోర్డును ఏర్పాటు చేశారు. ఉద్యోగులు పనిచేయడానికి కావలసిన ఏర్పాట్లు తోపాటు వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి దశగా రెండు షిఫ్ట్ లు పనిచేసే విధంగా షిఫ్ట్ కి వెయ్యి మంది చొప్పున రెండు షిఫ్టకి 2000 మంది పనిచేసే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. తర్వాత వీటి సంఖ్య 6000 మందికి పెంచే అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు.

## శ్రీ నర్తన గణపతిగా సంపత్ వినాయక



**విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాతవార్త**

శ్రీ సంపత్ వినాయక స్వామి ఆదివారం శ్రీ నర్తన గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుండి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నారాయణ సేవలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. సాయంత్రం సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## గణనాధుని ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలి..

**- విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**

**విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త**




ఆదిదేవుడు శ్రీ మహా గణనాధుని ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆకాంక్షించారు. ఆదివారం ఎంవిపి కాలని రైతు బజార్లో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిదేవుడు గణనాధుని ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండి అంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, టీడీపీ నాయకులు గొలగాని పోలారావు, ఎన్ సత్తిబాబు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్లు శోభారాణి, తాతా రావు, ఎంవిపి రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కె.వరహాలు, సహాయకులు కనక రాజు, శంకర్, ప్రతాప్, చిన్న, సతీష్, పలు రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు జి ప్రసాద్, కృష్ణమూర్తి, వైవిఎం కృష్ణ యాదవ్, సత్యకళ, నారాయణ, జగదీష్,రైతు బజార్ వినియోగదారుల సంఘం సభ్యుడు సత్య కుమార్, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనాలు.. 12

- ఎక్కడ ఇటువంటి అపస్మతులు జరగకుండా అధికారులు చర్యలు
- ఇప్పటికే అన్ని నిమర్జనాలకు ఘాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్

# కాఫీ పండ్లలో బెర్రి బోరార్ పురుగు

**- ఆందోళనలో రైతులు ఐదు గ్రామాలకు పాకిన బెర్రి బోరార్ - ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వినతి**



**అరకులోయ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

అంతర్జాతీయంగా పేరు పొందిన అరకు కాఫీ కి బెర్రి బోరార్ అనే పురుగు తో సమస్య ఏర్పడింది. బెర్రీ బోరార్ పురుగు కాఫీ తోటల్లోని పండ్లలో ప్రవేశించి నాశనం చేస్తుంది. ఒక్కో పురుగు కాఫీ పండ్లలో 50 గ్రుడ్డు ను పెట్టడమే కాకుండా పంటను నాశనం చేస్తుండడంతో గిరిజన కాఫీ రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయితీ పరిధిలో పకనకుడి, మాలివలస, మాలిసింగారం, చినలబుడు, తురాయిగుడ గ్రామాలకు బెర్రి బోరార్ పురుగు పాకడంతో ఆయా గ్రామాల్లోని 20 మంది కాఫీ రైతులు ఆర్ధికంగా నష్టపోయారు. గిరిజన కాఫీ రైతులను ఆందోళనకు గురిచేస్తున్న బెర్రి బోరార్ పురుగు నివారణకు అధికారులు చర్యలు చేపట్టినప్పటికీ, వేగవంతంగా పాకే ఈ పురుగు వలన తీవ్ర ఆర్థిక నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా నవంబర్ నెలాఖరికి నాటికి పండాల్సిన కాఫీ పళ్ళు ఆగస్టు నెలలోనే పండిపోవడంతో అనుమానం వచ్చిన రైతులు కాఫీ అధికారులకు తెలియపరచడంతో అసలు విషయం బయటకు వచ్చింది. పురుగు పట్టిన కాఫీ పండ్లను పరిశీలించిన శాస్త్రవేత్తలు బెర్రీ బోరార్ పురుగుగా గుర్తించినట్లు కాఫీ ఏడి లకే బొంజుబాబు తెలిపారు. కాఫీ పండ్లలో ప్రవేశించిన బెర్రి బోరార్ పురుగు 50 గుడ్లను పెడుతుందని,అవి 30 నుండి 35 రోజుల్లోపు ఫలదీకరణ చెంది మిగిలిన కాఫీ పండ్లలో ప్రవేశిస్తాయని వాటి కారణంగా కాఫీ పంట మొత్తం నాశనం అవుతుందని తెలియజేశారు. ఒక్కో పురుగు ఏడాదిలో 7 సార్లు జనరేషన్ అవుతుందని చెప్పారు. ప్రస్తుతం వాటిని కాఫీ తోటల నుండి తొలగించి వేడి నీళ్లలో వేసి భూమిలో పాతి పెడుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా బెర్రి బోరార్ పురుగులను బేరార్ ట్రాపు ల ద్వారా సేకరిస్తున్నామని, ఎకరం కాఫీ తోటలో 10 బేరార్ ట్రాపులు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఇదిలా ఉండగా గతంలో ఎన్నడూ వినలేని ఈ పురుగు కారణంగా గిరిజన కాఫీ రైతులు నష్టపోతుండడంతో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజనుల కోరుతున్నారు. పక్కన కుడి గ్రామాన్ని సందర్శించిన వారిలో హెచ్ ఓ జే లక్ష్మీ, ఎఫ్ సి కె అప్పలరాజు, లైజోన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనయాత్రలో విషాదం

- *శోభా యాత్రపై దూసుకు వచ్చిన స్కార్పియో వాహనం*
- *ఇద్దరు స్పాట్‌లో దుర్మరణం: ఎనిమిది మందికి తీవ్ర గాయాలు*
- *చింతలవీధి ఉద్రిక్తత: స్కార్పియో వాహనం ధ్వంసం:దాడి*



**పాడేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**

వినాయకుని నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలో భాగంగా థింసా నృత్యాలు చేసుకుంటూ వస్తున్న ప్రజలపై స్కార్పియో వాహనం దూసుకు వచ్చి అక్కడ ఉన్న వారిని వేగంగా వచ్చి ఢీకొనడంతో స్పాట్‌లో ఇద్దరు దుర్మరణం చెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలు పాలయ్యారు.దీంతో ఒక్కసారిగా శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు షాక్ గురై ప్రమాదానికి కారకులైన వాహనం నడుపుతున్న వ్యక్తిని,కారులో ఉన్న వ్యక్తులను ప్రజలు తీవ్రంగా దాడి చేసి ప్రమాదానికి కారణమైన స్కార్పియో వాహనాన్ని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసారు.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామానికి చెందిన వినాయక విగ్రహాన్ని సమీపంలో ఉన్న అడ్డుమండ బ్రిడ్జి వద్ద నిమజ్జనం చేయడానికి ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తు నఆదివారం రాత్రి శోభాయాత్ర నిర్వహిస్తూ మహిళలు,యువకులు దింసా నృత్యాలు చేస్తూ చింతలవీధి రోడ్డులో వస్తుండగా రాత్రి సుమారు ఏడున్నర గంటల సమయంలో ఏపీ 31 సిఎన్ 6939 నెంబర్ గల స్కార్పియో వాహనం అతివేగంగా శోభా యాత్ర చేస్తున్న ప్రజలపై దూసుకు వెళ్ళింది.ఈ ప్రమాదంలో చింతలవీధి గ్రామానికి చెందిన గుంట కొండబాబు(35) రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ కొర్రా సీతారాం(60) అక్కడికక్కడే దుర్మరణం చెందారు.అలాగే కొర్రా గౌరమ్మ(55)గుంట దోస్సు,వంతాళ దాలమ్మి,పాంగి మెత్తి, కొర్రా ఈశ్వర్, వంతాలా నమిత, జంగిడి ఆదిత్యా సాగర్,మజ్జి మానికిరన్ వ్యక్తులకు తలపై,కాళ్లపై,నడుముపై,కళ్ళల్లో తదితర శరీర భాగాల్లో తీవ్ర గాయాలు పాలు కావడంతో అంబులెన్స్‌లో అత్యవసర చికిత్సలు నిమిత్తం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

*మిగతా 12లో..*



## ఒకరు దానం చేసిన నేత్రలు ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపుతాయి

- *నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాలి*
- *వ్యక్తి చనిపోయిన తర్వాత 6 నుంచి 8 గంటల వ్యవధిలో నేత్రాలు దానం చేయవచ్చు*
- *ప్రాంతీయ నేత్ర వైద్యాలయం సూపరింటెండెంట్ మీనాక్షి*

**విశాఖపట్నం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

దేశంలో అనేకమంది నేత్ర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ఒకరు దానం చేసిన నేత్రలు మరో ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపుతాయని ప్రాంతీయ నేత్ర వైద్యాలయం సూపరింటెండెంట్ మీనాక్షి పేర్కొన్నారు. 40 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు సందర్భంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కంటి దానం పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 6 00 గంటలకు ఆర్ కే బీచ్ కాళిమాత టెంపుల్ నుండి వై ఏమ్ సి ఏ వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మొహ్షిన్ ఐ బ్యాంక్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నేత్రదాన అవగాహన ర్యాలీని, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వి. మీనాక్షి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతిర్మయి, గాయత్రి మెడికల్‌కాలేజీ డాక్టర్ తారకేశ్వరరావు, ఎన్ఆర్ఐ హాస్పిటల్ డాక్టర్ ధర్మరాజు లతో కలసి నేత్రదానం


*మిగతా 12లో..*

## రుషికొండ రిసార్ట్ వినియోగానికి సంబంధించి ఏపీటీఎఫ్ సిఫార్సులు



**విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాతవార్త**

రుషికొండ రిసార్ట్ యొక్క భవిష్యత్తులో ఏవిధంగా వినియోగించాలి అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరం (ఏపీటీఎఫ్) పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌కి సమగ్ర నివేదిక సమర్పించింది. హరితహోటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు కె. విజయ్ మోహన్, కార్యదర్శి ఎం.వి. పవన్ కార్తీక్ ఈ సూచనలు అందజేశారు. అక్కడ వారు మంత్రిని కలిసి తమ సిఫార్సులను వివరంగా వివరించారు. ఎంపీ ఎం. భరత్, మేయర్ పి. శ్రీనివాసరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతానికి అభిముఖంగా ఉన్న నాలుగు విశాలమైన బ్లాక్‌లతో 10 ఎకరాల విశాలమైన స్థలంలో నిర్మించబడిన రుషికొండ రిసార్ట్, విశాఖపట్నం తోపాటు ఆంధ్రప్రదేశ్‌లకు ఒక మైలురాయి ఆస్తిగా ఎదగడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది అని చెప్పారు. వారి ప్రాతినిధ్యంలో, ఏపీటీఎఫ్ ఆస్తి వినియోగానికి పలు సూచనలు చేస్తున్నామని అందులో అంతర్జాతీయ కాన్సులేట్ల కేంద్రం: .. బ్లాక్ 1 అమెరికన్ కాన్సులేట్ .. బ్లాక్ 2 సింగపూర్ కాన్సులేట్.. బ్లాక్ 3 యూఏఈ కాన్సులేట్ .. బ్లాక్ 4 పర్యాటక శాఖ తోపాటు ఆర్థిక అభివృద్ధి బోర్డు పెట్టవచ్చని అభిప్రాయపడ్డారు. యూఎస్ఏ, యూఏఈ లలో స్థిరపడిన ఆంధ్ర సంతతికి చెందిన పెద్ద జనాభాతో, వైజాగ్‌లో ఈ కాన్సులేట్‌లను నిర్వహించడం వలన ప్రవాసులకు సేవ చేయడమే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులు, వ్యాపారవేత్తలు కూడా ఆకర్షితులవుతారు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ప్రస్తుతం యూఎస్ రాయబార కార్యాలయాన్ని నిర్వహించనందున, విశాఖపట్నం వ్యూహాత్మక దౌత్య కేంద్రంగా ఎదగడానికి బలమైన అవకాశం ఉంది అని పేర్కొన్నారు.



*మిగతా 12లో..*

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్, పోలీస్ కమిషనర్

**విశాఖపట్టం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 2వ తేది జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆదివారం పర్యటన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కలసి పరిశీలించారు. ముందుగా కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్ ను పరిశీలించి అక్కడ చేపట్టవలసిన చర్యలను గురించి చర్చించారు. అనంతరం హోటల్ నోవోటల్ నందు మంగళవారం జరగబోయే ఈస్ట్ కోస్ట్ మారీ టైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భాగస్వామ్యం కానున్నందున అక్కడ ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. హెలిప్యాడ్ దగ్గర ముందస్తు చర్యలు చేపట్టాలని, దుమ్ము, ధూళి రేగకుండా వాటరింగ్ చేయడం,

*మిగతా 12లో..*



01-09pg10.qxd:01-09pg10.qxd 1/1/02 6:35 AM Page 1



### ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# నం.వన్ భారత్

## 50 స్వర్ణాలతో ముగిసిన టోర్నీ




**న్యూఢిల్లీ:** అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత్ 50 బంగారు పతకాలతో ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2025ను ముగించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు చారిత్రాత్మక అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసి 50 స్వర్ణాలతో అగ్రస్థానంలో నిలిచింది. రైఫిల్, పిస్టల్ మరియు షాట్‌గన్ విభాగాలలో జరిగిన 15 ఒలింపిక్ ఈవెంట్లలో సీనియర్ భారత్ షూటర్లు 6 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. 8 స్వర్ణాలను గెలుచుకున్న ప్రపంచ పవర్‌హౌస్ చైనా కంటే వెనుకబడి, ఆతిథ్య కజకిస్తాన్ మరొకటి కైవసం చేసుకుంది. 100 పతకాల మార్కుకు కొద్ది దూరంలోనే భారత్ ఛాంపియన్‌షిప్‌ను ముగించింది. 26 రజతాలు, 23 కాంస్యాలతో సహా 50 స్వర్ణాలతో. ఆతిథ్య జట్టు 70 పతకాలు, 21 స్వర్ణాలతో రెండవ స్థానంలో ఉండగా, చైనా 15 స్వర్ణాలు, 37 పతకాలతో మొత్తం మీద 3వ స్థానంలో ఉంది. సీనియర్ మహిళల ఎయిర్ రైఫిల్‌లో రెండుసార్లు ఒలింపియన్ ఎలవెనిల్ వలరివన్ ఆసియా రికార్డు స్కోరుతో రెండవ ఆసియా కిరీటాన్ని (ఆమె మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అర్జున్ బాబుటాతో కలిసి డబుల్ స్వర్ణం గెలుచుకుంది). మహిళల ట్రాప్‌లో భారత్ తరఫున నీరూ దండా తొలి స్వర్ణం, మహిళల 50 రైఫిల్ 3పొజిషన్‌లో సిఫ్ట్ కౌర్ స్రామా తొలి ఆసియా టైటిల్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ పురుషుల టైటిల్ కైవసం, భారత్ జూనియర్ షూటర్లు కూడా అన్ని ఒలింపిక్ ఈవెంట్లలో పూర్తిగా ఆధిపత్యం చెలాయించడం ద్వారా దేశ ప్రతిభ ప్రదర్శించారు. ఒక్కొక్కరు 10 స్వర్ణాలు, 4 రజతాలు, 3 కాంస్య పతకాలను గెలుచుకున్నారు.

# యుఎస్ ఓపెన్‌లో యుకీ జోడీ ముందుకు

## బోపన్న ద్వయం నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్‌లో యుకీ భాంబ్రీ-మైఖేల్ వీనస్ ముందుకు దూసుకుపోగా, బోపన్న-కాడే ద్వయం మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. న్యూయార్క్‌లో ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ, అతని భాగస్వామి న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్ ఆధిపత్య విజయంతో రెండో రౌండ్‌కు దూసుకెళ్లగా, రోహన్ బోపన్న-అర్జున్ కాదే తొలి రౌండ్‌లో పరాజయంతో నిష్క్రమించింది. 14వ సీడ్ గా బరిలోకి దిగిన భాంబ్రి, వీనస్ జంట కేవలం గంట వ్యవధిలోనే అమెరికన్లు మార్కోస్ గిరోన్, లెర్నర్ టియన్ లను 6-0, 6-3 తేడాతో ఓడించారు. రెండో సెట్ ప్రారంభంలోనే బ్రేక్ చేసి మ్యాచ్‌ను ముగించారు. మొత్తం మూడు ఆటలను మాత్రమే కోల్పోయారు. ఇక మొనాకోకు చెందిన రొమైన్ ఆర్నియోడోతో జతకట్టిన బోపన్న, అమెరికన్ ద్వయం రాబర్ట్ క్యాష్-జేమ్స్ ట్రేసీ చేతిలో 4-6, 3-6 తేడాతో ఓడిపోయాడు. దాదాపు 65 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో క్యాష్-ట్రేసీ కీలకమైన బ్రేక్ పాయింట్లను సద్వినియోగం చేసుకుని ఓటమిని చవిచూశారు. యుఎస్ ఓపెన్‌లో అరంగేట్రం చేసిన అర్జున్ కాడే, ఈక్వెడార్‌కు చెందిన డియెగో హిడాల్గోతో కలిసి రెండవ సీడ్ జంట మేట్ పావిక్-మార్సెలో అరెవాలోతో తలపడ్డారు. కాడే-హిడాల్గో మొదటి సెట్‌ను 7-5తో కైవసం చేసుకున్నా, చివరికి హోరాహోరీ పోరులో 7-5, 6-7(4), 36తో ఓడిపోయారు. దీంతో పురుషుల డబుల్స్‌లో భాంబ్రీ-వీనస్ మాత్రమే భారత్ తరపున టోర్నీలో కొనసాగుతున్నారు.

### ముక్కోణపు టి20లో..

# పాక్ రెండో విజయం

## 31 రన్స్ తేడాతో యుఎఇ చిత్తు

**న్యూఢిల్లీ:** ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాకిస్థాన్ అదరగొడుతోంది. ఈ ట్రైసిరీస్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఆఫ్గానిస్తాన్‌ను చిత్తు చేసిన పాకిస్థాన్ ఇప్పుడు రెండో మ్యాచ్‌లో యుఎఇ పై అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. షార్జాలో ఆదివారం




జరిగిన మ్యాచ్‌లో యూఏఈపై 31 పరుగుల తేడాతో మెన్ ఇన్ గ్రీన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌటైంది. పాక్ బ్యాటర్లలో సైమ్ ఆయుబ్ (38 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69), హసన్ నవాజ్ (26 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 56) మెరుపు హాఫ్ సెంచరీలతో మెరిశారు. వారితో మహ్మద్ నవాజ్ (25), అష్రాఫ్ (16) రాణించారు. యూఏఈ బౌలర్లలో సిద్దిఖీ, నగీర్ ఖాన్ తలా 3 వికెట్లు పడగొట్టగా, హైదర్ అలీ 2 వికెట్లు సాధించాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 176 పరుగులకే పరిమితమైంది. యూఏఈ బ్యాటర్ ఆసిఫ్ ఖాన్ (35 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 77) మెరుపు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ తన జట్టును గెలిపించుకోలేకపోయాడు. అతడితో మహ్మద్ వసీం (33) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాక్ బౌలర్లలో హసన్ అలీ 3 వికెట్లు పడగొట్టగా, నవాజ్ 2, మిర్జా, ఆయూబ్ ఒక్క వికెట్ సాధించారు.







# రాజస్థాన్ రాయల్స్‌లో అంతర్గత విభేదాలు

## మూడు గ్రూపులుగా టీం.. కెప్టెన్ రేసులో ముగ్గురు

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్ జట్టులో అంతర్గత గొడవలు మొదలయ్యాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. తాజాగా రాహుల్ ద్రవిడ్ రాజీనామా చేయడం దాని వెనుక ఈ విభేదాలే కారణాలు అని తెలుస్తోంది. జట్టు మూడు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూపు ఒక్కో ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని పట్టుదలతో ఉన్నాయి. ద్రావిడ్ కోచింగ్‌లో భారత టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచింది. దాని తర్వాత రాజస్థాన్ తమ మాజీకెప్టెన్ ద్రావిడ్‌ను హెడ్ కోచ్‌గా నియమించింది. కానీ ఒక సీజన్ తర్వాతే ఆయన జట్టు నుంచి తప్పుకున్నాడు. ద్రావిడ్‌కు మరో పోస్ట్ ఆఫర్ చేసినా ఆయన అంగీకరించలేదు. ఫ్రాంఛైజీ తీసుకుంటున్న నిర్ణయాలు ద్రావిడ్ ప్రణాళికలకు భిన్నంగా ఉండటం వల్ల ఆయన రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో జట్టు 3గ్రూపులుగా విడిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌లో ఒక గ్రూపు రియాన్ పరాగ్‌ను కెప్టెన్‌గా చేయాలనుకుంటోంది. పరాగ్ గతంలో సంజు శాంసన్ లేని సమయంలో, ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 23 ఏళ్ల పరాగ్ 2019 నుంచి ఈ జట్టులో ఉన్నాడు. ఆయన ఇప్పటివరకు 84 మ్యాచ్‌లలో 1566 పరుగులు చేశాడు. అలాగే మరో గ్రూప్ యశస్వి జైస్వాల్‌ను కెప్టెన్‌గా చేయాలని యత్నాలు చేస్తోంది. యశస్వి తన మొదటి సీజన్ నుంచే రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అతను 2020లో తొలిసారి ఈ జట్టు కోసం ఆడాడు. యువకుడైన జైస్వాల్ ప్రస్తుతం భారత జట్టులో కూడా ఉన్నాడు. ఆసియా కప్ జట్టులో అతను రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్నాడు. కాగా మూడో గ్రూపు సంజు శాంసన్ కెప్టెన్‌గా కొనసాగాలని కోరుకుంటోంది. కొన్ని రోజుల క్రితం, రాజస్థాన్ శాంసన్‌ను ట్రేడ్ డీల్ ద్వారా మార్చవచ్చుని చర్చ జరిగింది. 30 ఏళ్ల సంజు శాంసన్ 2013లో రాజస్థాన్ రాయల్స్‌కు తొలిసారిగా ఆడాడు. ఆ తర్వాత 2015 వరకు ఈ జట్టులో ఉన్నాడు. 2016, 2017లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడి, 2018లో తిరిగి రాజస్థాన్‌కు వచ్చాడు. అప్పటి నుంచి ఈ జట్టులో కొనసాగుతూ ఇప్పుడు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఐపీఎల్‌లో మొత్తం 177 మ్యాచ్‌లలో 4704 పరుగులు చేశాడు. సంజు ఆసియా కప్ 2025 జట్టులో కూడా ఉన్నాడు.

### మహిళల ఛాంపియన్‌షిప్..

# భారత్ ఓటమి

## 3-4 తేడాతో బంగ్లాదేశ్ విక్టరీ




**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్ 17 మహిళల ఛాంపియన్‌షిప్-2025 చివరి పూల్ మ్యాచ్‌లో బాంగ్లాదేశ్ చేతిలో భారత్ ఓటమి చెందింది. భూటాన్‌లోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ చివరి మ్యాచ్‌లో అత్యధిక స్కోరింగ్ థ్రిల్లర్‌లో బంగ్లాదేశ్ కొన్ని గోల్స్‌తో మూడుసార్లు ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో భారత్ మహిళా జట్టు తన ప్రచారాన్ని నిరాశాజనకంగా ముగించింది. ఈ ఓటమి చెందినప్పటికీ, యంగ్ టైగ్రెస్సెస్ ఛాంపియన్లుగా నిలిచారు. చేతిలో ఒక ఆట ఉండగానే పాయింట్ల పట్టికలో తిరుగులేని ఆధిక్యాన్ని సంపాదించారు. యంగ్ టైగ్రెస్సెస్ 5 విజయాలు, ఒక ఓటమితో మహిళల ఛాంపియన్‌షిప్‌ను ముగించింది. తొలి నిమిషంలోనే బంగ్లాదేశ్ తరఫున పూర్ణిమ మర్మ గోల్ చేయగా, 9వ నిమిషంలో భారత క్రీడాకారిణి అనుష్క కుమారి గోల్ చేసి స్కోరును సమం చేసింది. అయితే, 34వ నిమిషంలో ఆల్పి అక్టర్ గోల్ చేయడంతో బంగ్లాదేశ్ తిరిగి ఆధిక్యాన్ని పొందింది. 48వ నిమిషంలో సౌరవి ప్రీతి దాన్ని పొడిగించింది. 65వ నిమిషంలో ప్రీతికా బర్మన్ చేసిన స్ట్రైక్‌తో భారత్ గోల్‌ను వెనక్కి తీసుకుంది. 89వ నిమిషంలో కెప్టెన్ జులన్ గోల్‌ను సమం చేసింది. ఇంజురీ టైమ్‌లో ప్రీతి మళ్ళీ గోల్ చేసి బంగ్లాదేశ్‌కు విజయాన్ని అందించింది. ఆట ప్రారంభమైన 30 సెకన్లలోనే పూర్ణిమ మర్మ ద్వారా బంగ్లాదేశ్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దీనితో యంగ్ టైగ్రెస్సెస్ మొత్తం టోర్నమెంట్‌లో ఇచ్చిన తొలి గోల్‌గా నిలిచింది. క్లీన్ షీట్ పరంపర ముగిసింది.

# 77 యాప్‌లు ప్లేస్టోర్‌నుంచి తొలగింపు




**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** యాప్‌లపై టెక్ దిగ్గజం గూగుల్ కొరడా ఝుళిపించింది. ప్లే స్టోర్ నుంచి గూగుల్ 77 ప్రమాదకరమైన యాప్‌లను తొలగించింది. ఆయా యాప్‌లన్నీ వినియోగదారుల భద్రత, గోప్యతకు ముప్పుగా మారడంతో చర్యలు తీసుకున్నది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం గూగుల్ గత సంవత్సరం సుమారు 40 లక్షల యాప్‌లను తొలగించింది. సగటున ప్రతిరోజూ 11వేల యాప్‌లను ప్లే స్టోర్ నుంచి వేటు వేసింది. ఈ యాప్‌లలో సగానికి పైగా డేటా భద్రత, గోప్యతా నియమాలను ఉల్లంఘిస్తున్నాయని తేలింది. గూగుల్ గత సంవత్సరం యాప్ ప్లబిషింగ్‌కు సంబంధించి కఠినమైన నియమాలను అమలు చేస్తామని ప్రకటించింది. 2024 ప్రారంభం నాటికి ప్లే స్టోర్‌లో ఉన్న దాదాపు సగం యాప్‌లను తొలగించారు. గూగుల్ ఈ సంవత్సరం దాదాపు 1.55 లక్షల డెవలపర్ ఖాతాలను కూడా బ్లాక్ చేసింది. కంపెనీ ఇప్పుడు సైడ్‌లోడెడ్ యాప్‌లపై కఠినమైన చర్యలు తీసుకుంటోంది. ఇప్పుడు ధ్రువీకరణ ప్రక్రియ ద్వారా వెళ్లే డెవలపర్స్ మాత్రమే యాప్‌లను ప్రచురించగలరని గూగుల్ చెబుతోంది. ప్లే స్టోర్ నుంచి ఒక యాప్ అదృశ్యమైతే.. దాని అర్థం డెవలపర్ దాన్ని తీసివేసినట్లు కాదని గూగుల్ వినియోగదారులను హెచ్చరించింది. తరచుగా దీనికి కారణం యాప్ నియమాలను ఉల్లంఘించడమే. అయితే, యాప్ ఇప్పటికే మీ ఫోన్‌లో ఉంటే అది రన్ అవుతూనే ఉంటుంది. కానీ, అది మరిన్ని అప్‌డేట్‌లు అందవు. యాప్ ప్రమాదకరమైనదిగా తేలితే ప్లే ప్రొటెక్ట్ దాన్ని అన్ ఇన్‌స్టాల్ చేయమని హెచ్చరిస్తుంది అని కంపెనీ స్పష్టం చేసింది. కానీ, అలాంటి హెచ్చరిక రాకపోతే యాప్ భద్రతా అప్‌డేట్స్ లేకుండా మీ ఫోన్‌లో రన్ అవుతూనే ఉంటుంది. యూజర్లు సురక్షితంగా డౌన్‌లోడ్ చేసుకునే అలవాటును మార్చుకోవాలని నిపుణులు అంటున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అనుమతులను తనిఖీ చేయాలని రివ్యూలను చదవాలని విశ్వసనీయ డెవలపర్‌ల నుంచి మాత్రమే యాప్‌లను ఇన్‌స్టాల్ నివేదిక పేర్కొంది. ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక ప్రకారం గూగుల్ ప్రస్తుతం ప్లే స్టోర్‌లో కొత్త 'అన్‌ఇన్‌స్టాల్' బటన్‌ను పరీక్షిస్తోంది. ఈ బటన్ యాప్ పేజీలో నేరుగా కనిపిస్తుంది. తద్వారా వినియోగదారులు తమ ఫోన్ నుంచి ఏదైనా యాప్‌ను వెంటనే తీసివేసే అవకాశం ఉంది.




## భారత్‌లోకి మళ్లీ టిక్‌టాక్!

### నియామకాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** భారత్‌లోనిషేధం ఎదుర్కొంటున్న ప్రముఖ సోషల్‌మీడియా యాప్ టిక్‌టాక్ తాజా ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీచేసింది. గురుగ్రామ్‌లోని తన ఆఫీస్‌లో 2 ఖాళీలను భర్తీచేయనున్నట్లు పోస్టుచేసింది. వీటిలో ఒకటి కంటెంట్ మోడరేటర్ బెంగాలీ మాట్లాడే అభ్యర్థి, మరొకటి మంచి భాగస్వామ్యం, కార్యకలాపాల నాయకత్వానికి సంబందించినపోస్టులు. ఈ క్రమంలో టిక్‌టాక్‌సేవలు మళ్లీ భారత్‌లో అందుబాటులోకి వస్తున్నట్లుప్రచారం జోరందుకుంది. టిక్‌టాక్ వెబ్‌సైట్‌ను అనేకమందియాక్సెస్‌చేస్తున్నారు. అయితే దాని లోకి లాగిన్‌కావడం, విడియోలను చూడటం సాధ్యంకావడంలేదు. మరోవైపు కేంద్రం మాత్రం టిక్‌టాక్‌పై ఇప్పటికీ నిషేధం కొనసాగుతోందని స్పష్టంచేసింది. భారత్‌లో టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించేందుకు ఎటువంటి ఆదేశాలు జారీ కాలేదని అధికారులు తెలిపారు. ఆగస్టు 22న కూడా ఇలాంటి వార్తలను ప్రభుత్వం ఖండించింది. టిక్‌టాక్ వెబ్‌సైట్‌లోసేవలు అందుబాటులో లేవని చూపించేది. ఇపుడు మాత్రం అబౌట్ ఆజ్‌పేజీ ఓపెన్ అవుతోంది. కానీవిడియోలు కనిపించడంలేదు. యాప్‌కూడా ఆండ్రాయిడ్‌ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్‌చేయడానికి అందుబాటులోలేదు. భారత్‌లో టిక్‌టాక్‌సేవలను మేం పునరుద్ధరించడంలేదని భారత సర్కార్ ఆదేశాలు పాటిస్తున్నట్లు టిక్‌టాక్‌ప్రతినిధి తెలిపారు. బీజింగ్ న్యూఢిల్లీ సంబంధాలు వేగంగా పునరుద్ధరణజరుగుతున్న వేళ ఈ నియామకాలప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోంది. అలాగే యాడ్స్‌పైనా నిషేధం తొలగించవచ్చనే ప్రచారం యూజర్లమధ్య నలుగుతోంది.

## నేటినుంచి మారనున్న రూల్స్ ఇవిగో!

**ముంబయి, ఆగస్టు31:** ఆర్థికసంవత్సరంలో సెప్టెంబర్ నుంచి పలు రూల్స్ మారనున్నాయి. ఈనెలలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు, యూపీఎస్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన నియమాలను మారనున్నాయి. అలాగే, ఎల్‌పీజీ ధరలు సైతం మారే సూచనలున్నాయి. ఐటీ ఆర్ దాఖలు చేసేందుకు చివరి తేదీ జులై 30 కాగా ఆదాయపు పన్నుశాఖ సెప్టెంబర్ వరకు పొడిగించింది. తప్పనిసరిగా సెప్టెంబర్ 15 లోపు ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.




లేకపోతే నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. యూపీఎస్‌ఎన్‌పీఎస్ అంటే నేషనల్ పెన్షన్ సిస్టమ్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 30లోగా ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో జూన్ 30 వరకు గడువు ఉండగా సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించారు.

ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్‌ను మార్పులు చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. రూల్స్ ప్రకారం కొన్ని కార్డుల రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించింది. ఇకపై డిజిటల్ గేమింగ్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో లావాదేవీలపై రివార్డ్ పాయింట్లు పొందలేరు. సెప్టెంబర్ ఒకటి నుంచి ఎల్‌పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రతినెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఎల్‌పీజీ ధరలు మారే అవకాశం ఉంది.

### కార్పొరేట్ విదేశీ వాణిజ్య

# రుణాల్లో భారీ పెరుగుదల



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** విదేశీ వాణిజ్య రుణాలపరంగా ఈ ఏడాది ఏప్రిల్‌జూన్‌త్రైమాసికంలో గణనీయంగా పెరిగాయి. గత ఏడాది ఇదేకాలంలో 2.8 బిలియన్ డాలర్ల రుణం పొందితే ఈసారి ఇదేకాలంలో ఏకంగా 4.6 బిలియన్ డాలర్లకుపెరిగాయి. భారతీయ రిజర్వుబ్యాంకు ఈ డేటా వివరాలను విడుదలచేసింది. ఆగస్టు నెలవారీ బులిటెన్‌లో విదేశీ వాణిజ్యరుణాలకు రిజిస్ట్రేషన్ల మెరుగుపడుతున్నట్లు తెలిపింది. అయితే తొలిత్రైమాసికంలో రిజిస్ట్రేషన్‌లు మందగించాయి. గత ఏడాది 11.1 బిలియన్ డాలర్ల రుణాలకోసం దరఖాస్తులు వస్తే ఈ ఏడాది 9.1 బిలియన్ డాలర్లకు మాత్రమే రిజిస్ట్రేషన్లు వచ్చినట్లు తెలిపింది. నికర రాబడులు రుణాలు పెరుగుతున్నా రిజిస్ట్రేషన్లలో స్వల్పంగా మందగమనం ఉన్నట్లు గుర్తించింది. ఐపిఒలు, విదేశీ వాణిజ్యరుణాలరూపంలో మూలధన వ్యయాలకోసం ముందు త్రైమాసికంతో పోలిస్తే కొంత తగ్గాయి. నెలవారీ ధోరణులు చూస్తే క్రమానుగతంగా జూన్‌లో కేవలం 0.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే మేనెలలో 1.2 బిలియన్ డాలర్లని ఆర్బీఐ తెలిపింది. ఇసిబి రిజిస్ట్రేషన్లపరంగా జూన్‌లో 3.5 బిలియన్ డాలర్లకు చేరాయి. అదే మేనెలలో 2.7 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు తెలిపింది. ఇక విదేశీ వాణిజ్యరుణాలకోసం 113 రిజిస్ట్రేషన్లు జూన్‌లో వచ్చాయి. వీటి విలువలుమొత్తం 3.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే మేనెలలో 2.73 బిలియన్ డాలర్లకోసం 100 రిజిస్ట్రేషన్లురాగా జూన్2024లో 2.81 బిలియన్‌డాలర్ల విలువైన 125 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్బీఐ విశ్లేషించింది. ఉత్పత్తిరంగానిక ఇచెందిన కార్పొరేట్ సంస్థలు 954 మిలియన్ డాలర్లమేర జూన్‌లో దరఖాస్తులుచేసాయి. అదే గత ఏడాది జూన్‌లో 603 మిలియన్ డాలర్ల విలువైన రిజిస్ట్రేషన్లు మాత్రమే ఉన్నాయి. సేవలరంగంలో ఇసీబిలకోసం 19 మిలియన్ డాలర్ల దరఖాస్తులు వచ్చాయి. అదే గత ఏడాదిజూన్‌లో 37 మిలియన్ డాలర్లతోపోలిస్తే తగ్గాయి. ఇక ఎన్బీఎఫ్‌సిలు గత ఏడాది 1.31 బిలియన్ డాలర్లకు రిజిస్ట్రేషన్‌లు దాఖలుచేస్తే ఈసారి కేవలం 682 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఫిక్స్‌డ్ వడ్డీరేట్ల పరిధి శూన్యశాతంనుంచి 10.50శాతంవరకూ ఉన్నాయి. అదే గత ఏడాది జూన్‌లో జీరో నుంచి 11శాతం వరకూ ఉన్నట్లు వెల్లడించింది.

## రూ.17,200 కోట్లకు టాటా మెగా ఐపిఒ!

**న్యూఢిల్లీ,ఆగస్టు 31:** స్టాక్ మార్కెట్లలోకి మరో భారీ ఐపిఒ వస్తోంది. టాటా గ్రూప్‌లోని టాటాక్యాపిటల్ ఇపుడు తన తొలిపబ్లిక్ ఆఫరింగ్‌తో వస్తోంది. సెప్టెంబరు 22వ తేదీ రూ.17,200 కోట్ల విలువైన ఐపిఒను మార్కెట్‌కు తీసుకువస్తోంది. ఈ ఐపిఒద్వారా టాటా క్యాపిటల్‌కి దాదాపు 11 బిలియన్ డాలర్లు అంటే రూ.91 వేల కోట్లకుపైగా విలువలుపెరుగుతాయని అంచనాలున్నాయి. మొత్తం 47.58 కోట్ల షేర్లు అమ్మకానికి వస్తున్నాయి. వీటిలో 21కోట్ల షేర్లు కొత్తగా ఇష్యూ అవుతాయి. 26.58 కోట్ల షేర్లు ఆఫర్‌ఫర్‌సేల్ అంటే ఒఎఫ్‌ఎస్‌ద్వారా ప్రస్తుత వాటాదార్లు విక్రయిస్తారు. టాటాసన్స్ 23 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. ఐఎఫ్‌సి అంటే ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ 3.58 కోట్లషేర్లు అమ్ముతోంది. ప్రస్తుతం టాటాసన్స్ టాటాక్యాపిటల్‌లో 88.6శాతం వాటాతో ఉంది.ఐఎఫ్‌సి వద్ద 1.8శాతం వాటాలున్నాయి. ఈ ఐపిఒద్వారా వచ్చే నిధులు మూలధన బేస్ పెంచేందుకు వినియోగిస్తామని తెలిపింది. జూన్‌లో హెచ్‌డిబి ఫైనాన్షియల్ 12,500 కోట్లకు ఐపిఒకు వచ్చింది. తొలిరోజు లిస్టింగ్‌లో బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్‌కూడా 135శాతం ప్రీమియంతో ముగిసింది. టాటా క్యాపిటల్‌మొత్తం రుణాలు రూ.2.26 లక్షలకోట్లకు చేరాయి. 2025లో సంస్థ లాభం 3646.6 కోట్లుగా ఉంది. 2023లో 3029.2కోట్లతో పోలిస్తే 10శాతం వార్షిక వృద్ధిని నమోదుచేసింది. స్థూల రానిబాకీలు 1.9శాతంతో తక్కువగానే ఉన్నాయి. నికర పారుబాకీలు 0.8శాతంమాత్రమే ఉన్నాయి. 2007లో వ్యాపారం ప్రారంభించిన టాటా క్యాపిటల్ ఇప్పటివరకూ 70 లక్షలమంది కస్టమర్లకు సేవలందించినట్లు వెల్లడించింది.




# పాస్‌వర్డ్‌లు వెంటనే మార్చుకోండి..

## 2 ఎస్వీ అమలుచేయండి..

### జీమెయిల్ కస్టమర్లకు గూగుల్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** జీమెయిల్ ఖాతాదారులకు గూగుల్ అత్యవసర హెచ్చరికలు జారీచేసింది. 2.5 బిలియన్ జీమెయిల్ ఖాతాదారుల పాస్‌వర్డ్‌లు ప్రమాదంలో ఉన్నాయని వెంటనే మార్చుకోవాలనిహెచ్చరించింది. సైబర్‌సెక్యూరిటీ బలోపేతంకావాలంటే వెంటనే పాస్‌వర్డ్ మార్చుకోవాలని అలాగే టూస్టెప్ వెరిఫికేషన్ అంటే టూఎస్వీని తప్పనిసరిగా వర్తింపచేసుకోవాలని సూచించింది. హ్యాకింగ్ కుట్రలు భారీగాపెరగడంతో కస్టమర్లు అప్రమత్తం కావాలని, హ్యాకింగ్ వెనక షైనీ హంటర్స్ అనే అంతర్జాతీయ హ్యాకర్లముఠా ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. 2020 నుంచి యాక్టివ్‌గా ఉన్న ఈగ్రూప్‌పై ఇప్పటికే ఎటిఅండ్‌టి, మైక్రోసాఫ్ట్, సాంటాండర్, టికెట్‌మాస్టర్ వంటి సంస్థల డేటాలీక్ కేసుల్లోప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ హ్యాకర్లు ఫిషింగ్‌ఫద్దతిని ప్రధాన ఆయుధంగా వాడుతున్నారని గూగుల్ తెలిపింది. నకిలీ ఇమెయిళ్లు పంపించి యూజర్లను వేరే లాగిన్‌పేజీలలోకి మళ్లించడం, సెక్యూరిటీ కోడ్‌లు సహా కీలక సమాచారాన్ని దోచుకోవడం వీరి ప్రధాన వ్యూహం. గూగుల్‌జూన్‌లోనే ఒక బ్లాగ్‌పోస్ట్‌లో షైనీ హంటర్స్‌గ్రూప్ డేటా లీక్‌సైట్‌ప్రారంభించడానికి సిద్ధమవుతోందని భావిస్తున్నట్లు గూగుల్ తెలిపింది సున్నితమైన సమాచారం దోపిడీ అవుతుందని గుర్తించాలని కోరింది. పాస్‌వర్డ్ మార్చుకోవడంతోపాటు 2ఎస్వీని వెంటనే అమలుచేసుకోవాలని సూచించింది. 2ఎస్వీ ప్రారంభిస్తే దొంగలు అకౌంట్‌లోకి చొరబాటుచేయలేరని అన్నారు. బ్రిటన్‌లోని యాక్షన్‌ఫ్రాడ్‌కూడా ఇమెయిళ్లు సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపింది. జీమెయిల్‌కే కాకుండా బ్యాంకింగ్, షాపింగ్, సోషల్‌మీడియా ఖాతాలన్నింటి సర్వీసుల్లోను 2ఎస్వీ ఆప్షన్ అందుబాటులో ఉంది. సెక్యూరిటీసెట్టింగ్స్‌లో టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్‌లేదా మల్టీఫ్యాక్టర్ ఆథెంటికేషన్ పేరుతో అందుబాటులో ఉంటుందని గూగుల్ స్పష్టంచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.